రెడ్డి సామాజిక, చారిత్రక కథనాల సమాహారం

# రెడ్డి జాగృతి

అక్షరంగా మొలకెత్తిన ప్రతీ సిరాచుక్క ఒక కరవాలం

సంపుటి : 05 | సంచిక : 05 | నవంబర్ - 2021 | పేజీలు : 68

వెల 30/-







విజయరధ సారధి.... 07



అభినవ దాన కర్ణుడు...11



తొలి మహిళా మంత్రిణి...35



పోరాటవీరుడు కల్లూరి...50

8 పేజీలో

జనహృదయ నేత ..రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా కవర్‌పేజీ కథనం



**KOLANU VENKATESHWAR REDDY**
Honorable President
REDDY JAGRUTHI
RBN Founder



**BUTTEMGARI MADHAVA REDDY**
Founder President
REDDY JAGRUTHI
Contact : 9533099999

## REDDY JAGRUTHI FOUNDER MEMBERS



**KOTTAM MADHUSUDHAN REDDY**
Contact : 9000465027



**AKULA THIRUMAL REDDY**
Contact : 9000619911



**YEDLA UPPAL REDDY**
Contact : 9640663366



**YEDDANDI MADHUSUDHAN REDDY**
Contact : 9603059594



**NEERUDU DAYAKAR REDDY**
Contact :9494549806



**KOTHA VIDHYA REDDY**
Contact : 9121865877



**KANDADI RAJI REDDY**
Contact : 9052011115



**MENDU SRIKANTH REDDY**
Contact : 9490906777

## REDDY JAGRUTHI DISTRICT INCHARGE



**RAGURAM SHIVANADH REDDY**
YOUTH WING PRESIDENT
Contact : 8897355599



**MEKA SOMI REDDY**
YADADRI- BHUVANAGIRI DISTRICT ICHARGE
Contact : 8008935749



**PAKALA GOVARDHAN REDDY**
PEDDAPALLI IN CHARGE
Contact : 9550258666



**PUSULURU SUDHAKAR REDDY**
JOGULAMBA- GADWAL DISTRICT INCHARGE
Contact : 7997179133



**RAVULA RAM REDDY**
JANGAON INCHARGE
Contact : 9908658099



**SURAKANTI NARSI REDDY**
SURYAPET INCHARGE
Contact : 7013663381



**SARASAANI SURENDER REDDY**
MAHABUBABAD INCHARGE
Contact : 8309495781



**GADE SAIDI REDDY**
NALOGNDA DISTRICT INCHARGE
Contact : 8008299187



**KUKUTAM VASANTH REDDY**
SANGAREDDY DISTRICT INCHARGE
Contact : 9618247111



**NAREDDY NARASIMHA REDDY**
KHAMMAM DISTRICT INCHARGE

# రెడ్డి జాగృతి
రెడ్ల ఆత్మగౌరవ పత్రిక

సంపుటి : 05 సంచిక : 05 నవంబర్ - 2021

**గౌరవ సంపాదకులు**

బుట్టెంగారి మాధవ రెడ్డి
సెల్ : 95330 99999

**సంపాదకులు**

గుర్రం పాపి రెడ్డి

**ఎడిటోరియల్ బోర్డ్**

కొట్టం మధుసూదన్ రెడ్డి
సెల్ : 90004 65027

ఆకుల తిరుమల్ రెడ్డి
సెల్ : 90006 19911

నిరుడు దయాకర్ రెడ్డి
సెల్ : 94945 49806

**రెడ్డి బంధువులకు విన్నపం**

మన రెడ్ల అభివృద్ధికి దోహదమయ్యే ప్రతి అంశాన్ని సృజిస్తూ...మీ ఇంట అడుగుపెట్టిన రెడ్డి జాగృతి మానస పుత్రిక మన రెడ్డి జాగృతి. మీకు చేరువ అవుతున్న రెడ్డి తేజం పత్రిక చందాదారులుగా చేరండి. చేర్పించండి. రెడ్ల ఐఖ్యతను చాటుకుందాం.

1 సంవత్సరం - రూ. 400/-
3 సంవత్సరాలు - రూ. 1000/-

మరింత సమాచారం కోసం సంప్రదించండి.
ఫోన్ : 9533099999 వాట్సాప్ : 9290906777

బ్యాంక్ ఎకౌంట్ వివరాలు :

REDDY JAGRUTHI SEVA SANGAM

A/C No : 0439104000126090,

IFSC Code : IBKL0000439

Printed, Published & Owned By : **SWAPNA**
Printed at GRR Printers, Plot No.267, Near Community Hall,
Huda Sai Nagar - Vanastalipuram, Rangareddy Dist-70.
TS Published at H.No.4-57, Torror -Village, Abdullapurmet (Mandal),
Hayath Nagar, Rangareddy ( Dist.) -501511.

## విషయసూచిక

| | |
|---|---|
| 1. సంపాదకీయ వ్యాసం | 04 |
| 2. కళాత్మక దర్శకుడు - బొమ్మిరెడ్డి నరసింహా రెడ్డి | 05 |
| 3. లక్ష్మీప్యాంద్ జితేందర్ రెడ్డి పర్యవేక్షణలో... | 07 |
| 4. పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి (కవర్‌పేజీ కథనం) | 08 |
| 5. కొండవీటి శిల్ప సంపదకు ఆధరణ కరువు | 09 |
| 6. అభినవ కర్ణుడు ప్రభాకర్ రెడ్డి | 11 |
| 7. మన రెడ్ల చరిత్ర | 12 |
| 8. రెడ్డి గణపవరం వెనుక కథ | 14 |
| 9. తొలి తెలుగు రామాయణ కావ్యకర్త | 17 |
| 10. రైతుబంధు - ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి | 22 |
| 11. సోషల్ మీడియా మార్కెటింగ్ గైడ్ సిరిస్ | 24 |
| 12. మోటివేషనల్ యూట్యూబ్ బ్రదర్స్ | 26 |
| 13. అయోధ్యలో దీపావళి దీపోత్సవం | 28 |
| 14. సాహిత్యవనంవిరబూసిన వేమనపద్యాలు | 31 |
| 15. మద్రాసు మొదటి ముఖ్యమంత్రి | 33 |
| 16. తొలి మహిళామంత్రిణి | 35 |
| 17. రెడ్డిగారి కోట ( సీరియల్ ) | 36 |
| 18. ప్రత్యేకరాష్ట్ర తొలి ఉద్యమంలో | 39 |
| 19. తెలంగాణ సాయుధ పోరాటవీరుడు-కల్లూరి | 50 |
| 20. సాయుధ పోరాటంలో రెడ్లు | 53 |
| 21. దీపావళి శుభాకాంక్షలు తో | 59 |

Send your Emails to Us
E-mail : reddyjagruthieditor2021@gmail.com

డిటిపి, సబ్ ఎడిటింగ్
నల్లా సాయి రెడ్డి
Contact No : 9160205677

సంపాదకీయం

# అంబేద్కర్ గారూ... కళ్లు తెరిచి చూడండి... మా బ్రతుకులను...

**"రాజ్యాంగం దుర్వినియోగం చేయబడినదని నేను కనుగొంటే దాన్ని కాల్చే మొదటి వ్యక్తి నేను..."** అని అంబేద్కర్ గారు రాసుకున్నారు తన పుస్తకాలలో. మహా మనుషులు మాటతప్పరని చెప్తుంటారు. మరి నేడు జరిగేదేంటో ఇంకా అర్థం చేసుకోలేదా...? సతీసహ గమనం ఒకప్పటి కాలం చెల్లిన సాంప్రదాయం... నేడు ఒక దురాచారం. కాల క్రమీణ కాలానుగుణంగా ఎన్నో మార్పులు చోటుచేసుకున్నాయి. స్వాగతిస్తూ పోతున్నాం.

అప్పటికి ఉన్న పరిస్థితుల్లో అంటరానితనం, తక్కువ చేసి చూడటం, సామాజిక సమానత్వం లేకుండా అగ్రవర్ణాలు రాజ్యమేలుతున్నకాలంలో, మీరు రాసుకున్న రాజ్యాంగం సరైనదే. కానీ, 10 సం॥లకు ఒకసారి ఆర్థిక, సామాజిక పరిస్థితులను సమీక్షించుకొని తగిన మార్పులు చేయాలని రాజ్యంగం చెప్తుంది. ఈ 7 దశాబ్దాల కాలంలో ఎన్నిసార్లు సమీక్షించి, మార్పులు చేశారు?

అగ్రవర్ణం ముద్రవేసి మమ్మల్ని విద్య, ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వ రాయితీలు, ఉద్యోగ ప్రవేశాలు, ప్రమోషన్లు, స్వయంఉపాధి మొదలుపెట్టడానికి అవసరమైన ఆర్థికసాయం, ప్రభుత్వ చేయూత, వైద్యం, విదేశీ విద్య అవకాశాలలో మా కోసం ముష్టి వేసినట్లు ఉండే అవకాశాలు... పైనుండి వెటకారపు తోకలు అని మమ్మల్ని అనే ముందు మీ రిజర్వేషన్ల రాయితీలు త్యజించి రండి.



ఈ రాయితీలు చేతగాని సమాజాన్ని సృష్టిస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. రిజర్వేషన్ల కోటా ఉన్నవాడు కష్టపడి చదవాల్సిన పనిలేదు. వారికోసం ఒక ఉద్యోగం రిజర్వేషన్ చేసుకొని మరీ ఎదురు చూస్తుంటుంది. కోటాలో లేని అగ్రవర్ణం వాడు చదివినా ఉపయోగం లేదు. ఎందుకంటే...10 మార్కులతో పోటీ పడలేని 95 మార్కులు సాధించి, చేతగాని వాడిగా సమాజంలో మిగిలిపోయి, విసిగివేసారిపోయి ఉంటారు కాబట్టి. మరి ఇప్పుడు మీరు అధ్యక్షత వహించి రాయించిన రాజ్యంగం సమాజంలో దేనిని సృష్టిస్తుందో చెప్పమంటారా..చదువు రాని టీచర్లు రాబోయే కాలపౌరులను సృష్టిస్తూ...ప్రభుత్వ స్కూల్ టీచర్ పిల్లలు మాత్రం ప్రైవేట్ స్కూళ్లో చదువుతుంటారు.



వైద్యం తెలియని ప్రభుత్వ డాక్టర్లు...వాళ్లకు గుర్తొచ్చిన మెడిసిన్స్ రాస్తుంటే...వాళ్ళను నమ్మలేక, ఏ మెడిసిన్ వాడాలన్నా, ముందు గూగుల్ సెర్చ్ చేసి, వాటి కాంపోనెంట్స్ తెలుసుకొంటే తప్ప వాడలేని స్థితికి చేరుకున్నాం.


రైతుల వ్యవసాయానికి సాయం అందించడానికి కూడా ప్రభుత్వపు సొమ్ము నీకెందుకు రెడ్డిగారూ.. అని వెర్రి వెటకారాలాడి, పర్సెంటేజ్ మెక్కే ప్రభుత్వ సర్వేంట్లు... వాళ్ళ జీతానికి, ఆ బాణపొట్ట పెంచడానికి కావల్సిన గాసం చేకూర్చడానికి, ట్యాక్సులు, ప్రవేశరుసుములు కట్టి పోషిస్తూ పోతుంటే...మీరిచ్చే రాయితీలు సద్వినియోగమో, దుర్వినియోగమో మీకే తెలియాలి అంబేద్కర్ గారూ.

" ఓటు విషయంలో తప్ప సమానత్వం మనకెక్కడా లేదనేది నిజం."

# కళాత్మక దర్శకుడు – బొమ్మిరెడ్డి నరసింహా రెడ్డి

**బొమ్మిరెడ్డి నరసింహారెడ్డి కడపజిల్లా పులివెందుల తాలూకా యెద్దులయ్యగారి కొత్తపల్లి (వై. కొత్తపల్లి)లో ప్రమోదినామ సంవత్సరం మార్గశిర శుద్ధ చవితి పంచమి ఘడియల్లో (16 నవంబర్ 1908) జన్మించాడు. తల్లి ఎరుకలమ్మ. తండ్రి నరసింహారెడ్డి. తండ్రి పేరు తనయునికీ పెట్టారు కారణం తెలియదు. భార్య అచ్చమ్మ. వ్యవసాయదారుల కుటుంబం. అయినా మద్రాసుతో వ్యాపార సంబంధాలున్నై, మద్రాసు తొండమండలం తిరువెళ్ళూర్ హైస్కూలులో అయిదవ తరగతి చదివాడు.**

ముత్యాల పేట హైస్కూలులో థర్డ్ ఫారం చదివాడు. పచ్చయప్ప కాలేజిలో చేరాడు. బారిష్టరును చేద్దామని తండ్రి కోరిక. కాని బి.ఎస్. జి.డి.ఎ. (ఆడిటింగ్) కోర్సులో చేరాడు. నాటకాలతో సంబంధాలు కుదిరాయి. ఆంధ్రనాటక సభ సభ్యుడైనాడు. గాంధీ దండియాత్రలో వున్నప్పుడు బి.ఎన్.రెడ్డి తన తండ్రిగారి తరపున వ్యాపార అవసరాలకు రంగూన్ వెళ్ళాడు. గాంధీగారి ఉపన్యాసం విన్నాడు. విదేశ వస్తు బహిష్కరణ పిలుపుకు ప్రభావితుడై తన కోట్లు అన్నింటిని తగులబెట్టి స్వాతంత్రోద్యమంలో పాల్గొని జీవితంలో చివరి క్షణం వరకు ఖద్దరులోనే వున్నాడు.



తన జీవిత ప్రయాణంలో అత్యంత ప్రముఖుడైన హెచ్.యం.రెడ్డి గారితో పరిచయమైంది. రోహిణీ స్టూడియో, వాహినీ పిక్చర్సు, వాహినీ స్టూడియో, విజయ ప్రొడక్షన్స్ ఆవిర్భవించగా అన్నింటిలో బి.ఎన్.రెడ్డికి ఎంతో కొంత ప్రమేయం వుండి సినిమా నిర్మాణం వైపున స్థిరపడ్డాడు.

ముందుకు సాగాడు. సామాజిక ఇతివృత్తాలవైపు, సామాజిక సమస్యలవైపు దృష్టి సారించాడు. గృహలక్ష్మి, వందేమాతరం, మాలపిల్ల, స్వర్గసీమ, పెద్దమనుషులు, సుమంగళి, మల్లీశ్వరి, భాగ్యరేఖ, బంగారు పాప, రాజమకుటం, పూజాఫలం, రంగులరాట్నం, బంగారు పంజరం సినిమాలను తీశాడు. తీయాలనుకున్న లవకుశ (సీత), విప్రనారాయణ, పుణ్యభూమి, కళు తెరు, కర్ణ, రేపు నీదే, భక్తప్రహ్లాద, కొండవీటి రెడ్డి రాజు కుమారగిరి రెడ్డి సినిమాలను తీయలేనని చాలించాడు. సినిమా అంటే బి.ఎన్.రెడ్డి తీసిందే సినిమా అన్న పేరు గాంచాడు. 1958-63 కాలంలో ఆంధ్ర శాసనమండలి సభ్యునిగా ప్రభుత్వం నామినేట్ చేసింది.

దక్షిణ భారతదేశంలో "దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు పొందిన ప్రధమ వ్యక్తి బి.ఎన్.రెడ్డి 1974లో భారత ప్రభుత్వం ఈ అవార్డు ప్రకటించింది. అంతే కాదు ఈయన కుటుంబం ఎంత గొప్పదంటే ఈయన తమ్ముడు బి. నాగిరెడ్డికి కూడ "దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు" వచ్చింది. ఒకే కుటుంబంలో ఇద్దరు వ్యక్తులకు దేశంలోని అత్యుత్తమ అవార్డు రావటం గొప్ప విషయం దేశంలో మరే కుటుంబంలోనూ ఇలా జరగలేదు. బి.ఎన్.రెడ్డికి 1975లో భారత ప్రభుత్వం "పద్మభూషణ్"

బిరుదునిచ్చి సత్కరించింది. 1975లోనే ఆంధ్ర విశ్వవిద్యాలయం "కళాప్రపూర్ణ" బిరుదునిచ్చి సత్కరించింది. వెంకటేశ్వర విశ్వవిద్యాలయం "గౌరవ డాక్టరేట్" ఇచ్చి గౌరవించింది.

బి.ఎన్.రెడ్డి. కుటుంబం భారతీయ చలనచిత్ర చరిత్రని తిరగరాసింది. బి.ఎన్.రెడ్డి కృషికి ప్రతిభకు చిరునామా. తెలుగు జాతికి దొరికిన రెడ్డి రత్నాలలో బి.ఎన్. ఒకరు. సినీరంగంలో ఆయన జీవితమే ఒక చరిత్ర. మనసున మల్లెలూగించి బ్రతుకులు పండించిన ప్రతిభాశాలి. సినిమా నిర్మాణంలో బి.ఎన్.రెడ్డి దొక ప్రత్యేక శైలి. దేనితోనూ రాజీపడలేదు.

ఆయనకు డబ్బు సంపాదన ముఖ్యం కాదు. సినిమా ఒక శక్తివంతమైన మీడియా అని, తద్వారా సమాజ రుగ్మతలను బట్టబయలు చేసి నిర్దుష్ట సమాజాన్ని నిర్మించాలని ఆయన కోరిక. మానవ విలువల కోసం సినిమాలు తీశాడు తప్ప డబ్బుకోసం తీయలేదు. సినిమాలలో ప్రతి సన్నివేశంలో ఒక సందేశం, ఒక నీతి వుండాలని తపించాడు. కాని తను జీవించి వుండగానే సినిమా పరిశ్రమ దిగజారిపోయింది.

సినిమాలు వాస్తవాలను ప్రతిబింబించటం లేదని ఇదొక జూదమైందని చింతించాడు. మార్చలేక మౌనం వహించాడు. బి.ఎన్.రెడ్డి దైవభక్తుడు. సంప్రదాయ శీలి. ఆదర్శవాది. పెద్దమనిషి. ఆయన స్మృత్యర్థం భారత ప్రభుత్వం ప్రత్యేక తపాలా బిళ్ళను విడుదల చేసింది.




| | | |
|---|---|---|
| గృహలక్ష్మి | 1938 | నిర్మాణ భాగస్వామి |
| వందేమాతరం | 1939 | దర్శకత్వం/నిర్మాత |
| సుమంగళి | 1940 | దర్శకత్వం/నిర్మాత |
| దేవత | 1941 | దర్శకత్వం/నిర్మాత |
| స్వర్గసీమ | 1945 | దర్శకత్వం/నిర్మాత |
| భక్త పోతన | 1942 | నిర్మాత |
| యోగి వేమన | 1947 | నిర్మాత |
| మల్లీశ్వరి | 1951 | దర్శకత్వం |
| బంగారు పాప | 1954 | దర్శకత్వం |
| భాగ్యరేఖ | 1957 | దర్శకత్వం |
| రాజ మకుటం | 1960 | దర్శకత్వం |
| పూజా ఫలం | 1964 | దర్శకత్వం |
| బంగారు పంజరం | 1969 | దర్శకత్వం |
| రంగుల రాట్నం | 1966 | దర్శకత్వం |

### ఐఐటీ బాంబేలో సీటు సాధించిన

## దొంతి రెడ్డి హన్విత రెడ్డి

నేరేడుచర్ల, మున్సిపాలిటీకి చెందిన దొంతిరెడ్డి హన్విత రెడ్డి ఐఐటీ బాంబేలో సీటు సాధించింది. జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో 361 ర్యాంకు సాధించిన హన్విత రెడ్డి మహిళా కేటగిరిలో ముంబైలో ఐఐటీ బాంబేలో సీటు సాధించింది. బుధవారం పూర్తయిన కౌన్సిలింగ్ సీట్ సాధించింది.



ప్రాథమిక విద్యను నేరేడుచర్ల శ్రీ వాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో చదివింది. అనంతరం నల్లకుంట నారాయణ కాలేజీలో ఇంటర్ పూర్తి చేసిన హన్విత ఐఐటీ బాంబేలో సీట్ సాధించింది. ఐఐటీ బాంబేలో సీటు సాధించాలన్న తన లక్ష్యం నెరవేరిందని హన్విత రెడ్డి తెలిపింది. ఆమె సీటు సాధించడం పట్ల పలువురు హర్షం వెలిబుచ్చారు.

## లక్కీ హ్యాండ్ జితేందర్ రెడ్డి పర్యవేక్షణలో

# హుజూరాబాద్ ఉప ఎన్నికలలో బీజేపీ ఘనవిజయం

తెలంగాణలో ఏ ఎన్నికలు వచ్చినా, బీజేపీలో ఆయనే ఇంచార్జ్ పార్టీలోకి ఆయన కొత్తగా వచ్చినా, ఆ లీడర్‌ను మాత్రం నెత్తికెత్తుకుంటోంది కమలం. దుబ్బాకలో అనూహ్య విజయం సాధించడంతో, వరుస ఎన్నికలకు ఆయన్ను ఎన్నికల ఇంచార్జ్‌గా నియమిస్తూ, సెంటిమెంటుగా భావిస్తోంది. అందుకే ఇప్పుడు హుజూరాబాద్ బైపోల్‌కు సైతం ఇంచార్జిగా ప్రకటించింది. ఆయనే మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి. టీఆర్ఎస్ మాజీ నేత. బీజేపీ తాజా నేత.



2014లో మహబూబ్ నగర్ నుంచి ఎంపీగా పోటీ చేసి గెలిచారు. ఢిల్లీలో టీఆర్ఎస్ తరపున చక్రంతిప్పారు. అయితే, రకరకాల కారణాలు, సమీజకరణాల నేపథ్యంలో, 2019లో జితేందర్‌కు టిక్కెట్టివ్వలేదు గులాబీ బాస్. దీంతో తన పాత గూడు అయిన భారతీయ జనతా పార్టీకి తిరిగొచ్చారు. ఎన్నికల్లో పోటి చేయకుండానే పార్టీ కోసం పని చేశారు. సీఎం కేసిఆర్ అవమానించినా, సైలెంటుగా తన పనితాను చేసుకుంటూ ఎలాంటి వివాదాలకు పోకుండా, బీజేపీలో కంటిన్యూ అవుతున్నారు.

జితేందర్ రాకతో చాలా ఎన్నికల్లో పార్టీకి సానుకూల ఫలితాలు వస్తున్నాయని నమ్ముతోంది బీజేపీ. ఇంచార్జ్‌గా నియమించిన చాలా ఎలక్షన్స్‌లో దీటైన ఫలితాలు రాబట్టారని, జితేందర్‌ను తెగ నమ్ముతోంది కాషాయం. హుజూరాబాద్ ఉప ఎన్నికలో ఈటల రాజేందర్ సంచలన విజయం సాధించారు. టీఆర్ఎస్ అభ్యర్థి గెల్లు శ్రీనివాస్ యాదవ్‌పై 24,068 ఓట్ల భారీ మెజార్టీతో విజయదుందుభి మోగించారు. ప్రతి రౌండ్‌లోనూ ప్రత్యర్థిపై పైచేయి సాధించిన ఈటల రాజేందర్ చారిత్రాత్మక విజయాన్ని సొంతం చేసుకున్నారు. కేవలం 8,11 రౌండ్లలో టీఆర్ఎస్ స్వల్ప ఆధిక్యత సాధించింది. ఆ తర్వాత జరిగిన కౌంటింగ్‌లో ఈటల ఆధిక్యంలో దూసుకు పోయారు. మెజార్టీ అంతకంతకూ పెరిగిపోతూ వచ్చింది. 22 రౌండ్ల కౌంటింగ్ పూర్తయ్యేప్పటికి ఈటల 24 వేలకు పైగా మెజార్టీ భారీ విజయం సొంతం చేసుకున్నారు. ఈటల విజయంతో బీజేపీ శ్రేణులు రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు చేసుకుంటున్నారు. ఈటల రాజేందర్ ఏడోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. కేసీఆర్ అహంకారానికి.. హుజూరాబాద్ ప్రజల ఆత్మగౌరవానికి పోటీ నినాదంలో ప్రజాక్షేత్రంలోకి వెళ్లిన ఈటల రాజేందర్ ఘన విజయం అందుకున్నారు. అధికార పార్టీ అంగబలం, అర్థబలాన్ని కాదని హుజూరాబాద్ ప్రజలు ఈటలకి భారీ విజయాన్ని అందించారు. ❋

**టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా కవర్‌పేజీ కథనం**

## కవర్ పేజీ కథనం

**అంతులేని ఆత్మవిశ్వాసనికి.. మొక్కవోని పోరాటపటిమకు.. మడమ తిప్పని పౌరుషానికి.. అపజయమెరుగని నిర్భయానికి ఒక రూపమంటూ వస్తే అది అచ్చు రేవంత్‌రెడ్డిలా ఉంటుంది. ఆయన మాటల్లో అంతులేని ఆత్మవిశ్వాసం తొణికిసలాడుతుంది, అంతర్లీనంగా ఆయన మేధస్సుకు అద్దం పడుతుంది.**

దీక్ష దక్షతలకు నిదర్శనమైన రేవంత్‌రెడ్డిది రాజకీయాల్లో పోలికలకు దొరకని విభిన్నమైన శైలి. సమస్యను విశ్లేషించడంలో, దానికి పరిష్కారాన్ని అన్వేషించడంలోఅందె వేసిన చేయి. తాను తల పెట్టిన ఏ పనైనా పూర్తయ్యే వరకూ ఆయనకు నిద్ర పట్టదు. తాను నిజమని నమ్మిన విషయాన్ని రుజువు చేయడానికి ఏ స్థాయిలోనైనా ఆయన వెకడాడడు..



ఎంతటి వారితోనైనా పోరాటానికి వెనుదీయడు.. ఆయన చేసే ప్రతి పనిలోనూ జనహితం కనిపిస్తుంది.. జనానికి మేలు చేయాలన్న తపనే నిర్విరామంగా ఆయనను ముందుకు నడిపిస్తుంది. ప్రలోభాలకు లొంగిపోవడం బెదిరిస్తే భయపడటం ఆయన చరిత్రలోనే లేదు. ఈ విశిష్టతత్వమే మహబూబ్ నగర్ జిల్లాలోని ఒక మారుమూల కుగ్రామంలో పుట్టిన రేవంత్‌రెడ్డిని తెలంగాణా రాజకీయాల్లో ఒక తిరుగులేని నాయకుడిని చేసింది..

### పాఠశాల మరియు కళాశాల

అసాధారణ స్థాయికి ఎదిగిన సామాన్యుడు. మహబూబ్నగర్ జిల్లా కొండా రెడ్డి పల్లి నవంబర్ 8,1969 న జన్మించాడు. ఆర్ట్స్‌లో పట్టభద్రుడయ్యాడు

ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన రేవంత్‌రెడ్డి వివాహమయ్యేంతవరకూ చెప్పుకోదగ్గ రాజకీయ నేపథ్యమేమీ లేదు. అయితే ఒక ప్రజానాయకుడిగా ఎదగాలన్న కోరికమాత్రం ఆయనకు స్కూలు రోజుల నుంచీ ఉండేది. ఈ కారణంగానే స్నేహబృందాలను ఏర్పాటు చేసుకొని వారి ద్వారా సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలనే ప్రయత్నం చేస్తుండేవారు.

ఆర్ట్స్‌లో పట్టభద్రుడైన తర్వాత ఆయన తన మనసుకు నచ్చిన అమ్మాయిని పెళ్లి చేసుకున్నారు. ఆయనది ప్రేమ వివాహం కాగా ఈ పెళ్లి కారణంగా కాంగ్రెస్ నేత ఎస్.జైపాల్ రెడ్డితో

**(తరువాత 29వ పేజీలో...)**

# కొండవీటి శిల్ప సంపదకు ఆదరణ కరువు

నవ్యాంధ్ర రాజధానికి ఇదో పర్యటక కేంద్రం. అద్భుతమైన కళాఖండాలు, విశిష్టమైన చరిత్ర కలగిన కొండవీడు ప్రస్తుతం రాజధాని అభివృద్ధి ప్రాంతం సీఆర్డీఏ పరిధిలోనే ఉంది. చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఈ ప్రాంతం చిలకలూరిపేట నియోజవర్గంలోని యడ్లపాడు మండలంలో ఉంది. కొండవీటి కోటలో ప్రాచీన విగ్రహాల శోభ శాతాబ్దాల నాటి కళాసంపద ఆదరణకు నోచుకోవటం లేదు. అద్భుత శిల్పకళా చాతుర్యంతో నాటి కళాకారుల చేతిలో ప్రాణం పోసుకున్న దేవతామూర్తుల విగ్రహాలను కొందరు స్వార్థపరులు గుప్తనిధుల కోసం ధ్వంసం చేసారు. నాడు ఉలితో అద్భుతమైన విగ్రహాలను తయారుచేశారు. నేడు యంత్రాలతో కూడా ఇటువంటి విగ్రహాలను స ష్టించలేని పరిస్థితి.

వివిధ సందర్భలలో బయట పడ్డ చెట్టుకొకటి, పుట్టకొకటిగా మిగిలిపోతున్నాయి. జీవకళ ఉట్టిపడే ఈ అరుదైన శిల్పకళా సంపదను భావితరాలకుఅందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. రాజధాని ప్రాంతంలో ఉన్న కొండవీటి కోటలో అద్భుత కళాఖండాలనూ మ్యూజియం ఏర్పాటు చేస్తే పర్యాటకులకు నాటి చారిత్రక సంపదను కనువిందుచేసే అవకాశం ఉంది.

కొండవీటి రెడ్డిరాజుల కాలంలో పాలనలో ఎన్నో అద్భుత విగ్రహాలు ప్రాణం పోసుకున్నాయి. కొండవీడును ప్రోలయవేమారెడ్డి, అనుపోతారెడ్డి. అనవేమారెడ్డి, కుమారగిరిరెడ్డి, పెదకోమటివేమారెడ్డిలు పారిపాలించారు. కొండవీటి కొండ ప్రవేశనానికి ప్రధాన ముఖ ద్వారం యడ్లపాడు మండలంలోని కొత్తపాలెంలో ఉంది. శైవ, వైష్ణవ మతాలకు సమాన ప్రాధాన్యత కల్పిస్తు నాటి రెడ్డి రాజులు అనేక దేవతామూర్తుల విగ్రాహాలను ఈ ప్రాంతంలో ఏర్పాటు చేశారు. ఇక్కడ నెలకొల్పిన ప్రతి ఆలయానికి ఓ విశిష్టత ఉంది. ఆలయాలల్లో ఏర్పాటు చేసిన దేవతా విగ్రహాలలో గొప్ప కళాత్మకత దాగి ఉంది.

కొండపై ఆరుదేవాలయాలు, కొండ దిగువన కొత్తపాలెం ప్రాంతంలోని లోయల్లో మరో ఆరు దేవాలయాలు కూడా ఉన్నట్లు రెడ్డిరాజుల కాలం నాటి చరిత్ర గ్రంథాల ద్వారా తెలుస్తోంది. రెడ్డిరాజుల పరిపాలనలో శివాలయాలు,వినాయక ,వీరభద్ర, విశ్వనాధ, ఆదిలక్ష్మి, పార్వతి, లక్ష్మీనరసింహస్వామి, మూలంకేశ్వరదుర్గాదేవి తదితర విగ్రహాలను స్థాపించి శైవమతాన్ని ప్రోత్సహించారు.

ఆదే విధంగా వెంకటేశ్వర,రంగనాయక, రామాలయం, ఆంజనేయ స్వామి దేవాలయాలను స్థాపించి వైష్ణవ సాంప్రాదాయలను స్వాగతించారు. ఈ విధంగా శైవ వైష్ణవ మతాలకు సమాన ప్రాధాన్యతను రెడ్డి రాజులు కల్పించరని స్పష్టమౌతుంది.

ఈ ప్రాంతంలో దుర్గాదేవి, వీరభద్రస్వామి, నాగేంద్ర స్వామి ఆలయాల్లో ప్రతిష్టించిన దేవతామూర్తుల విగ్రహాలు వందల సంవత్సరాల నాడే బయట పడిని నేటికి చెక్కుచెదరలేదు. వీటిని అలనాడు పెద కోమటివేమారెడ్డి నిర్మించినట్లు చారిత్రక ఆధారాల వలన తెలుస్తోంది.

ఒంటిస్థంబంపై ఆదిలక్ష్మి దేవాలయం కట్టినట్లు ఆనవాళ్లు ఉన్నాయి. ఎన్నో విశిష్ట దేవాలయాలను నిర్మించి, ఇటు ఆధ్మాత్మికంగానూ కళాత్మాకంగానూ రెడ్డిరాజులు చరిత్ర పుటల్లో నిలిచిపోయారు. కొత్తపాలెంకు మరోపేరు పుట్టకోట. పుట్టలు ఎక్కువగా

ఉన్న ఈ ప్రాంతంలో వివిధ నాగేంద్రస్వామి విగ్రహాలు చేసినట్లు ఆధారాలు లభ్యమయ్యాయి. కాలగర్భంలో కలిసిపోయిన వందల సంవత్సరాల అనంతరం రైతులకు, పనులు చేసే క్రమంలో తవ్వకాలు జరిపేక్రమంలో బయట పడ్డాయి. మహిళాసురమర్దిని విగ్రహం రౌద్రానానికి నిదర్శనంగా నిలుస్తోంది.

సప్త శిరుస్సులు ఉన్న భారీ నాగేంద్రస్వామి విగ్రహం ఏకశిలతో చెక్కటం విశేషం.వీటితో పాటు ఈ ప్రాంతంలో బయట పడిన సీతారాముల విగ్రహాలు చూపరులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి.


నాడు రెడ్డిరాజులు యుద్ధాలకు వెళ్లే సమయంలో కొండదిగువభాగాన్న పాముపుట్టలు అధికంగా ఉండటం, దేవాలయాలకు పూజలు నిమిత్తం వెళ్లే సమయంలో పాముల వలన ఇబ్బందులకు గురైతున్న పరిస్థితి ఏర్పడటం, అక్కడే నివాసగృ హాలు ఉండటంతో పుట్టలను మొత్తాన్ని తొలగించివేశారు. దీంతో పుట్టకోట గ్రామం కనుమరుగై కొత్తపాలెం గ్రామంగా ఆవిర్భవించింది. పెదకోమటి వేమారెడ్డి యుద్ధానికి బయలు దేరి ఓడి పోయాడు. వేదపండితులు, ఆస్థాన జ్యోతిష్కులు వేమారెడ్డి యుద్ధంలో ఓడిపోవటానికి నాగదోషం ఉందని దాని నివారణకు నాగదేవాత ఆలయాలు కట్టించాలనిసూచించారు.

అనంతరం రాజ్యాన్ని పరిపాలించిన కుమారగిరి రెడ్డి పుట్టకోటప్రాంతంలో సుమారు 50 కిపైగా నాగదేవతాలయాలను నిర్మించినట్లుగా చరిత్ర ఆధారాలు ఉన్నాయి. అందువల్లే ఈ ప్రాంతంలో పదుల సంఖ్యలో నాగదేవతా విగ్రహాలు ఇక్కడ బయటపడ్డాయి. మ్యూజియం ఏర్పాటు చేయాలి... ప్రాచీన చారిత్రక సంపదగా ఉన్న విగ్రహాల పర్యవేక్షణ కరువైంది. గుప్తనిధుల కోసం ఇప్పటికే అతి ప్రాచీన విగ్రహాలు ధ్వంసమయ్యాయి.

రాజధాని ప్రాంతంలో ఉన్న ఈ ప్రాంతం అతి ముఖ్యమైన ప్రాంతంగా ప్రభుత్వం గుర్తించిన నేపథ్యంలో కొండవీటికోటలో ఉన్న విగ్రహాలతో మ్యూజియం ఏర్పాటు చేసి వాటి పర్యవేక్షణ బాధ్యత చేపట్టాల్సిన అవసరం ఉంది. వీటితో పాటు పురావస్తుశాఖ అధికారులు ఈ ప్రాంతంలో తవ్వకాలు జరిపితే మరెన్ని విలువైన శిల్పసంపద బయటపడే అవకాశం ఉందని ప్రజలు భావిస్తున్నారు. ❊









# 600 కోట్ల రూపాయల భూమి దానం చేసిన అభినవ కర్ణుడు

ఎం. ప్రభాకర రెడ్డి గా ప్రసిద్ధులైన డాక్టర్ మందాడి ప్రభాకర రెడ్డి (అక్టోబర్ 8, 1935 – నవంబర్ 26, 1997) తెలుగు సినిమా నటుడు, కథా రచయిత. స్వతహాగా వైద్యుడు అయినా నటన పై గల అనురక్తితో చాలా తెలుగు చిత్రాలలో నటించాడు. కొన్ని హిందీ, తమిళ చిత్రాలలో కూడా నటించాడు.



ఎక్కువగా ప్రతినాయక పాత్రలలో నటించాడు. 37 ఏళ్ల కెరీర్‌లో 500కు పైగా సినిమాల్లో నట్టించిన నటుడు, దర్శకుడు, నిర్మాత కూడా. కార్తీక దీపం వంటి అనేక సినిమాలకు కథలను అందించాడు.

ఎన్టీఆర్, ఏఎన్నార్ సహా చిరంజీవి వరకు కూడా చాలా మంది సినిమాల్లో విలన్‌గానే కాకుండా అనేక పాత్రల్లో నటించాడు ప్రభాకర రెడ్డి. ఈయన కేవలం నటుడు మాత్రమే కాదు అంతకంటే అద్భుతమైన వైద్యుడు కూడా. ఓ వైపు వైద్యవృత్తితో పాటు నటనలోనూ సత్తా చూపించారు ఈయన. తెలుగు సినీ పరిశ్రమ ఒకప్పుడు మద్రాస్‌లోనే ఉండేది. 90ల మొదట్లో దాన్ని హైదరాబాద్‌కు తీసుకొచ్చారు. దానికోసం ఎన్టీఆర్, ఏఎన్నార్ సహా చాలా మంది ఎంతో కృషి చేసారు.

ఈ క్రమంలోనే హైదరాబాద్‌లో స్టూడియోలు నిర్మించడం.. సినిమా హాల్స్ కట్టడం లాంటివి చేసారు. అలాంటి సమయంలో ప్రభాకర రెడ్డి మాత్రం పేద సినీ కళాకారుల కోసం తన 10 ఎకరాల పొలం ఇచ్చేసారు. అది కూడా ఉచితంగా.. అలా కట్టుకున్న కాలనీనే ఇప్పుడు చెప్పుకుంటున్న చిత్రపురి కాలనీ. అందుకే దానికి ప్రభాకర రెడ్డి చిత్రపురి కాలనీ అంటారు. ఇక్కడ ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా నాడు ఆయన 10 ఎకరాలను దానం చేసాడు. అందుకనే హైదరాబాదు లోని మణికొండలో ఈయన స్మారకార్థం డా. ప్రభాకరరెడ్డి చలనచిత్ర కార్మిక చిత్రపురికి ఈయన పేరుపెట్టారు.

ప్రభాకరరెడ్డి, సూర్యాపేట జిల్లా, తుంగతుర్తిలో లక్ష్మారెడ్డి, కౌసల్య దంపతులకు 1935, అక్టోబర్ 8 న జన్మించాడు. తుంగతుర్తిలో ప్రాథమిక విద్యాభ్యాసం తర్వాత హైదరాబాదులోని సిటీ కాలేజీలో ఇంటర్మీడియట్ చదివాడు.

1955 నుండి1960 వరకు ఉస్మానియా వైద్య కళాశాలలో వైద్యవిద్యను అభ్యసించాడు. 1960లో గుత్తా రామినీడు దర్శకత్వం వహించిన చివరకు మిగిలేది సినిమాతో చిత్రరంగ ప్రవేశం చేశాడు. ఆ సినిమాలో ఒక మానసిక వైద్యుని పాత్ర పోషించాడు. ఈయన సినీ ప్రస్థానంలో మొత్తం 472 సినిమాల్లో నటించాడు. మంచి విజయాలను సాధించిన పండంటి కాపురం, పచ్చని సంసారం, ధర్మాత్ముడు, గృహప్రవేశం, గాంధీ పుట్టిన దేశం,

**( తరువాత భాగం 20వ, పేజీలో )**

# మన రెడ్ల చరిత్ర

సేకరణ: నల్లా సాయి రెడ్డి

**(3వ, భాగము)**

అనపోతారెడ్డి మరణానంతరం అనవేమారెడ్డి రాజయ్యాడు. అనపోతకు ఒక కుమారుడు వున్నాడు. క్రీ.శ. 1364 నాటికి అనపోత కుమారుడు కుమారగిరి చాలా చిన్నవాడు. రాజ్యం చాలా విపత్కర పరిస్థితులలో వుంది. ఎటుచూసినా శత్రువులే, రాజ్యాన్ని కబళించాలని చూస్తున్నారు. ఈ పరిస్థితులలో కుమారగిరిని సింహాసనం మీద కొండవీటి ప్రభువు కూర్చోబెట్టడం మంచిదికాదని సీమాధిపతులు, దండ నాయకులు, మంత్రులు సమాలోచన చేసి, పరిస్థితిని చక్కబెట్టి ఒడిదుడుకుల లో వున్న రాజ్యాన్ని సంరక్షించగలిగిన సత్తా అనపోత తమ్ముడైన అనవేమునికి మాత్రమే వున్నదని అనవేమారెడ్డికి పట్టాభిషేకం చేశారు.



అనవేమారెడ్డి శిలావిగ్రహం

ప్రోలయవేమునిచే నిర్మించ బడిన రాజ్యం అనపోత అనంతరం చాలా వరకు శత్రురాజుల వశమైంది. అనపోత బలపరాక్రమాలు శత్రురాజుల దాడులను నిలువరించ లేక పోయాయి. విజయనగరం రాజులు తమ రాజ్యాన్ని అంతరంతకు పెంపు జేశారు. వారి రాజ్యం తూర్పు పశ్చిమ సముద్రాల మధ్య విస్తరించింది.

దక్షిణాన మధుర, వుత్తరాన పెన్న, శ్రీశైలం నుంచి దక్షిణాన కృష్ణదాకా వారి రాజ్యమే. పోగొట్టుకున్న రాజ్యభాగాల్ని తిరిగి సంపాదించడం, రాజ్యాన్ని విస్తరించడం అనవేమారెడ్డి తక్షణ కర్తవ్యాలయ్యాయి. అనవేముని శాసనాల్లో ఎక్కువ భాగం పొగడ్తలకు, పూర్వీకుల ప్రతిష్టను, తన బిరుదావళిని తెలియ జేయటానికే పరిమితమయ్యాయి. శాసనాలను పరిశీలిస్తే ఎక్కడో లీలాప్రాయంగా తప్పితే రాజకీయ కార్యకలాపాలు కనిపించవు. అలాంటి శాసనాల్లో శ్రీశైలం శాసనం ఒకటి.

ఈ శాసనాన్ని అనవేముడు తన పినతండ్రి అన్నయరెడ్డికి పుణ్యంగా వేయించాడు. ఆనాటి ఆచారాన్ని అనుసరించి శివభక్తులు తమ శరీర భాగాలను శివునికి గండకత్తెరతో కత్తిరించి ఎక్కడెక్కడో అర్పించేవారు. వారికి యిక్కడ శ్రీశైలం మల్లికార్జునాలయంలో వీరశిరో మరపమును కట్టించి, 32 స్తంభాలతో అనవేమారెడ్డి నిర్మించిన వీర శిరోమండపాన్ని 1964 ప్రాంతంలో 16 స్తంభాల్ని విడదీసి వృద్ధమల్లికార్జున ఆలయం ముందు మండపంగా ఏర్పాటు చేశారు. వారు ఆ ఆచారాలను యిక్కడ జరిపించే ఏర్పాటు చేశాడు.

ఈ శాసనం ప్రకారం మహాసైన్యాన్ని ఏర్పాటు చేసుకొని క్రీ.శ. 1372 ప్రాంతంలో కృష్ణా గోదావరీ మధ్య దేశాలే కాక, సింహాచలం వరకు సైన్యాన్ని నడిపాడు. అనవేమారెడ్డి మొదటిగా కృష్ణానది ముఖద్వారాన వున్న దివిసీమను జయించాడు. తరువాత ఉండిరాజుల రాజధాని సూరవరపట్టణము, దాని

తరువాత కామవరం రాజధానిగా నున్న భక్తి రాజులను ఓడించాడు. నిడదవోలు లేదా నిరవద్యప్రోలు పాలకులైన చాళుక్యులను, పిమ్మట రాజమహేంద్రవర దుర్గాన్ని ముట్టడించి నిడదవోలు రాజమహేంద్రవర దుర్గాలను ఛేదించాడు. తరువాత కోస హైహయ రాజులను ఓడించి కోనసీమను జయించాడు. ఈ సందర్భంలో ప్రస్తుత రాజవోలును జయించి వుంటాడు. ఆనాడు దీనిని పానారసీమ అన్నారు.

ఈ దండయాత్రలోనే చంద్రగ్రహణ సమయాన నడుపూరు గ్రామాన్ని తన చెల్లెలు వేమసానికి పుణ్యంగా వేమవరమని పేరుబెట్టి క్రీ.శ. 1874లో బ్రాహ్మణులకు దానం చేసి తామ్రశాసనం వేయించాడు. అనవేముడు దాడిలో తాను రాజమహేంద్రవరంలో వుండిపోయి తన దండనాయకుడగు చెన్నమనాయని రాజమహేంద్రవరం తూర్పు ప్రాంతాన్ని జయించటానికి పంపాడు. ఇతడు మొదట పిఠాపురం రాజధానిగా పాలిస్తున్న కొప్పులనామయ నాయకుణ్ణి జయించి, అతడిని అనవేముని క్రింద సామంతుగా నియమించి సింహాచలం వరకు జయించటానికి వెళ్ళాడు.

కొప్పులనాయకుని జయించటం వలన కొండవీటి రాజ్యం పిఠాపురము, కొఠాము, ఎలమంచిలి, కళింగ వరకు వ్యాపించింది. సింహాచల ప్రాంతం ఆరోజుల్లో మత్స్యవంశస్థుల ఆధీనంలో వుండేది. వీళ్ళ రాజధాని శారదానదీ తీరాన వున్న వడ్డాది. ఇప్పుడిది విశాఖపట్నం జిల్లా చోడవరానికి 15 కి.మీ. దూరంలో వుంది. ఎంతో కాలంగా ప్రాముఖ్యం వున్న మాడెములకు పోయే మార్గం వడ్డాది మీదుగా వుంటుంది. చాలాకాలంగా మత్స్య వంశస్థులు యీ రాజ్యాన్ని పాలిస్తున్నారు.

ప్రఖ్యాతి గాంచిన సింహాచల నరసింహస్వామి వారి దేవాలయం ఈ రాజ్యంలోనే వుంది. మత్స్యరాజులు చాలాకాలం నుంచి కళింగరాజులకు సామంతులుగా వుంటున్నారు.

వీళ్ళ రాజ్యం కళింగరాజ్యానికి త్రిలింగదేశానికీ మధ్యలో వుంది. మత్స్యవంశస్థుల మీద యీరెండు రాజ్యాల వత్తిడి వుండేది. అయితే వీరు రెండు రాజ్యాలతో స్నేహంగా వుండటానికి ప్రయత్నంచేశారు. అనవేముడు తూర్పు, ఉత్తర దండయాత్రలో పరిశీలించవలసిన యుద్ధం, భక్తిరాజు కుమారునితో జరిగిన యుద్ధం.

చోడభక్తిరాజు మరణానంతరం అతని కుమారులు అన్నదేవచోడుడు, చోదభీముడు తండ్రి రాజ్యం కోసం కత్తులు దూసుకున్నారు.

**తరువాతి వచ్చే సంచికలో...**





# రెడ్డి గణపవరం గ్రామం వెనుక కథ మీకు తెలుసా...?

అనగనగా ఓ ఊరు. కాకతీయుల నుంచి రెడ్డి రాజుల వరకు పాలించిన గడ్డ. ఆనాటి చారిత్రక ఆనవాళ్లు నేటికీ ఆ గ్రామంలో పదిలంగా ఉన్నాయి. రెడ్డి రాజుల సామ్రాజ్యంగా ఉన్న ఆ ఊరు రత్నాలు, రాసులతో అలరారినది. అటువంటి ఊరు నేడు నిర్మానుశ్యంగా మారింది. ఇలా చరిత్రకు సజీవ సాక్ష్యంగా నిలిచి ఘనతకెక్కింది రెడ్డిగణపవరం.

నాడు రెడ్డి రాజుల సామ్రాజ్య పాలనలో అష్టైశ్వర్యాలతో అలరారిన గ్రామం నేడు నిర్మానుష్యంగా మారడం వెనుక ఉన్న కథను ఒక్క సారి పరిశీలిద్దాం...

పశ్చిమగోదావరి జిల్లా బుట్టాయగూడెం మండలం రెడ్డిగణపవరం ఎంతో చారిత్రక నేపథ్యం గలది. ఈ గ్రామం 11వ శతాబ్దంలో ఏర్పడింది. ఓరుగల్లు కాకతీయుల పాలనలో రుద్రమదేవి ఆధీనంలోనే ఈ ప్రాంతమంతా ఉండేదని పూర్వీకులు చెప్తున్నారు. ఆ తర్వాత రెడ్డి రాజులు వంశానికి చెందిన గణపతి రెడ్డి ఆధీనంలోకి వచ్చి ప్రత్యేక సామ్రాజ్యంగా ఏర్పడింది.

గణపతి రెడ్డి పాలనలో ఈ ప్రాంతం అభివృద్ధిలో ఉచ్ఛ స్థితికి చేరుకోవడంతో పాటు అష్టైశ్వర్యాలతో అలలారినట్లు చరిత్ర చెప్తుంది. ఈ ప్రాంతంలో తవ్వకాలు చేస్తున్న వారికి నాటి కాలానికి సంబంధించిన గుర్తులు నేటికీ లభిస్తున్నాయి. రెడ్డి రాజులు, సుల్తాన్లు కాలం నాటి నాణాలు, బంగారపు వస్తువులు తవ్వకాల్లో లభించగా ఈ వస్తువులను తూర్పుగోదావరి జిల్లా కాకినాడ పునరావస్తు శాఖకు అప్పగించడం జరిగింది.

## గణపతి రెడ్డి పాలన:

రెడ్డి రాజులు పాలన రెడ్డి గణపవరం కేంద్రంగా బుట్టాయగూడెం, జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం తదితర ప్రాంతాలను సుమారు 65 కిలోమీటర్లు పరిధిలో సాగిందని చరిత్ర తెలిసిన పూర్వీకులు చెపుతున్నారు. రెడ్డి రాజులు పాలనలో ఇక్కడ రెడ్లు, వైశ్యులు, బ్రాహ్మణులు అధికంగా అండగా, ఇతర కులాల వారు తక్కువగా ఉండేవారని చెప్తున్నారు.

సుమారు రెండు వందల సంవత్సరాల పాటు సుభిక్షంగా అలరారుతున్న, ప్రశాంతంగా ఉన్న రెడ్డి గణపవరం గ్రామంపై 13వ శతాబ్దంలో ముస్లింలు పలుసార్లు దండయాత్రలు చేశారు. ఈ దండయాత్రలో గణపతి రెడ్డి కట్టించిన ఆలయాలు, మండపాలు ధ్వంసం





అయ్యాయి. ముస్లింల దండయాత్రలో విజయం సాధించిన గణపతి రెడ్డి విజయానికి గుర్తుగా రెడ్డి గణపవరంలో కనక దుర్గమ్మ తల్లి గుడి కట్టించారు.

**కలరా సోకి ఖాళీ అయిన గ్రామం:**

13వ దశాబ్ద కాలంలో ముస్లిం దండయాత్ర తర్వాత రెడ్డిగణపవరం గ్రామంలో కలరాసోకి ఒక్కొక్కరిగా మృత్యువాతన పడుతూవచ్చారు. దీనితో భయభ్రాంతులకు గురైన గ్రామస్తులు ఒక్కొక్కరిగా గ్రామం విడిచి బయటగ్రామానికి వెళ్ళడం జరిగింది. ఇక్కడి నుంచి వెళ్ళినవారిలో ఎక్కువ మంది వైశ్యులు లక్కవరంలోనే స్థిరపడినట్లు పూర్వీకులు చెప్తున్నారు. ❋


# నీతి సాహిత్య రారాజు వేమన

తెలుగు సాహిత్యపు వెలుగు రేఖ వేమన. సమాజంలోని అమంచి చెడుల్ని, జీవిత సత్యాలను తెలియజేసిన మహాయోగి.

మట్టిలో పుట్టి మహోన్నతమైన శిఖరాలను అందుకున్న మానవతామూర్తి, మనుషుల మధ్య తిరుగుతూనే మానవ జీవిత సత్యాసత్యాలను నిత్యాన్వేషణతో దర్శించి విమర్శించిన వివేకి మన వేమన. ఈయన రాయల సీమ ప్రాంతానికి చెందిన ప్రజాకవి.

వేమన క్రీ.శ. 1650(1700) సంవత్సరం కాలం నాటి వాడని చెప్పవచ్చు. ఈ యన తన పద్యాలను ఆటవెలది చందస్సు లో అలవోకగా లోకానికి అందించారు. వేమన పద్యాలను వెలికితీసి కృషి చేసినవాడు సి.పి.బ్రౌన్.

ఈయన వేమన పద్యాల్ని మొదట క్రీ.శ. 1829వ సంవత్సరంలో ప్రచురించారు. అటు తర్వాత క్రీ.శ. 1839వ సంవత్సరంలో 1200 పద్యాలను రెండవసారి అచ్చువేయించారు.



**పగలుడుగ నాసలుడుగును**
**పగవుడుగం గోర్కెలుడుగు వడిజన్మంబుల్**
**తగులుడుగు భోగముడిగిన**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం:** విరోధాలు లేనప్పుడు ఆశలు ఉండవు. విచారం లేకపోతే కోరికలుండవు. సుఖం నశించినపుడు అనురాగం ఉండదు. త్రిగుణాలు నశిస్తేనే ముక్తి కలుగుతుంది.

**చంపదగినయట్టి శత్రువు తన చేత**
**చిక్కెనేని కీడు చేయరాదు**
**పొసగ మేలు చేసి పొమ్మనుటే మేలు**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం:** ఓ వేమనా! చంపదగినవాడైననూ శత్రువు తన చేతిలో చిక్కినప్పుడు అతనిని చంపక, హాని చేయక మేలు చేసి పొమ్మనుటే మేలు, అదే అతనికి శిక్ష అగును అని భావం.

వేమన పద్యాల్ని ఆంగ్లభాషలోకి అనువదించాడు. వేమన పద్యాలపై వివాదం ఉంది. ఈయనవి 2000 పద్యాలకంటే మించవని ఎన్.గోపి అనే పరిశోధకుడు తెలిపారు. వేమన పద్యాల్ని సంస్కృత, తమిళ, కన్నడ భాషల్లోకి అనువదించబడ్డాయి.

హీనగుణమువాని నిలు సేరనిచ్చిన
ఎంతవానికైన నిడుము గలుగు!
ఈఉగ కడుపు జొచ్చి యిట్టట్టు చేయదా?
విశ్వదాభిరామ! వినుర వేమ!

**తాత్పర్యం:** చెడ్డవానికి ఆశ్రయమిచ్చి ఇల్లు చేర్చినచో, ఎంతటి వానికైననూ కడుపులో ఈగ, పురుగులు ప్రవేశించి బాధపెట్టు విధంగా ఆపదలు కలుగ జేయును అని భావం.

విద్యలేనివాడు విద్వాంసుచేరువ
నుండగానే పండితుండుగాడు
కొలని హంసలకదా గొక్కెర లున్నట్లు
విశ్వదాభిరామ! వినుర వేమ!

**తాత్పర్యం:** విద్యలేనివాడు విద్వాంసుల దగ్గర ఉన్నంత మాత్రాన వాడు ఎప్పటికీ విద్వాంసుడు కాలేడు. సరోవరంలోని రాజహంసల సమూహంలో కొంగ ఉన్నంత మాత్రాన అది రాజహంస అవదు కదా అని అర్థం.

## మన వేమన శతకం – భావితరాలకు నేర్పిద్దాం

పనస తొనలకన్న పంచదారలకన్న
జుంటుతేనె కన్న జున్ను కన్న
చెరుకు రసముకన్న చెలుల మాటలె తీపి
విశ్వదాభిరామ! వినుర వేమ!

**తాత్పర్యం:** పనస తొనలు, పంచదార, తేనె, జున్ను వీటన్నింటికంటే యువతుల మాటలే మిక్కిలి మధురంగా ఉంటాయి.

మిరెము గింజ చూడ మీఁద నల్లగనుండు
కొఱికి చూడ లోనచుఱుకు మనును
సజ్జనులగువారి సార మిట్లుండురా
విశ్వదాభిరామ! వినుర వేమ!

**తాత్పర్యం:** మిరియము గింజ పైకి చూచినచో నల్లగా యున్ననూ, కొరికి చూచినచో కారంగా మంటగా ఉండును. ఆ విధంగానే మంచివాడు పైకి చూచుటకు అలంకారములు లేకపోయిననూ, లోపల హృదయమునందు మేధాసంపత్తి నిండియుండును అని భావం.



కనగ సొమ్ము లెన్నొ కనకంబదొక్కటి
పసుల వన్నె లెన్నొ పాలొకటియె
పుష్పజాతులెన్నొ పూజయొక్కటె సుమీ
విశ్వదాభిరామ! వినుర వేమ!

**తాత్పర్యం:** ఆభరణములు వేరైనా బంగారం ఒక్కటే. పశువుల రంగుల వేరైనా పాలు ఒక్కటే. సుగంధభరిత పుష్ప జాతులు వేరైనా చేసే పూజ మాత్రం ఒక్కటే. శాస్త్ర పరిజ్ఞానం గల పండితులు వేరైనా జ్ఞానం మాత్రం ఒక్కటే.

https://reddyjagruthi.org.in/mana-vemana/ వెబ్‌సైట్‌లో మన వేమన విభాగంలో చూడండి.

# తొలి తెలుగు రామాయణ కావ్యకర్త గోన బుద్ధారెడ్డి

గోన బుద్ధారెడ్డి ఒక తెలుగు కవి. పదమూడవ శతాబ్దమునకు చెందిన ఇతను కాకతీయుల సామంతరాజుగా పనిచేశాడు. కందూర్ రాజధానిగా పాలిస్తూ తన తండ్రి పేర రంగనాథ రామాయణము గ్రంథాన్ని రచించాడు. ఇది పూర్తిగా ద్విపద ఛందస్సులో క్రీ.శ.1294-1300 కాలంలో రచించబడింది.

యుద్ధకాండ వరకు ఇతను రచించగా మిగిలిన భాగాన్ని ఇతని కుమారులు పూర్తిచేశారు. ఇతని కుమారుడు గోన గణపతిరెడ్డి తండ్రి పేరిట బుద్ధేశ్వరాలయాన్ని నిర్మించాడు. ఉత్తరకాండ కర్తలయిన కాచ, విఠలనాథులు ఇతని కుమారులేనని కొందరు పరిశోధకులు పేర్కొన్నారు. ఐతే ప్రముఖ సాహిత్య విమర్శకుడు వేటూరి ప్రభాకరశాస్త్రి గోన బుద్ధారెడ్డి పినతండ్రి కుమారుడైన మరో గన్నారెడ్డి కుమారులే ఉత్తర రంగనాథరామాయణ కర్తలను పరిశోధన వెలువరించారు.

గోన బుద్ధారెడ్డి రచించిన రామాయణమే తెలుగులో తొలి రామాయణ కావ్యంగా ప్రశస్తి వహించింది. అంతకుముందు తిక్కన రచించినది నిర్వచనోత్తర రామాయణమే కాని సంపూర్ణ రామాయణం కాదు.

## కుటుంబ నేపథ్యం

కాకతీయుల సైన్యంలో సేవలందించే ఉన్నతో ద్యోగాలకు చెందిన కుటుంబంలోనివారు గోన గన్నారెడ్డి రచించిన రంగనాథ రామాయణం అనుసరించి ఆయన పూర్వీకుల విశేషాలు తెలుసుకోవచ్చు. రామిరెడ్డి తండ్రి పేరు విట్ఠలభూపతి (లేదా విట్ఠలరెడ్డి). ఆయన తండ్రి పేరు కూడా బుద్ధారెడ్డియే. బుద్ధారెడ్డి ముత్తాత పేరు గోన రుద్ర. తండ్రి గోనరెడ్డి.

## జీవిత విశేషాలు

కాకతీయ రుద్రదేవుడు కందూరు చోడులను (నేటి మహబూబ్ నగర్ జిల్లా) లోని వర్ధమానపురం (నేటి నందివడ్డేమాన్,మహబూబ్నగర్ జిల్లాలో ఉన్నది) నుంచి పారద్రోలడంతో, ఆ స్థానంలో గోరెడ్డిని తన సామంతుడిగా నియమించాడు. ఇతని కుమారుడు గన్నారెడ్డి రాజధానిగా పాలించాడు.

ఇతని అల్లుడు మాల్యాల గుండ దండధీశుడు వర్ధమానపురం పాలకుడైనాడు. ఇతని మరణానంతరం గోన బుద్ధారెడ్డి గుండేశ్వరాలయం నిర్మించింది. ఈమె తొలి తెలుగు కవయిత్రిగా ఖ్యాతి చెందింది.

## సాహిత్యం

గోన బుద్ధారెడ్డి రచించిన రంగనాథ రామాయణం తెలుగులో తొలిసంపూర్ణ రామాయణంగా ప్రఖ్యాతి చెందినది. అంతకు మునుపు తిక్కన వ్రాసిన నిర్వచనోత్తర రామాయణం సంపూర్ణమైన రామాయణంగా చెప్పేందుకు వీలులేని రచన.

రంగనాథ రామాయణాన్ని ద్విపద ఛందస్సులో రాశారు. తెలుగులో ద్విపద ఛందస్సును ఉపయోగించి ప్రధానమైన కావ్యాన్ని రచించడంలో పాల్కురికి సోమనాథుని తర్వాత రెండవవారిగా బుద్ధారెడ్డి నిలుస్తున్నారు.

## ప్రాచుర్యం

గోన బుద్ధారెడ్డి వ్రాసిన రంగనాథ

రామాయణం తెలుగు నాట అత్యంత ప్రాచుర్యం వహించిన గ్రంథాల్లో ఒకటిగా నిలుస్తోంది. ఆంగ్ల విద్య తెలుగు నాట ప్రవేశించని రోజుల్లో సంస్కృత భాషా పాఠకులు తప్ప తక్కిన విద్యార్థులందరికీ చిన్నతనంలోనే పెద్ద పుస్తకం పట్టించి చదివించేవారు. ఇంతకీ ఈ పెద్ద పుస్తకం అంటే మూడు పుస్తకాలకు సామాన్య నామం. ఆ మూడు పుస్తకాలు ఇవి:

1. కవిత్రయం వారి ఆంధ్రమహాభారతం
2. గోన బుద్ధారెడ్డి కృతమైన రంగనాథ రామాయణము
3. పోతన భాగవతం

గోన బుద్ధారెడ్డి ములికినాటి సీమకు రాజధాని అయిన గండికోటకు అతిచేరువలోని పెద్దపసుపల లేదా కొట్టాలపల్లెకు చెందినవాడు. నేటికీ గోనా వంశస్థులు ఆ గ్రామాలలో మరియూ జమ్మలమడుగులో నివసించుచున్నారు. అద్దంకి, కొండవీడు రాజుల కంటే సుమారు శతాబ్దం ముందు వారు గోన వంశజులు. కాకతి రాజుల సామంతులలో గోన వంశజులు సుప్రసిద్ధులు. గోన బుద్ధారెడ్డి

గోన వంశీయులు రెడ్డికుల సంజాతులు. బలపరాక్రమ సంపన్నులు. కాకతి రుద్రదేవుని సేనా నాయకులుగా వుండి అనేక యుద్ధాలలో కాకతి రుద్రదేవునికి విజయాలను చేకూర్చారు. రుద్రదేవునకు బుద్ధరాజు ఏ బుద్ధారెడ్డి చాల విధేయుడు. ప్రియమైనవాడు.

ఒనరించిన మేలునకు అభిమానంగా బుద్ధారెడ్డిని తన రాజ్యంలోని కందూరునాడునకు పాలకుడుగా నియమించాడు రుద్రదేవుడు. తత్పూర్వము కందూరు రాజ్యం భీమదేవ చోడుని క్రింద వుండెడిది. అతనిని జయించి రుద్రదేవుడు కందూరు రాజ్యానికి బుద్ధారెడ్డిని పాలకుని చేశాడు. ఆ యుద్ధంలో ఆ రాజ్య రాజధాని వర్ధమానపురము ధ్వంసమై పోయింది.

బుద్ధారెడ్డి కాకతి సామ్రాజ్యంలో మహాసామంతాధిపతి పదవిలో నియమించ బడ్డాడు. కాకతి సామ్రాజ్య పశ్చిమ సరిహద్దులను కాపాడు బాధ్యతలు కూడ బుద్ధారెడ్డి కప్పగించబడ్డాయి. తరువాత జరిగిన యుద్ధాలలో కూడ రుద్రదేవుని విజయాలకు కారకుడైన శూరాగ్రేసరుడైనాడు బుద్ధారెడ్డి. పరిపాలనలో, యుద్ధాలలో బుద్ధారెడ్డి ముఖ్యపాత్ర వహించాడు.


కాకతి రుద్రదేవుని దండయాత్రలో శిధిలమైన వర్ధమాన పురమును బుద్ధారెడ్డి పునర్నిర్మించాడు. అనేక భవనాలను, రాజాంతఃపురాలను, రాణివాసపు భవనాలను, మంత్రి, సామంత, దండనాయక, ప్రభుత్వాధికారుల, సైనికుల నివాస గృహాలను నిర్మించాడు. శిధిలమైన శివాలయాన్ని ఇతర దేవాలయాలను, బావులను, పునరుద్ధరించాడు.

బుద్ధారెడ్డి దైవభక్తిపరుడు. శ్రీరాముని ఆరాధిస్తాడు. స్వయంగా కవి, రచయిత. శ్రీరాముని కరుణ వలన ద్విపదలో రంగనాథ రామాయణమును వ్రాసి తెలుగు సాహిత్య చరిత్రలో సముచిత స్థానమాక్రమించి వున్నాడు. పొందుతున్నది.

నేటి జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డా. సి. నారాయణరెడ్డి హైదరాబాదులో తెలుగు విశ్వవిద్యాలయానికి ఉపాధ్యక్షులుగా వున్న 1989 సంవత్సరంలో తెలుగు విశ్వ విద్యాలయం ద్వారా రంగనాథ రామాయణం గ్రంథాన్ని పునఃప్రచురణ చేయిస్తూ "రంగనాథ రామాయణము తెలుగు సాహిత్యలో మణిపూసగా భాసించే కృతి. తెలుగులో

వెలువడిన రామాయణాల్లో ప్రథమస్థానం వహించేది ఈ మహాగ్రంథమే" అని ప్రస్తుతించాడు. దీనికి ఆచార్య పింగళి లక్ష్మీకాంతం పీఠిక వ్రాస్తూ "ఈ రామాయణమును రచించిన కవి గోన బుద్ధారెడ్డి. తన తండ్రి విడ్డల ధరణీశుని పేర దీనిని వెలయించి రంగనాథ రామాయణమని పేరిడెను" అని చరిత్రను కూడ చెప్పాడు.

ఈ గ్రంథంలో బాలకాండలో కథా ప్రారంభమునకు ముందే బుద్దారెడ్డి ఇలా వ్రాశాడు. రుద్రదేవుడొకరోజు బుద్దారెడ్డి తండ్రి విడ్డల భూపతిని నీలిచి "తెలుగు" రామూయదుగు రచింపజేయుడని చెప్పగా ఎవరిచేత వ్రాయించెదవుని ఆలోచన చేయునవుడు, రాజస్తాన బుధులందరు కవి సార్వభౌదుడు, కవికల్పతరువు, కవిలోకభోజుడు, కలిపురంధరుడు, ప్రత్యర్థి రాజగ్య విలవజ్రపాణి, పురుష చింతామణి అగు బద్దభూవిభుడున్నాడు కదా, ఆయు రామాయణ దుర్మధర్మజుడు కదా ఆయనకాల అధ్వరుని కోరారు. అప్పుడు తండ్రి బట్టల భూతి, బుద్ధ భూపతిని పిల్చి "రాద వాలంబు వురాదూర్గంబు తప్పక నాపేర తగ నాధ్రభాష జెప్పి ప్రఖ్యాతము సేంవూ దుని కోరాడు.




అంత తండ్రి పేర శ్రీరాము చరితను "రంగనాథ రామాయణదును పేర పూర్వకాండలను బద్ద భూపతి ప్రత్యేక ద్విపద ఛందస్సులో వ్రాశాడు. అలానే ఉత్తరకాండను తన కుమారులు కాచ భూతి, బట్టల భూపతి వ్రాశారు.

ఈ కార్యములోని ఉత్తరకాండను కరూరులు రచించినారని ఉత్తరకాండ ప్రారంభంలో చెప్పుకున్నారు. మా సోదరులు కూడ తదు తండ్రి బద్ద భూవిభుని అనుసారము ఉత్తరకాండ రచించినట్లు చెప్పుకున్నారు. బట్టలనకు గన్నారెడ్డిని కూడ పేరుండవచ్చునని చరిత్రకారులు, సాహితీకారుల తీర్మానదు. గోగ బుద్ధారెడ్డి సోదరుదు వరదారెడ్డి కూడ కొంతకాలము రాజ్యమేలెను.

ఈ రంగనాధుడు వండరివురంలో వేంచేసియున్న "పాండురంగ విట్ట(ర)లనాధు"దేనని తీర్మానించారు చరిత్రకారులు, సాహితీకారులు తెనుగు రగల రామాయణదులన్నింటిలో రంగనాథ రామాయణము మొదటిది. ఇది ద్విపదలో వ్రాయబద్ద రాపూరణం. ఇది వాల్మీకి రామాయణము వలె "వేశ్య గేయు చ దుదుర" మై పాటగా పాడతాను సౌలభ్యం గలదిగా యున్నది.

పశ్చిమాంధ్రులు సారస్వత దుహోత్సవదులలో బుద్ధారెడ్డికే అగ్రతాంబూలబిచ్చారు. ఆ నీదులో రంగనాథ రామూయాము చదుకని అక్షరాన్యుడు కాని, ఒరులు చదువగా వినని నిరక్షరాస్యుదుకాని లేరని ప్రతీతి. ఆ తరువాత వేదుల ఒక చిలుకుపైగానే ప్రజాకవి అయాడు. ఇంతటి మహాపురుషులను గర్న రెడ్డికులము ప్రఖ్యాత కలదని చెప్పుటకే కొదువ? గోన గన్నారెడ్డి.

బుద్ధారెడ్డి జ్యేష్ఠ కుమారుడు గన్నారెడ్డి. కనిష్టకమారుదు విరల నరేంద్రుదు గన్నారెడ్డి ఓరుగల్లు కాకతి రుద్రమహారాజునకు అంగరక్షుడుగా నుండి, వా అజ్ఞానుసారము కందూరు నాడు వెళ్ళి

దర్ధమానపుర రాజ్యపాలనా భారము తీసుకున్నాడు. కాకతి సామ్రాజ్య పశ్చిదు భూభాగమముల సంరక్షణ బాధ్యత తీసుకొని ప్రసిద్ధి గాంచాడు.

గన్నారెడ్డి రుద్రమదేవి సహోధ్యా యుడై, ఆమెకు సోదరునిగ దృవహంచాడు. ఆమె ప్రేయు, అబలయుని సామంతులు, దూండలికులు, సేవుణ, పొడ, చోళరాజులు కాకతి రాజ్యమును చులకనగా చూని రాజ్య భాగములను ఆక్రమించటం ప్రారంభించారు. గన్నారెడ్డి తన సైన్య బలముచే కాకతి రాజ్యమునకు ప్రచూదదు లేకుండా కాపాడాడు. కాకతి రుద్రదు తన కుమార్తెను గన్నారెడ్డికిచ్చి వివాహం జరిపించిందని చరిత్ర చెబుతున్నది.

గోన గన్నారెడ్డి సోదరుడు విఠల నరేంద్రుడు. ఈ సోదరులిరచురూ కాకతీయు ప్రభువుకు బద్ధశత్రవులైన యాదవరాజులాక్రమించిన రాజ్యభాగమును తిరిగి సంపాదించి రాయచూరు దుర్గకు న్యాక్రమించారు. వీరిద్దరు హోరద, దూకడ రాజ్యాలను జయించి కృష్ణ, తుంగభద్ర గదుల నడిమిని ప్రదేశమునాక్రమించి, కాకతి సావూజ్యమునకు చేర్చారు.

గన్నారెడ్డి వలుచోట్ల దేవాలయాలు నిర్మించాడు. దేవాలయాలకు ధూప దీప నైవేద్యములకు దలగు దూర్యాలను దానాలు చేశాడు. క్రీ.శ. 1245 - 1246 నాటికి గన్నారెడ్డి పాలన ముగిసినది. యుద్ధములో మరణించి గట్లు భావించారు.

క్రీ.శ. 1276 వరకు పొంచి దురణించాడు. ఇంతటిలో గోన దంశపాలన ముగిసినట్లు చరిత్ర చెబుతున్నది. ఈ రెడ్డి రాజులు బదిలోనే రెడ్డి జాతికి శుభారంభం చేశారు. ❇

**(11వ, పేజీలోని భాగం తరువాత )**

కార్తీకదీపం, నాకు స్వతంత్రం వచ్చింది వంటి సినిమాలతో పాటు మొత్తం 21 తెలుగు సినిమాలకు కథలను అందించాడు.

ప్రభాకరరెడ్డి 1997, నవంబరు 26 తేదీన తన 62వ యేట హైదరాబాదులో మరణించాడు.

**1981** నంది ఉత్తమ నటుడు

పల్లె పిలిచింది చిత్రం లోని నటనకు

**1980** నంది ఉత్తమ నటుడు

యువతరం కదిలింది చిత్రం లోని నటనకు

**1990** ఉత్తమసహాయ నటుడిగా నంది పురస్కారం చిన్నకోడలు ఉత్తమసహాయ నటుడిగా నంది పురస్కారం అందుకున్నాడు

**ఉత్తమ కథారచయితగా**

**గృహప్రవేశం, గాంధీ పుట్టిన దేశం**

సినిమాలకు నంది పురస్కారాలను అందుకున్నాడు.

ప్రభాకర్ రెడ్డి గారు చిన్న వయసులోనే బుర్రకథా కళారూపల్లో పాల్గొని నిజాం కు వ్యతిరేకంగా తన గొంతు వినిపించినారు.

డాక్టరు కాబోయి యాక్టరైన ప్రభాకర్ రెడ్డి గారు 1961లో ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి ప్రోత్సాహంతో "చివరకు మిగిలేది" అనే సినిమా ద్వార డాక్టరు పాత్రతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యారు. వీరు "జయప్రద పిక్చర్స్" అనే బ్యానర్ మీద సినిమాలు నిర్మించారు. ప్రభాకర్ రెడ్డి గారు నటుడిగా, రచయితగా మరియు నిర్మాతగా తెలుగు సినీరంగంలో ఎంతో పేరు తెచ్చుకున్నారు. 400 పైన సినిమాల్లో నటించారు. దాదాపు 21 చిత్రాలకు కథలను రాశారు. ❇

# డైనమిక్ ఐఏఎస్ అధికారిణి – ఆమ్రపాలి రెడ్డి

ఆమె పేరు ఆమ్రపాలి..ఒకడైనమిక్ ఐఏఎస్ అధికారిని ఆమె యువతకు స్ఫూర్తి మహిళ లోకానికే ఆదర్శం. ఉత్తేజ కెరటం. ప్రజలకు సమస్యలు తీర్చడంలో ఉత్సాహం అధికారంలో ఉన్నవ్వటికీ మాత్రం దర్పాన్ని ప్రదర్శించిన నేర్పు అని సొంతం. అధికారిగా కాకుండా ప్రజల మనిషిగా మారి సమస్యలు తీర్చడం లో ఎప్పుడు ముందు ఉంటారు. వారి చెంతకు వచ్చిన వారికి తలలో నాలుకలా ప్రజా సేవ చేయడంలో ఎంతో ఆనందాన్ని చవి చూస్తారు.



అంతకుమించి అత్యంత నిరాడంబరంగా గడుపుతారు. నిజంగా ఆమె జీవితం యువతకు ఎంతో స్ఫూర్తిదాయకంగా చెప్పవచ్చు. సరిగ్గా 1982 నవంబర్ 4న తేదీన ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నంలో అన్ని జన్మించారు. తండ్రి కాటా వెంకటరెడ్డి, తల్లి పద్మావతి. తండ్రి ప్రొఫేసర్ ఆంధ్ర విశ్వవిద్యాలయం లో ఆర్థిక శాస్త్రం బోధకుడుగా పనిచేసి రిటైర్ అయ్యారు.

దీంతో ఆంధ్ర ఆమ్రపాలి ప్రాథమిక విద్యాభ్యాసం అంతా విశాఖపట్నంలోని సాయి సత్య మందిర్ స్కూల్లో జరిగింది. తర్వాత ఐటీ మద్రాసు నుంచి ఇంజనీరింగ్ చేసి, తర్వాత ఎం బెంగుళూర్ నుంచి ఎంబీఏలో పట్టాని అందుకుంది. తర్వాత upsc union public Service కమిషన్ పరీక్షలో ఆల్ ఇండియా 39వ, ఐఏఎస్ గా ఎంపికైన అతి పిన్న వయస్కురాలుగా రికార్డ్ ఎక్కారు 2010 బ్యాచ్‌కి చెందిన ఆమ్రపాలి.

ముస్సోరీలోని లాల్ బహదూర్ శాస్త్రి national academy of administratorలో పరిపాలన శిక్షణ పూర్తి చేసి collectorగా విధుల్లో చేరారు. స్త్రీ, శిశు సంక్షేమశాఖ హైదరాబాదులో విధులు నిర్వర్తించారు. 2015 జనవరి నుంచి రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్‌గా వ్యవహరించారు. తర్వాత రెండు వేల పదహారులో తెలంగాణాలో కొత్త జిల్లాలు ఏర్పాటుతో ఆంధ్ర పాలికి పదోన్నతి కల్పిస్తూ వరంగల్ అర్బన్ కలెక్టర్‌గా ప్రభుత్వం నియమించింది.

అదేవిధంగా ఆమ్రపాలి వరంగల్ అర్బన్ కలెక్టర్‌గా ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇక్కడ ఆసక్తికరమైన సంఘటన చోటు చేసుకుంది. అప్పట్లో వరంగల్ కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నిర్మాణానికి పునాది రాయి వేసి 133 సంవత్సరాలు నిండిన సందర్భంగా కొన్ని ఆసక్తికరమైన విషయాలు మీడియాతో పంచుకొని సంచలనానికి దారితీసింది. చారిత్రక కట్టడం అయిన వరంగల్ కలెక్టర్ కార్యాలయానికి జార్జ్ పామర్ అనే నిజాం నాటి గొప్ప ఇంజనీర్ భార్య శంకుస్థాపన చేశారు అని అన్నారు. జార్జ్ పామర్రు అనే అతను ఎవరో తెలుసుకోవడానికి చాలా పరిశోధన చేయాల్సి వచ్చిందని తెలిపారు.

గతంలో పనిచేసిన కలెక్టరేట్ అందరూ కూడా భవనం మొదటి అంతస్తులో దయ్యం ఉందని చెప్పారని, ఎంతో సాహసంతో అక్కడికి వెళ్లి చూస్తే అంతా చిందరవందరగా ఉండడంతో సర్ది చక్కగా పెట్టించాను. అప్పట్లో ఆమె చేసిన వాక్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

**Happy Birthday to Amrapali Reddy., IAS**

# రైతు బంధు - ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి

**పల్లా రాజేశ్వర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్రానికి చెందిన రాజకీయ నాయకుడు. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ తరపున నల్గొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గం నుండి 2015, 2021లో ఎమ్మెల్సీగా గెలుపొందాడు. ఆయన రైతు సమన్వయ సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా కేబినెట్ హోదాలో ఉన్నాడు.**

దశ నుంచి ప్రారంభమైన ఉద్యమం ప్రస్థానం. నేటి ఎమ్మెల్సీ వరకు ఆయన జీవితం అసాంతం అలుపెరగని పోరాటాలు. ఎన్నో బెదిరింపులకు లొంగని నైజం. కేసులకు తగ్గని పోరాట స్ఫూర్తి పల్ల తత్వం. ఆయన ప్రజావంతమైన రాజకీయాలు క్రియాశీల నిర్ణయాలు టీఆర్ఎస్‌కు అన్ని విధాలుగా కలిసి వచ్చిన అంశం. అందుకే ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పల్లా రాజేశ్వర్ రెడ్డి మీద ఉన్న అచంచలమైన నమ్మకంతో వరంగల్, ఖమ్మం, నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార యొక్క పార్టీ అభ్యర్థిగా ఆయన పేరుని మరోసారి ప్రకటించారు.



నాటి కాంగ్రెస్ నేతలు కేంద్రంలో పెద్దన్న పాత్రలు పోషిస్తున్న తెలంగాణ అభివృద్ధిని సంక్షోభం లోకి నెట్టేసారు అని పల్లా తీస్తున్న ప్రచారం యువతను, మేధావులను ఆలోచింప చేస్తున్నాయి.

## వ్యక్తిగత జీవితం...

పల్లా రాజేశ్వర్ రెడ్డి 1963, నవంబరు 4వ తేదీన వరంగల్ జిల్లా, సోదేశపల్లి గ్రామంలో జన్మించాడు. ఆయన తండ్రి పల్లా రాఘవ రెడ్డి, తల్లి అనసూయ. పల్లా రాజేశ్వర్ రెడ్డికి సూర్యదేవర నీలిమతో వివాహం జరిగింది. ఆయనకు ఇద్దరు కుమారులు. అర్బన్ జిల్లా ధర్మసాగర్ మండలంలో సాధారణ రైతు కుటుంబంలో ఆయన జన్మించారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఫిజిక్స్‌లో డాక్టరేట్ పట్టాను స్వీకరించారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి విద్యార్థి దశ నుంచే విద్యార్థి నాయకుడిగా స్టూడెంట్ యూనియన్ ప్రతినిధిగా నిత్యం నాటి ప్రభుత్వాల పాలనా విధానాలు ఎండగడుతూ ఉద్యమించాలి. ప్రశ్నించే తత్వం, హక్కుల సాధన ఎదురొడ్డి పోరాడిన నైజం ఆయన నాయకుడిగా ఎదిగేలా చేశాయి.

తర్వాత ఆయన టీఆర్ఎస్ లో చేరి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పల్లా రాజేశ్వర్ రెడ్డి పై పదకొండు కేసులు నమోదు అయ్యాయి. ఇక 2015 లో వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి టీఆర్ఎస్ తరుపున ఎమ్మెల్సీగా గెలుపొందారు.

ఎమ్మెల్సీగా నియోజక వర్గం పరిధిలో మూడు జిల్లాల సమస్యలను పరిష్కరించే దిశగా శ్రమించారు.

అనేక సమస్యలను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార మార్గాలు అన్వేషించారు. ఎమ్మెల్సీగా బాధ్యతలతో పాటు రైతు సంక్షేమాన్ని కాంక్షిస్తూ రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా నిర్వహిస్తున్న గుర్తెరిగి బాధ్యతలు నిర్వహించడం ప్రశంసనీయం.

సిట్టింగ్ ఎమ్మెల్సీగా ఉన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి మరోసారి పోటీ చేసే అవకాశం కల్పిస్తూ ముఖ్యమంత్రి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. పల్లా విజయం కోసం అందరు కృషి చేయాలని సూచించడంతో గులాబీ సేనల పల్లా డబుల్ ధమాకా కోసం పావులు కదుపుతున్నారు. మరోసారి ఎమ్మెల్సీగా పల్లాను గెలిపించి విజయఢంకా మోగించింది. పల్లాకు పార్టీలోని అన్ని వర్గాలు, నాయకులు కృషి చేస్తున్నారు.

ప్రాంతాల అభివృద్ధికి తను చేసే కృషికి ఓటు వేసి మరోసారి గెలిపించాలని ఎమ్మెల్సీగా పల్లా అభ్యర్థి ఇస్తున్నారు. అంతేకాక ప్రచారంలో తనదైన విమర్శన అస్త్రాలు సంధిస్తూ దూసుకు పోతున్నారు.

## రాజకీయ జీవితం...

పల్లా రాజేశ్వర్ రెడ్డి 1985-87 మధ్యలో ఉస్మానియా యూనివర్సిటీ ఎస్.ఎఫ్.ఐ కార్యదర్శిగా పని చేశాడు. 1988 నుండి 91 వరకు ఎస్.ఎఫ్.ఐ. హైదరాబాద్ నగర కార్యదర్శిగా పని చేశాడు.

2014లో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీలో చేరి నల్గొండ లోకసభ నియోజకవర్గం నుండి పోటీ చేసి ఓటమి పాలయ్యాడు. 2015లో నల్గొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గం నుండి టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి తొలిసారి శాసన మండలికి (ఎమ్మెల్సీ) ఎన్నికయ్యాడు.

అనంతరం 2016 - 2019 వరకు ప్రభుత్వ విప్ గా ఉన్నాడు.ఆయన 2018లో శాసనసభలో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పీఏసీ) సభ్యుడిగా ఉన్నాడు.

2019లో అయన రైతు సమన్వయ కమిటీ చైర్మన్ గా భాద్యతలు చేపట్టాడు.

2021, మార్చిలో నల్గొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గానికి జరిగిన ఎన్నికల్లో మరోసారి ఎమ్మెల్సీగా గెలుపొందాడు. ❊

# వేమన పద్యరత్నాలు

**పూజకన్న నెంచ బుద్ధి నిదానంబు**
**మాటకన్న నెంచ మనసు దృఢము**
**కులముకన్న నెంచ గుణవు ప్రధానంబు**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం:** ఓ వేమనా! దేవుని పూజలకంటే నిశ్చలమైన బుద్ధి ఉండుట మంచిది. మాటలు చెప్పుట కంటే నిశ్చలమైన మనస్సు కల్గియుండుట మంచిది. వంశము యొక్క గొప్పతనం కంటే వ్యక్తి యొక్క మంచితనం ముఖ్యము.

**కానివానితోడ గలసి మెలఉగుచున్నఉ**
**గానివానిగానె కాంతు రవనిఉ**
**దాటి క్రిందఉబాలు త్రాగిన చందమౌ**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం:** గౌరవం లేని వారితో కలిసి తిరుగుచున్నచో ఆ వ్యక్తిని అందరూ గౌరవము లేని వానిగానే భావిస్తారు. ఎట్లనగా తాటి చెట్టు క్రింద కూర్చొని ఓ వ్యక్తి పాలు తాగుచున్ననూ, అతడు తాగుచున్నది పాలు అనికాక కల్లు త్రాగుచున్నారని భావించగలరు గదా! అని అర్థం.

# "సోషల్ మీడియా మార్కెటింగ్" నేర్చుకుందాం

**మూడవ భాగము**

సోషల్ మీడియా మార్కెటింగ్ విధానంలో మాత్రం మనం ప్రకటనగా పబ్లిష్ చేసిన పోస్ట్‌ను చూసిన తరువాత, ఆ పోస్ట్ చూసిన వినియోగదారుడు తనకున్న సందేహాలని మన మెసెంజర్ సహాయంతో క్లారిటీగా అడిగి తెలుసుకోవచ్చు. ఇతర సందేహాలను కూడా నివృత్తి చేసుకోవచ్చు.

మనం చెప్పిన కంటెంట్ ఆధారంగా డిసైడ్ కావడం మాత్రమే సాంప్రదాయిక ప్రకటనలలో ఉండగా, సోషల్ మీడియా మార్కెటింగ్ విధానంలో మాత్రం ఇతర ప్రొడక్ట్ కాస్ట్, ఎంక్వయిరీల తరువాత నిర్ణయించుకోవచ్చు. దీనివల్ల ఖర్చు చేసిన దానికి సరయిన ఫలితాన్ని పొందామన్న ఆలోచన వినియోగదారునిలో ఉంటుంది.

టీవీ అడ్వర్టయిజ్‌మెంట్ నందు, పేపర్ యాడ్స్‌నందు ప్రతీ లైన్ వారు చెప్పదలుచుకున్న విషయాన్ని ఆకట్టుకునే విధంగా చెప్పడానికి ముందుగానే రాసుకున్న స్క్రిప్ట్ ఆధారంగా ఉంటుంది. ఆ ప్రొడక్ట్ బ్రాండ్ అంబాసిడర్ స్టార్ హీరో , గ్రాఫిక్ కంటెంట్ కలిగి ఉంటుంది. కానీ, సోషల్ మీడియా కంటెంట్ నందు ఆ ప్రొడక్ట్ వాడిన సామాన్య వినియోగదారుని రివ్యూ ఆధారంగా వ్రాయబడతాయి. ఒక వేళ స్క్రిప్ట్ కంటెంట్ వాడినా సరే, ఆ ప్రోడక్ట్ గురించిన సందేహాన్ని అనేక రకాలుగా తెలుసుకునే వీలు ఉంటుంది.

ట్రెడిసనల్ మార్కెటింగ్ విధానంలో అడ్వర్టయిజ్ చేయడానికి అయ్యే ఖర్చుతో పోలిస్తే, సోషల్‌మీడియా మార్కెటింగ్ విధానంలో ఖర్చయ్యేది చాలా తక్కువ. కావాలనుకున్న ప్రదేశంలో మాత్రమే మనం యాడ్ డిస్ప్లే అయ్యే విధంగా సెట్ చేసుకొని, ఖర్చు తగ్గించుకోవడానికి చిన్న చిన్న వ్యాపారుల ప్రకటనలకు సోషల్ మీడియా మార్కెటింగ్ అనువైన విధానం.

మనం సోషల్ మీడియా మార్కెటింగ్ ద్వారా ఇచ్చిన సమాచారం సరైనదా? లేక స్క్రిప్టెడ్ కంటెంట్‌నా...? అనే విషయాన్ని చాలా త్వరగా తెలుసుకునే సోర్సెస్ కేవలం డిజిటల్ / సోషల్ మీడియా మార్కెటింగ్‌లో అత్యంత సులువైన విషయం.

## సోషల్ మీడియా షేరింగ్ ఏ విధంగా...

**1. సోషల్ కంటెంట్ షేరింగ్**

బ్లాగ్ కంటెంట్ షేరింగ్ సైట్స్ ( కంటెంట్ పోస్టింగ్ )

1.బ్లాగ్, 2.వర్డ్‌ప్రెస్ బ్లాగ్ 3.టైప్ ప్యాడ్

వీడియో - యూట్యూబ్

ఫోటోలు-పిన్‌ట్రెస్ట్,స్లైడ్‌షేర్, పికాస...మొదలైనవి.,

**2. సోషల్ నెట్వర్క్ సర్వీసెస్**

ఫోటో, వీడియో, కంటెంట్, కంటెంట్ షేరింగ్ నెట్‌వర్క్లు ఫేస్‌బుక్, గూగుల్ ప్లస్, మీట్‌మీ..

**3. సోషల్ న్యూస్ సర్వీస్** - న్యూస్ అప్డేట్, న్యూస్ షేరింగ్ సైట్స్ సమయం న్యూస్, గూగుల్ న్యూస్...

**4. సోషల్ జియో లొకేషన్** - ఆర్గనైజింగ్ ఆన్‌లైన్ మీటింగ్స్ మీట్స్ అప్, జూమ్ ఆన్‌లైన్ మీటింగ్..,

**5. కమ్యునిటీ బిల్డింగ్ సర్వీస్** - కంటెంట్ షేరింగ్ ఫేస్‌బుక్(గ్రూప్స్), పేజెస్, వాట్సప్ (గ్రూప్స్).,

## అడ్వర్టైజ్‌మెంట్‌లో సోషల్ మీడియా మార్కెటింగ్ :

సోషల్ మీడియా సైట్స్ ఈ మధ్య చాలా ప్రాచుర్యం పొందాయన్న విషయం ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. సరదా కోసమో, ఫ్రెండ్స్ మరియు ఫ్యామిలీ మెంబర్స్‌తో కనెక్ట్‌గా ఉండటానికి ఉద్దేశించబడిన ఈ సోషల్ మీడియా యాప్‌కి ఒక కోణం అయితే, ఎక్కువ మంది జనాభా వీటిని ఆదరిస్తున్న దృష్ట్యా చిన్న చిన్న వ్యాపార ప్రకటనలు మన

**రచన: నల్లా సాయి రెడ్డి**
**WhatsApp : 9160205677**

చుట్టుపక్కల ప్రాంతాలకు పరిమితమయ్యే విధంగా ఇచ్చి ఎక్కువ వ్యాపారాన్ని పొందడానికి ఉపయోగపడుతుంది. ఇదే విషయాన్ని పరిగణలోకి తీసుకొని సోషల్‌మీడియా మార్కెటింగ్ రంగంలో దూసుకుపోతుంది. ఒక అధ్యయనాన్ని ఆధారంగా చేసుకొని...కొత్త వ్యాపార అవకాశాలను తీసుకురావడంలో 70 శాతం,

ఒక బ్రాండ్‌ను గుర్తించడంలో 53 శాతం, వినియోగదారునికి సమాచారాన్ని దగ్గర చేయడంలో 50శాతం సోషల్ మీడియా పాత్ర ఉంది. సోషల్‌మీడియాలో ప్రస్తుతం

| | |
|---|---|
| ఫేస్‌బుక్ | 66 శాతం, |
| ట్విట్టర్ | 30 శాతం, |
| లింక్డ్ ఇన్ | 28 శాతం, |
| గూగుల్ ప్లస్ | 23 శాతం, |
| యూట్యూబ్ | 21 శాతం, |

బ్లాగ్ రైటింగ్ ద్వారా 16 శాతం

పిన్‌ట్రెస్ట్ ద్వారా 15 శాతం మార్కెటింగ్ కొనసాగుతుంది.

**సోషల్‌మీడియా మార్కెటింగ్‌రంగంలో రాణించాలంటే...**

1. మల్టీమీడియా కంటెంట్‌ని ఉపయోగించుకొని, మనం చెప్పాలనుకున్న విషయాన్ని, పోస్ట్ చేయడానికి ఉపయోగించగల నైపుణ్యం (స్కిల్స్) ఉండాలి.

2. వివిధ సోషల్‌మీడియా ప్లాట్‌ఫాం నందు పోస్ట్ చేయడానికి ఒకే యాడ్ అయినా సరే, కొత్తరకంగా ప్రజెంట్ చేయడానికి సిద్ధంగా ఉండాలి. ఎందుకంటే ప్రస్తుతం ప్రతీ ఒక్కరూ వివిధ సోషల్‌మీడియా యాప్స్ ఉపయోగించినప్పుడు ఒకే కంటెంట్‌లా ఉండకూడదు.

3. కంటెంట్‌ను రాసేటప్పుడు ఆకర్షించే విధంగా అద్భుతమైన కంటెంట్ వ్రాయగలగాలి.

4. మనం పోస్ట్ చేసిన, లేదా ఇతర బ్లాగుల్లో వివిధ రకాల అంశాలను గమనించండి. రీడింగ్ తక్కువగా ఉన్న పోస్ట్‌లను రీ రైట్ చేసి పోస్ట్ చేయండి.

5. లింక్డ్ ఇన్‌లో కంపెనీ ప్రొఫైల్ పేజీని క్రియేట్ చేయండి.

6.సోషల్ మీడియా పేజిల యందు మన ప్రొఫైల్ / బ్రాండ్ పేరు గుర్తించే విధంగా పూర్తి సమాచారాన్ని ఎటువంటి దాపరికం లేకుండా పూర్తిచేసి ఉండేలా చూసుకోండి.

7. సోషల్‌మీడియా యాప్స్‌నందు కమ్యూనిటీ, గ్రూప్స్‌ను సొంతంగా ఏర్పరుచుకోండి. ప్రతీ రోజూ అనుకూలమైన వాతావరణంలో, పోస్ట్ చేయండి.

8. ఫేస్‌బుక్ ఆఫర్స్‌ను ఉపయోగించుకొని, వినియోగదారులకు సమాచారాన్ని అందించడానికి వివిధ రకాల ఆఫర్ కూపన్స్, సైన్‌అప్ ప్రోమోకోడ్‌లను ఇవ్వడం ద్వారా మన ఆడియన్స్‌ను పెంచుకోడానికి మార్గాలు వెతుక్కోవాలి.

9. సోషల్ మీడియా ట్రిక్స్ మరియు టిప్స్ చాలా టెక్నికల్ వెబ్‌సైట్స్ నందు అందజేస్తారు. వాటిని ఉపయోగించుకోవడం ద్వారా మన పోస్ట్ టాప్‌లెవల్ ఎంగేజ్‌మెంట్, వ్యూస్‌ని పొందవచ్చు.

10. పోస్ట్ కింద వచ్చే కామెంట్స్‌కు, ఎంక్వయిరీ మెసేజ్‌లకు సత్వరంగా స్పందించండి. లేదా ఇన్‌స్టంట్ మెసేజ్ సెట్టింగ్స్ ద్వారా ఫ్రీక్వెంట్లీ ఆస్కింగ్ క్వెషన్స్, ఇన్‌స్టంట్ సమాధానాలు సెట్ చేయండి.

11. ఎప్పటికప్పుడు ప్రమోషనల్ అడ్వర్టయిజింగ్ మాత్రమే కాకుండా, ట్రెండింగ్ టాపిక్స్ ఆధారంగా, గూగుల్ ట్రెండ్ డేటాను బేస్ చేసుకొని, రీసెంట్ ఇష్యూస్ మీద మీదైన స్పందనలను పోస్ట్ చేయడమే కాకుండా , పోల్స్ మరియు సర్వేలను నిర్వహించండి.

12. షెడ్యూల్ పోస్ట్ ఆప్షన్ ద్వారా మీ కంటెంట్‌ను సరైన ట్రాఫిక్ రీచ్ ఉండే విధంగా రెగ్యులర్ పోస్ట్‌లను సెట్ చేసుకొని హెడ్యూల్ చేసుకోవాలి.

13. సోషల్ మీడియా అతి త్వరత్వరగా మార్పులు సంతరించుకొని ముందడుగు వేస్తుంది. దానికి అనుగుణంగా మన పోస్టింగ్ ఆప్షన్స్‌ను మార్చుకునే విధంగా నిరంతర అధ్యయనం చేయాలి.

**(రెండవ విభాగం కోసం అక్టోబర్ రెడ్డి జాగృతి సంచికలో చూడండి.** www.reddyjagruthi.org.in **చూడండి)**

# మోటివేషనల్ యూట్యూబ్ రెడ్డి బ్రదర్స్

**ఇక నుంచి ఎప్పుడైనా జీవితం గందర గోళంగా మారిందని అనిపించినా.. స్నేహితులతో, బంధువులతో పంచుకోలేని బాధలు ఏవైనా ఉన్నా.. ఏదైనా నిర్ణయం తీసుకోలేని సందిగ్ధంలో ఉన్నా, ఇలాంటి మోటివేషన్ వీడియోలు, పాడ్ కాస్టు, కథలు, కథనాలు చదవండి. మన స్నేహితులు, బంధువులు, సొంతవాళ్లు తీర్చలేని ఎన్నో సమస్యలను ఇలా ఇంటర్నెట్ లో ఉన్న బయటి వాళ్లు సులభంగా తీర్చగలుగుతారు. సమస్యను ఎదుర్కొనే ధైర్యాన్ని నింపుకున్నారంటే దాదాపుగా ఆ కష్టం తీరిపోయినట్లే కదా!**

కష్టకాలంలో జీవితంపై భరోసానిచ్చే మాటలు రియల్ లైఫ్ స్టోరీలతో స్ఫూర్తినిచ్చే వీడియోలు బతుకు పాఠాలతో పాపులర్ సందిగ్ధంలో ఉన్న యువతకు దిశానిర్దేశం చాగంటి సోమయాజులు, సద్గురు చినజీయర్ స్వామి, స్వామి ముకుందానంద.. ఇలాంటి ఆధ్యాత్మిక మోటివేటర్ల వీడియోలు చాలానే ఉంటాయి. కానీ వీళ్లు చెప్పే బోధనలు నేటి తరానికి ఎక్కువ. పైగా వింటూనే నిద్రపో తారు.

ఈ తరానికి పురాణాలో ఉదాహరణల కంటే, నిజజీవిత ఉదాహరణల మీదే ఆసక్తి ఎక్కువ. ఈ లాజికను పట్టుకుని కొన్ని యూట్యూబ్ చానళ్లు పాపులర్ అవు తున్నాయి కూడా. నిజజీవిత ఉదాహరణ లతో కష్టాలను ఎలా జయించాలని చెబు తుండటమే కాకుండా జీవితాన్ని ఆనందమయంగా మార్చుకోవడానికి దారులు పరుస్తున్నాయి.




రెడ్డి బ్రదర్స్ గురించి తెలియని యువత ఉండరనడం అతిశయోక్తి కాదే మో.. 'తెలుగు స్టోరీస్ క్రియేట్ యూ' చానల్ ద్వారా కృష్ణ చైతన్య రెడ్డి, వంశీ కృష్ణా రెడ్డి' చానల్ ద్వారా వంశీ కృష్ణా రెడ్డి ఎన్నో జతుకు పాఠాలను యువతకు నేర్పి స్తున్నారు. వాళ్ల వీడియోలు ఎంత పాపుల అంటే ఇప్పుడు ఉద్యోగం లేక కొట్టుమి ట్టాడుతున్న ఎంతోమంది యువతకు జీవితం మీద ఒక కారిటీ పొందేందుకు మోటివేట్ చేశాయి. ముఖ్యంగా లాడౌన్ సమయాల్లో ఏం చేయకుండా ఖాళీగా ఉన్న యువతకు కొత్త మార్గాలు అన్వేషించి, నిలదొక్కుకోగలమనే భరోసాను ఇచ్చాయి. వీళ్లు ఇంత సక్సెస్ అవడానికి కారణం కూడా యువతే... ఇనిస్టిట్యూట్ లలో ఆప్టి ట్యూట్ టీచర్లుగా పనిచేస్తున్నపుడు విద్యా ర్థులు వీరి వద్దకు వచ్చి వారి సమస్యలను చెప్పుకునేవారు.

వారిలో ధైర్యాన్ని నింపేందుకు చెప్పిన మాటలనే ఇప్పుడు వీడియోలుగా పెడుతున్నారు. ఒక పిట్ట కథ సహాయంతో..చెప్పేది సూటిగా, అన్నదమ్ములు. స్నేహితులు మాట్లాడుకు న్నట్లుగా చెప్పడం వల్ల వీరి మాటలు విపరీతంగా ప్రభావితం చేస్తున్నాయి.

వీరి యూట్యూబ్ వీడియోలు కూడా పెద్ద హంగులు లేకుండా, నేరుగా మైక్ లో మంచి మాటలను ఉదాహరణలతో సహా చెబుతూ, తెలియకుండానే చూస్తున్న వారిలో ధైర్యాన్ని నూరిపోస్తాయి. ఇంకా చెప్పాలంటే వీళు చేసిన కొన్ని వీడియోలు చూస్తుంటే ఇప్పటికిప్పుడు వెళ్లి ప్రపంచంలో ఏదో ఒకటి సాధించాల న్నంత ఫీలింగ్

కలుగుతుంది. ఇవి కాకుండా 'వాయిస్ ఆఫ్ తెలుగు అనే మరో యూట్యూబ్ చానల్ ఉండి, అందులో మోటివేషన్ వీడియోలు ఉంటాయి. అయితే నేరుగా కాకుండా ఇప్పటికే జీవితంలో విజయాలు సాధించిన గొప్ప వ్యక్తుల జీవితాల్లోని కొన్ని సంఘటనల ఆధారంగా స్ఫూర్తిని కలిగించేలా ఉంటాయి. బ్యాక్ గ్రౌండ్ వాయిస్ తో చెప్పాలనుకు న్నదాన్ని మనసుకు హత్తుకునేలా చెప్పడం ఈ వీడియోల ప్రత్యేకత..దీంతో పాటుగా "జోష్ టాక్స్' అనే చానల్ కూడా చాలా మోటివేషన్ ఇస్తుంది. ఇందులో చెప్పేవారు ఎవరూ ఉండరు. కష్టాలను అధిగమించి, నిలదొక్కుకున్న వారు...తమ అనుభవాలను జోష్ టాక్స్ ద్వారా పంచుకుంటారు. సాధించినవారే తమ ప్రయాణాన్ని చెబుతుంటే చూసేవారికి అంతకంటే ఎక్కువ మోటివేషన్ కన్నా ఎక్కువ ఇంకేం ఉంటుంది?

## మన వేమన శతకం - భావితరాలకు నేర్పిద్దాం

**అల్పజాతి వాని కధికార మిచ్చిన**
**దొడ్డవారి నెల్ల దోలి తిరుగు**
**జెప్పు దినెడి కుక్క చెఱకు తీపెఱుగునా**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం:** అల్పబుద్ధి వానికి అధికారము కట్టబెట్టినచో మంచివారిని వెళ్ళగొట్టును, మరియు అవమానములు పెట్టగలడు. ఏలనగా చెప్పులు తిను కుక్క చెఱకు తీపి యేమి తెలియును. అట్లే మంచి గుణములు వానికి ఉండవని భావము.

**కులములో నొకండు గుణవంతుడుండిన**
**కులము నెలయువాని గుణముచేత**
**వెలయు వనములోన మలయజం బున్నట్లు**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం:** ఓ వేమనా! అడవిలో ఒక మంచి గంధపు చెట్టున్నను ఆ అడివి అంతటినీ తన సుగంధము వ్యాపింపజేయును. అట్లే వంశములో ఒక్కడు ఉత్తముడు ఉన్ననూ వాని గుణముల చేత ఆ వంశమంతయు మంచిపేరు పొందును.

**పందిపిల్ల లీను పదియు నైదింటిని**
**కుంజరంబు లీను కొదమ నొకటి**
**యుత్తమ పురుషుండు యొక్కడు చాలడా?**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం:** పంది ఒక్కసారే పదునైదు పిల్లలను కనును. కాని గొప్పదైన ఏనుగు ఒక పిల్లనే కనును. కాబట్టి పెక్కు సంతానమున కంటే గుణవంతుడగు ఒకడు మేలు అని అర్థము.

**ఎద్దుకైనగాని యేడాది తెల్పిన**
**మాట దెలిసి నడచు మర్మమెఱిగి**
**మొప్పె తెలియలేడు ముప్పదేండ్లకునైన**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం:** బండి లాగే ఎద్దుకైననూ ఒక సంవత్సరం తర్ఫీదు ఇస్తే మాటలు గ్రహించి నడుచుకొనును. మూఢుడికి మాత్రం ముప్పై ఏండ్లకైనా బుద్ధి నేర్వలేడు. మూఢత్వమును మార్చుకోలేడు సుమా!

**https://reddyjagruthi.org.in/mana-vemana/** వెబ్‌సైట్‌లో మన వేమన విభాగంలో చూడండి.

## రామ జన్మస్థలంలో 2021 సరికొత్త రికార్డ్

# 12 లక్షల దీపాల వెలుగుతో దీపావళి దీపోత్సవం

రామ జన్మస్థలం అయోధ్యలో అద్భుత దృశ్యం సాక్షాత్కరించింది. ఆ అపురూపమైన దృశ్యాన్ని చూసి కోట్లాదిమంది భక్తులు పరవశించిపోయారు. రామ జన్మస్థలం అయోధ్యలో అద్భుత దృశ్యం సాక్షాత్కరించింది.

ఆ అపురూపమైన దృశ్యాన్ని చూసి కోట్లాదిమంది భక్తులు పరవశించిపోయారు. అంతేకాదు.. మునుపెన్నడూ లేనివిధంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ఏకంగా గిన్నిస్ రికార్డులో చోటు దక్కించుకుంది. అయోధ్య నగరి లక్షల దివ్వెలతో వెలిగిపోయింది. సరయు నది తీరం లక్షల దీపాల వెలుగులో మరింత అందంగా దర్శనమిచ్చింది. ఒకటి కాదు రెండు కాదు అక్షరాల 12 లక్షల దీపాల వెలుగులో అయోధ్య ఆధ్యాత్మికతను సంతరించుకుంది.

దీపావళి పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసిన దీపోత్సవం ఏకంగా గిన్నిస్ రికార్డుల్లోకి ఎక్కింది. 12 లక్షల దీపాలు వెలిగించడంతో అయోధ్యలో కొత్త రికార్డ్ నమోదైంది. 12 లక్షల దీపాలతో పాటు అయోధ్యలో ఏర్పాటు చేసిన లేజర్‌షో కూడా భక్తులను అమితంగా ఆకట్టుకుంది. స్థానికులతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి అయోధ్యకు వచ్చిన భక్తులు కూడా ఈ అద్భుత దృశ్యాన్ని చూసి పరవశించి పోయారు.

దీపావళి సందర్భంగా అయోధ్య నగరిని కూడా అందంగా అలంకరించారు అక్కడి అధికారులు. శ్రీరాముడు, సీత, లక్ష్మణుడు లంక నుంచి అయోధ్య చేరుకున్న దృశ్యాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారు. పుష్పకవిమానంలో అయోధ్యకు శ్రీరాముడు, సీత, లక్ష్మణుడు రావడం.. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ స్వాగతం పలికే సన్నివేశం అందరిని విపరీతంగా ఆకట్టుకుంది. దీపావళి సందర్భంగా అయోధ్యలో ప్రతిఏటా దీపోత్సవం నిర్వహిస్తారు. అయితే ఈసారి 12 లక్షల దీపాలు వెలిగించడంతో ఈ కార్యక్రమం గిన్నిస్ రికార్డ్‌లోకి ఎక్కింది.

కాగా, దీపావళి సంబరాలు అయోధ్యలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. పలువురు కేంద్రమంత్రులు, యూపీ సీఎం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కూడా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అయోధ్యలో ప్రతి ఏటా ఘనంగా దీపోత్సవ్‌ను నిర్వహిస్తున్న సీఎం యోగిని అభినందించారు కిషన్‌రెడ్డి.



(8వ,పేజీ తరువాత...)
బంధుత్వం ఏర్పడింది. ఈ బంధుత్వాన్ని ఆసరాగా తీసుకొని రాజకీయాల్లోకి నేరుగా అరంగేట్రం చేసే అవకాశం ఉన్నా ఆయన ఎప్పుడూ ఆ దిశగా ఆలోచించలేదు.

## ప్రజల మనిషి-ఫైర్ బ్రాండ్..

రేవంత్ ప్రజలకు మరింత సేవ చేయాలంటే అధికారం కావాలని, దాని కోసం రాజకీయాల్లోకి రావాలని నిర్ణయించుకున్నారు. అదే సమయంలో తనపై ఎవరి ముద్రా పడకుండా చూసుకోవాలని తన స్వశక్తితోనే రాజకీయాల్లోకి చేరి తన సత్తా చాటుకోవాలని నిర్ణయిం చుకున్నారు. అయితే ఒకేసారి పెద్ద పదవుల కోసం ఆశపడకుండా అంచెలంచెలుగా ఎదగాలనే లక్ష్యంతో తొలుత మహబూబ్‌నగర్ జిల్లాలోని మిడ్జిల్ అనే మండలానికి జడ్పీటీసీ సభ్యుడిగా తన రాజకీయ ప్రస్థానానికి శ్రీకారం చుట్టారు.

రాజకీయపరంగా అత్యంత ప్రభావితమైన ఈ మండలంలో యువకుడైన రేవంత్ స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించడమే అప్పట్లో సంచలనం కలిగించింది. ఈ విధంగా రేవంత్ రాజకీయ ప్రస్థానం 2006లో సాదాసీదాగా మొదలైంది. అప్పట్లో ఎవరూ కూడా ఆయన మండల స్థాయి నుంచి రాష్ట్రస్థాయి నేతగా ఎదుగుతారని కూడా ఊహించలేదు. ఎవరి ఊహలకు అందని రీతిలో ఆయన రాజకీయాల్లో ఎదగడం మొదలు పెట్టారు. జడ్పీటీసీ మెంబర్‌గా ఎన్నికైన తర్వాత ఆ పదవిలో ఐదేళ్లు కొనసాగే అవకాశం ఉన్నా అందుకోసం ఆయన కాచుకొని కూర్చోలేదు.

మండల స్థాయి నుంచి ఆపై స్థాయికి ఎదగడానికి ఉన్న అవకాశాలను అన్వేషిస్తూ ఏడాది తిరక్కుండానే 2007లో మహబూబ్‌నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన ఎన్నికలలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలోకి దిగారు. అప్పట్లో ఉన్న పార్టీల బలాబలాల ప్రకారం అయితే ఈ ఎన్నికలలో అప్పట్లో అధికారపక్షంగా ఉన్న కాంగ్రెస్ అభ్యర్థో లేకపోతే విపక్షమైన తెలుగుదేశం అభ్యర్థి మాత్రమే గెలవాలి. ఈ రెండు పార్టీల అభ్యర్థులు ఎవరికెంత మెజారిటీ వస్తుందన్న లెక్కలు చూసుకుంటుండగానే రాజకీయ పరిశీలకుల అంచనాలను తలకిందులు చేస్తూ రేవంత్ ఎమ్మెల్సీగా భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఈ ఎన్నికలతో ఆయన రాజకీయ చతురత ఏమిటో అందరికీ అర్థమైయింది. అప్పటిదాకా రాజకీయాల్లో



ఆయన్ను ఒక సాధారణమైన నేతగానే భావించిన వారికి ఆయన విశ్వరూపం కనిపించింది. ఎమ్మెల్సీగా గెలిచేదాకా ఏ రాజకీయ పార్టీతోనూ సంబంధం లేకుండా ఇండిపెండెంట్‌గానే ఉన్న రేవంత్‌రెడ్డి రాష్ట్రస్థాయికి ఎదగాలంటే ఒక రాజకీయపార్టీ వేదిక కూడా కావాలని నిర్ణయించుకున్నారు. అందుకని తన భావజాలానికి దగ్గరగా ఉండే ప్రతిపక్ష పార్టీ తెలుగుదేశంలోకి చేరారు.

ఎమ్మెల్సీగా కొనసాగుతున్న తరుణంలో అప్పటి ప్రభుత్వానికి సంబంధించిన ఎన్నో అవకతవకలు, అక్రమాలపై ఆధారాలను సంపాదించి వాటిని మండలిలో బయటపెట్టి అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించారు. పలు సమస్యలపై గళమెత్తి అధికార పార్టీని హడలెత్తించారు.

దీంతో ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ రేవంత్ పేరు వినిపించడం మొదలైంది. ఈవిధంగా ఎమ్మెల్సీగా తాను రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న తరుణంలోనే 2009లో రాబోతున్న సాధారణ ఎన్నికలలో ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో తన సత్తా చాటుకోవాలని నిర్ణయించుకున్నారు. ఆ ఎన్నికలలో రేవంత్ కోరుకొని ఉంటే తన సొంత నియోజకవర్గమైన కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం టిక్కెట్టు దక్కి ఉండేది. తన బంధువర్గమంతా ఆ ఎన్నికల్లో ఆయనకు వెన్నుదన్నుగా నిలిచి ఉండేది. కానీ నియోజకవర్గాన్ని కోరుకోవడంలోనూ రేవంత్ తన విలక్షణశైలిని చాటుకున్నారు.

సాధారణ నాయకులు ఎవరూ కన్నెత్తి చూడటానికే భయపడే కోడంగల్ నియోజకవర్గాన్ని ఆయన ఎంచుకున్నారు. అప్పటికి కోడంగల్‌ను ఒక 'దొర' ఏలుతున్నాడు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 6సార్లు అతనే అక్కడ ఎమ్మెల్యేగా ఉన్నాడు.

గడీ నుంచి పాలన సాగించే ఆ దొర ముందు ఎంతటి అధికారి అయినా కూర్చోవడానికి వీల్లేదు. అతనికి ఎదురు తిరిగిన వారెవరూ ఆ నియోజకవర్గంలోనే ఉండటానికి కూడా వీల్లేదు. అయితే బెదిరిస్తారు, కాదంటే చంపేస్తారు.. అక్కడ వాళ్లు చెప్పిందే వేదం, దొర చేసిందే శాసనం.. అలాంటి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి ఉన్న ఏకైక నేత మరణించగా అక్కడి పార్టీ నేతలు, కార్యకర్తలు తమను ఆదుకోవడానికి ఎవరొస్తారా అని ఎదురుచూస్తున్న తరుణంలో రేవంత్ తమ పార్టీకి సవాల్ విసురుతున్న ఆ నియోజకవర్గాన్ని ఎంచుకున్నారు. అప్పట్లో ఆయనను బెదిరించారు, భయపెట్టారు, ఆఖరి ప్రయత్నంగా భౌతికదాడికి కూడా పాల్పడ్డారు. అయినా ఆయన బెదరలేదు, ఆయన ఆత్మవిశ్వాసం చెక్కుచెదరలేదు.

కోడంగల్ ప్రజలు కూడా దొర బారి నుంచి తమను కాపాడటానికి వచ్చిన రేవంత్‌రెడ్డికే పట్టం కట్టారు. ఈ విధంగా రేవంత్ 2009 నాటికి ఎమ్మెల్యేగా ఎదిగారు.

తాను రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదుగుతున్నా తన నియోజకవర్గమైన కోడంగల్ ప్రజల బాధలు, కష్టాల్లోనూ రేవంత్ తోడునీడగా ఉన్న కారణంగానే 2014లో జరిగిన ఎన్నికల్లోనూ రెండవసారి ఎమ్మెల్యేగా అదే నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. ఒకవైపు కోడంగల్ ఎమ్మెల్యేగా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూనే మరోవైపు

**(తరువాత భాగం 38వ పేజీ )**

# సాహిత్య వనంలో విరబూసిన వేమన పద్యరత్నాలు

వేమన పద్యాలు తెలుగు సాహిత్యవనంలో విరబూసిన రత్నాలహారాలు. వేమనయోగి పండిత లోకానికే పరిమితమైన 'వేదాంతము' ను అతి సామాన్య మానవునికి కూడా అందుబాటులో వుండేటట్లు స్వచ్ఛమైన అచ్చమైన తేనెలాంటి తేట తెలుగు పద్యాలలో వివరించిన మహానుభావుడు వేమన. తన భావాలను సూటిగాను, స్పష్టముగానురీ తన పద్యాల ద్వారా మృదుమధురమైన భాషలో విప్పి చెప్పినాడు.

ఈ స్పష్టత ప్రాపంచిక విషయాలందు మరీ ఎక్కువ. కాని వేదాంత విషయం జటిలమైనది. కనుకనే ఈ జటిలత్వము వేమనయోగి చెప్పిన వేదాంత విషయ సంబంధమైన కందాది పద్యాలలో కూడా కనిపించుచున్నది. కొన్ని పద్యాలు ప్రపంచ విషయాలకు సంబంధించినట్టు కనిపించుచు న్నప్పటికినీ, అవి వేదాంత విషయాలను ప్రకటపరచుచున్నట్టు సూక్ష్మదృష్టి కలవారికి తెలియబడును.

ప్రతి పద్యానికి ఆనాటి చారిత్రక, నైసర్గిక, సాంఘిక నైతిక, ఆర్థిక, రాజకీయ, మత వ్యవస్థలతో సంబంధం ముడిపడివుంది. అందువల్లనే ఒకే పద్యం అనేక కోణాలలో అనేక అర్థాలను ఇవ్వగలుగుతుంది. ఇందులకు ఈ క్రింది వేమన పద్యమే నిదర్శనము.

**యువిధము లమర వేమన పద్యంబు**
**లర్థ మిచ్చు వాని నరసి చూడ**
**చూడ జూడ గలుగు చోద్యమౌ జ్ఞానంబు**
**విశ్వదాభిరామ వినుర వేమ**

వేమన మొదట అన్ని రకాల సాధనలు, యోగాలు చేసి నిజం తెలియలేక చివరకు అంభికా శివయోగి' అను గురువును చేరుకొని సేవించి, ఆతని నుండి ' అచల పరిపూర్ణ రాజయోగము' ను సంపూర్ణముగా గ్రహించినాడు.

గురువ్యాజ్ఞ ప్రకారం తాను తెలిసికొన్న యోగాన్ని ప్రజలందరకు తెలియజేయుటకు మేమన ఉద్యుక్తుడయ్యాడు. అందుకు సాధనంగా వేమన పద్యాన్ని ఎన్నుకున్నాడు. కనుక వేమన మొదట వేదాంతి. తదుపరి కవి. కనుక ఎవరైతే వేమన యొక్క సంపూర్ల వేదాంత వైఖరిని తెలిసికోగలరో, వారే వేమనయోగి పద్యాలకు సరియైన వ్యాఖ్యానాన్ని అందించగలరు ప్రతి పద్యానికి శబ్ద, శబ్దార్థ, లక్ష్య, లక్ష్యాలు వుంటాయి.

సంపూర్ణమైన విషయాన్ని తెలుసుకో గోరువాడు మొదట శబ్దమును విని, తర్వాత దాని అర?మును గ్రహించి, ఆ తర్వాత లక్ష్యమును తెలిసికొని, అటు తర్వాత లక్ష్యార్థమును



సాధించవలెను. ఈ గమనమును సులభతరము చేయుటకు వేమన ప్రతీ పద్యంలో ఏదో ఒక ఉపమానాన్ని చాలా అందముగా ఉపయోగించాడు.

**(తరువాత భాగం 48వ పేజీ )**

మర్మమెఱుగ లేక మతములు కల్పించి
యుర్విజనులు దుఃఖ మొందుచుంద్రు
గాజుటింటి కుక్క కళవళపడురీతి
విశ్వదాభిరామ! వినుర వేమ!

**తాత్పర్యం:** అద్దాల గదిలో ఉన్న కుక్క దర్పణంలో తన ప్రతిబింబాన్ని చూచి కలతపడి ఏ విధంగా బాధపడుతుందో, అలాగే మూఢ జనులు ఆత్మతత్వం తెలుసుకోలేక, విభిన్న మతాలను కల్పించి, మతమౌఢ్యంలో చిక్కుకుని, ఒకరినొకరు ద్వేషించుకొనుచూ, దుఃఖంతో కాలం గడుపుతున్నారు. నిజానికి పరబ్రహ్మం ఒక్కటే అని గుర్తించలేని అజ్ఞాన స్థితిలో ఉన్నారు.

# మన వేమన పద్యాలు : భవిష్యత్తు తరాలకు అందిద్దాం



ముష్టి వేపచెట్టు మొదలుగా బ్రజలకు
పరగ మూలికలకు పనికివచ్చు.
నిర్దయుండు ఖలుడు నీచుడెందులకగు?
విశ్వదాభిరామ! వినుర వేమ!

తాత్పర్యం:

విశ్వవృక్షమైన ముష్టి, అమిత చేదుగా ఉండే వేపాకు కూడా ఔషధ రూపంగానైనా లోకానికి ఉపయోగపడతాయి. దుర్మార్గుడు సంఘానికి ఏ విధంగానూ ఉపయోగపడడు, అంతేకాదు హాని కూడా చేస్తాడు.

నీళ్ళలోన మొసలి నిగిడి యేనుగు బట్టు
బైట కుక్క చేత భంగ పడును
స్థానబల్మిగాని తన బల్మిగాదయా
విశ్వదాభిరామ! వినుర వేమ!

తాత్పర్యం:

ఓ వేమనా! నీళ్ళలో ఉన్న మొసలి చిన్నదైననూ ఏనుగును కూడా నీటిలోకి లాగి చంపగలదు. కానీ ఆ మొసలి తన స్థానమైన నీటి నుంచి బయటకి వచ్చినపుడు కుక్క చేత కూడా ఓడింపబడును. మొసలికి ఆ బలము స్థానము వలన వచ్చినదే కాని తన స్వంత బలము కాదు.

వంపుకఱ్ఱగాచి వంపు తీర్చగవచ్చు
కొండలన్ని పిండిగొట్టవచ్చు
కఠినచిత్తు మనసు కరిగింపగా రాదు.
విశ్వదాభిరామ! వినుర వేమ!

తాత్పర్యం:

వంకర కఱ్ఱను మంటలో వేడి చేసి తిన్నగా చేయవచ్చు, కొండలను పిండి చేయవచ్చు. కఠిన చిత్తుని దయావంతునిగా మార్చలేం.

# మద్రాసు మొదటి ముఖ్యమంత్రి బహద్దూర్ అగరం సుబ్బరాయలు రెడ్డి

పాత దక్షిణ ఆర్కాడు జిల్లా కడలూరు తాలూకాలోని మారుమూల పల్లె మలయ పెరుమాళ అగరం గ్రామంలో జన్మించాడు సుబ్బరాయలురెడ్డి. తండ్రి రామరెడ్డి, తల్లి కామాక్షి అమ్మ భార్యలు అలివేలమ్మ సుభద్ర. తండ్రించరెడ్డి గ్రామ మణిగాం. అచ్చమైన తెలుగు కుటుంబం. నెల్లూరు ప్రాంతం నుండి వా కుటుంబం తమిళనాడుకు వలస వెళ్ళింది. ఈయన మద్రాసు రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి అయాడుతో తెలుగు వారంతా, రెడ్డివారంతా గర్వపడాల్సిందే.



ఈయనది మధ్యతరగతి వ్యవసాయ కుంబం. కడలూరులో ప్రాథమిక విద్యాభ్యానం జరిగింది. 1875లో మద్రాసు విశ్వవిద్యాలయు నుండి పట్టభద్రుడైనాడు. బి.ఎల్. డిగ్రీ కూడ చదివి 1882లో కడలూరులో న్యాయవాద వృత్తి చేపట్టి అనతికాలంలో అగ్రశ్రేణి న్యాయవాదై ప్రజాసంబంధాలను పెంచుకొని ఆదాయాలను అభివృద్ధి కార్యక్రమాలకు వెచ్చిస్తూ ప్రజాభిమానాన్ని పొందాడు.

బాల్యంలోనే అలివేలమ్మతో వివాహం జరిగింది. కాని నంసారం సాగలేదు. సుభద్ర అనే అమ్మాయిని ప్రేమించి పెండ్లి చేసుకున్నాడు. కాని కుటుంబం ఒప్పుకోలేదు. బహిష్కరించారు. వృత్తిలో సంపాదించిన ధనంతో సెయింట్ డేవిడ్ ప్రదేశంలో సొంత భవనం నిర్మించుకొని జీవించాడు.

సేవానిరతితో నమాజసేవలో మునిగి తేలుతున్న సుబ్బరాయలకిడికి కడలూరు ప్రజలు హైకొట్టారు. కడలూరు నగరనభ ఎన్నికలలో తిరుగులేని విజయం పొంది 1905లో కదలూరు నగరనభకు ఛైర్మన్ అయినాడు. ఆ వదవిలో 15 నంవత్సరాలు వనిచేశాడు. కదలూరు అభివృద్ధికి విశేషకృషి చేశాడు. అప్పటికి మద్రాసు రాష్ట్రం లేదు. కడలూరులో వైద్యశాల, పాఠశాల, రోడ్లు తదితర అభివృద్ధి వనులు చేశాడు. నిజాయితీగా, నిక్కచ్చిగా పనిచేశాడు. ఆ సమయంలో ఒక న్యాయమూర్తి మునిసిపాలిటీకి చెల్లించవలసిన వన్ను చెల్లించనందున న్యాయమూర్తి అనికూడ చూడకుండా న్యాయమూర్తి వాహనాన్ని ఇవు చేయించాడు.

కడలూరులో రెడ్డి విద్యార్థి నిలయు, వృద్ధుల శరణాలయు త్రాగునీరు, మునినివల్ కార్యాలయుం, మునిసివల్ హైస్కూలు, మార్కెట్, ఆటస్థలం మొదలైనవి సుబ్బరాయల రెడ్డి కృషే. ఇవి ఆయన సేవాతత్పరతకు నిదర్శనాలు. 1911 నం౹ఎలో బ్రిటీషు ప్రభుత్వం, తాలూ బోర్డులను ఏర్పాటు చేసి కడలూరు తాలూకా బోర్డుకు తొలి అధ్యక్షునిగా సుబ్బరాయణరెడ్డిని నియమించింది.

1917 నం౹11లో జిల్లా బోర్డు చ్చాయి. అధికారేతరులను అధ్యక్షులుగా నియమించాలని బ్రిటీషు ప్రభుత్వం నిర్ణయించి దక్షిన ఆరాట్ జిల్లా బోర్డు తొలి అధ్యక్షునిగా సుబ్బరాయల రెడ్డిని నియమించింది.

సుబ్బరాయలురెడ్డి న్వగాములోని 30 ఎకరాల ఆస్తిని నమాజసేవకు, పేదప్రజల ఉపయోగం కొరకు రానియిచ్చిన దానశీలి. సుబ్బరాయలరెడ్డి రాజ్యాంగ నిర్మాణ శాసనసభకు ఎన్నికై రాజ్యాంగ నిర్మాణ విషయాల్లో చురుకుగా పాల్గొన్నారు. రాజ్యాంగం

నిర్మించబడింది.

1919లో బ్రిటీష్ ప్రభుత్వం మాంటెగు – ఛేమ్స్ వర్డ్ సంస్కరణలు వచ్చాయి. దీని ప్రకారం ద్వంద్వ ప్రభుత్వ విధానం అమలులోకి వచ్చింది. ఆ సమయంలో ముద్రాసు రాష్ట్రంలో బాగా ఉన్నత చదువులు చదువుకున్నవారు బ్రాహ్మణ వ్యతిరేక సంఘాన్ని నడిపారు. బ్రాహ్మణేతరులకు అన్ని హక్కులు కావాలని వారి డిమాండ్.

ఆ వర్గమే జస్టిన్ పార్టీగా మారింది. బ్రిటీషు వారి కనుసన్నల్లో కొచ్చింది. జస్టిస్ పార్టీని బ్రిటీషువారు గుర్తించారు. ద్వంద్వ వరిపాలనా విధానాన్ని మాంటెగు–ఛేమ్స్ వర్డ్ర నిర్ధారణ చేసినందున బ్రిటీషు ప్రభుత్వం ఆ విధానాన్ని అంగీకరించి 1920లో మద్రాసు శాసనసభకు ఎన్నికలు జరిపారు.

శాసనసభకు ఎన్నికలు జరిగిన 98 స్థానాలలో అధిక భాగం జస్టిస్ పార్టీ గెల్చుకోగా అప్పటి గవర్నర్ విల్లింగ్టన్ మరియు జస్టిన్ పార్టీ ముఖ్యుడైన త్యాగరాజసెట్టి గారలు ఆలోచించి సుబ్బరాయలురెడ్డిని మద్రాసు (ప్రధాన) ముఖ్యమంత్రిగా ప్రభుత్వం ఏర్పాటు చేయమని ఆహ్వానించారు. అలా 17–12–1920 తేదీన సుబ్బరాయలు రెడ్డి మద్రాను మొట్టమొదటి ప్రీమియర్ గా (ముఖ్యమంత్రిగా) వదవిని స్వీకరించారు.

ఈయన మంత్రివర్గంలో పానగల్ రాజా, కె.వి. రెబ్బాలను సహాయమంత్రులుగా నియమించుకున్నారు. కాని అనారోగ్యం వలన 11–7–1921 తేదీన రాజీనామాచేశాడు. దురదృష్టవశాత్తు 25–11–1921న మద్రాను ఆనుపత్రిలో స్వర్గస్థుడైనాడు. ఆయన జ్ఞాపకార్థం తెలుగువారు కడలూరు నగరం నడిబొడ్డులో ఆయన పేరు మీద కళ్యాణ మండపాన్ని నిర్మించారు. ఆయన జీవితకాలంలో కడలూరు మునినపల్ ఛైర్మన్ గా చేసిన సేవలకు గుర్తింపుగా "రావుబహదూల్" బిరుదునిచ్చి గౌరవించింది ప్రభుత్వం.

జిల్లా బోర్డు అధ్యక్షునిగా నమర్థవంతంగా చేసిన సేవలకు "దివాన్ బహదూర్' బిరుదునిచ్చి గౌరవించింది. ముఖ్యమంత్రిగా అందించిన సేవలకు "కైజర్ పొంది" బంగారు వతకాన్ని సుబ్బరాయలుద్ది కిచ్చి బ్రిటీషు ప్రభుత్వం గౌరవించింది.

1918లో కొందరు రెడ్డి ప్రముఖులు "దక్షిణదేశ రెడ్డి నంఘం" ప్రారంభించి సుబ్బరాయులురెడ్డిని అధ్యక్షులుగా ఎన్నుకున్నారు.

ఆయన మరణానంతరం తన స్థిరాస్తిలో కొంతభాగం కడలూరు రెడ్డి విద్యార్మల నహాయార్థానికి వినియోగించాలని సుబ్బరాయలరెడ్డి తన వీలునామాలో రాశారు. ఇంతటి ఘనచరిత్రగల రెడ్డి రెడ్డిజాతికే తలమానికం. ❉



**నిండు నదులు పాఱు నిల్చి గంభీరమై**
**వెఱ్ఱివాగు పాఱు వేగబొర్లి**
**అల్పుడాడునట్లు నధికుండు నాడునా?**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం:** ఓ వేమనా! గొప్ప నదులు నిదానంగానూ, గంభీరంగానూ ప్రవహించును. కానీ చిన్న వాగు, అతి వేగంగా గట్లుదాటి పొర్లి ప్రవహించును. అట్లే యోగ్యుడు నిదానంగా, గంభీరంగా మాట్లాడును. నీచుడు వాగుచూ ఉండును.

# తొలి మహిళా మంత్రిణి – నాయకురాలు నాగమ్మ

శ్రీనాధుడి పలనాటి చరిత్ర ప్రకారం నాగమ్మ తండ్రి పేరు జగ్గారెడ్డిగా తెలుస్తున్నది. 14 -15 శతాబ్దాల్లో జీవించిన శ్రీనాథుడు కంటే రెండు మూడు వందల సంవత్సరాలు ముందుగా జీవించింది నాగమ్మ. కాబట్టి ఆమె గురించిన శిథిల ఆనవాళ్లను శ్రీనాధుడు దర్శించే అవకాశం ఉన్నది. ఈ క్రమంలో ఊహలకు అవకాశం లేకుండా చరిత్ర రచింపబడుతుంది . అందుకే నాగమ్మ గురించి ఎవ్వరు ఎన్ని రచనలు చేసినా, వారందరు కూడా శ్రీనాధుడి పలనాటి చరిత్రను తిరగేసినవారే !




నాగమ్మ కరీంనగర్ జిల్లా గుచ్చి మండలం, ఆరవెల్లి గ్రామానికి చెందిన రామిరెడ్డి కుమార్తె, పెంపుడు కుమార్తె అని కొందరు చరిత్రకారులన్నారు. జగ్గారెడ్డి కుమార్తె అని ఒకచోట తెలుపబడింది. మేన మామ మేకటేశునంగారెడ్డికి భార్య ఆరవెల్లి వారింటి కోడలు. జగ్గారెడ్డికి మేనకోడలు మరియు వేడుక పుత్రిక అంటారు. మేకపోతుల మూరెడ్డి మేనకోడలని కూడ కొందరి రచనలలో ఉన్నది. ఆమెది వంటరెడ్డి వంశం.

ఆరవెల్లి గ్రామ ప్రాంతంలో కరువులు, మశూచి వ్యాధులు ప్రబలుతుండగా రామిరెడ్డి వల్నాడులోని జట్టగా చూలపాడు చూనికి కుటుంబంతో సహా వలన వచ్చాడు.

పెండ్లి జరిగిన మూడు రోజులకే భర్తను కోల్పోయింది. పునర్వివాహం ఆలోచన చేయలేదు. ఒక చెరువు కోసం భూమినివ్వటానికి రాచిరెడ్డి నిరాకరించాడని, బ్రహ్మానాయుడు రావిరెడ్డిని పొందుగల అడవులలోకి లాక్కెళ్ళి చెట్టుకు ఉరితీని చంపాడని ఒక కథనం ప్రజల్లో వుంది. ఒక సామాన్య వనిత తన అసామాన్య ప్రతిభతో వల్నాడుకు చెరిగిపోని గుర్తింపు తెచ్చింది. రాజకీయ కోణంలో చూస్తే బ్రహ్మానాయుడు కన్న గొప్పదని చాణక్యుడు చెప్పిన రాజు లక్షణాలన్నీ ఈమెలో మూర్తీభవించినవని చరిత్ర కారులు చరిత్ర రాశారు. ఈమె నాయకురాలు, ప్రతి నాయకులు పాత్రలను విశిష్టంగా పోషించింది.

వేట ముగించి నల్లమల అడవుల నుండి తిరిగి వస్తున్న అనుగురాజుకు నాగమ్మ ఆతిథ్యమిచ్చి విందు చేసినందుకు మెచ్చి వాగ్దాన వరమీయగా ఏడువుడియల కాలం మంత్రివదవి వరం కోరింది. పొందింది. గురజాలలో అనుగురాజు అంతఃపురంతో స్నేహ సంబంధాలు అందివుచ్చుకుంది. అనుగురాజు మంత్రి దొడ్డనాయుని కుమారుడు బ్రహ్మానాయునికిది ఇష్టం లేదు. సాముగరిడీలు, గుర్రవు స్వారీ, కత్తియుద్ధం నేర్చింది నాగమ్మ 5 భాషలు నేర్చింది. శైవారాధకులు.

అనుగురాజు మరణానంతరం నలగామరాజు పాలనా నమయంలో అనుగురాజిచ్చిన వరం (వత్రం)తో, నలగామరాజు కొలువులో శాశ్వత

**( తరువాతి భాగం 46వ, పేజీలో )**

# రెడ్డిగారి కోట

- నల్లా సాయి రెడ్డి

ఒకనాటి వైభవం... కళ్ళముందు నీళ్ళలో మునిపోయినట్లు...తెరలు తెరలుగా చెదిరిపోతున్న నీటి అలల్లాగా...ఒక్కటొక్కటే కదులుతున్నాయి...గుమ్మానికి కట్టిన తోరణాలు... నిత్యకళ్యాణం పచ్చతోరణంలా వెలుగుతున్న శోభ...బిల్డింగ్‌కు ముందు వెన్ను విరచి రాజసంతో కూర్చొని ఉన్న సింహం విగ్రహం... మరింత అలంకారంగా ఉంది.

" అరే... ఏమి మాట్లాడుతున్నావ్ మామా...! "

ఏం చెప్పాలని అనుకుంటున్నావ్...నా వాటాకి వచ్చిన చెరువు పారకం మొత్తం మడులు పట్టిన తరువాత నీ పొలంలోకి గండి పెట్టడం న్యాయం అంటావా...? అడిగినం దుకు పారతో కొట్టడానికి వస్తావా...?

అరే...రంగా... ఆరోజు పారకం వాటా నాది.. నువ్వు వచ్చి నాకన్నా ముందే... నీళ్ళ పెట్టడానికి వస్తావా...? హా...గిదేం న్యాయం మరె...సరే...సరే రెడ్డి గారు వచ్చాక తెలుస్తది కదా మనం ఎందుకు గొడవ పడేది...

అరే..అందరు నిశ్శబ్ధంగా ఉండాలి... రెడ్డి గారి కోటలో పూజ జరుగుతుంది తెలియట్టే... మల్లయ్య బయటకు వచ్చి గదిరించినంత పని చేశాడు. మొత్తానికే నిశ్శబ్ధం అల్లుకుంది.

అంతా ఎప్పుడొచ్చారు... ఎంత సేపయింది... అరే..మామా అళ్ళుల్లు ఎంటో కూడబలుక్కొని వచ్చారు...? చిరునవ్వుతో పలకరించాడు రాఘవ రెడ్డిగారు. ఆ చిరునవ్వుతోనే వాళ్ళ మధ్య శత్రుత్వ భావం కరిగిపోయేంత చల్లగా...

రెడ్డి గారూ... నమస్కారమయ్యా... మేము పొలానికి చెరువు నీరు పారించడానికి వంతులు వేసుకున్నది మారు చెప్పినట్లే జరుగుతుందా..? ఈ కుర్రకుంక గాడు..వచ్చి నాకన్నా ముందు పొలం పారించడం ఏందయ్యా... అందుకే గండ్లు కొట్టిన... ఇప్పుడిప్పుడే చుంకి పోసుకుంటున్న పొలమయ్యా... నీళ్లు లేకపోతే.. తాలు పోతాదని నీళ్ల పారించానయ్యా...చేతులు కట్టుకొని చెప్పాడు రంగడు.




వ్యవసాయం అనేది మనకి సాయం చేసేది కాబట్టే దాన్ని వ్యవసాయం అంటారు. ఒకరికి ఒకరు మనం సాయంగా చేద్దాం... కుట్ర చేయడం, మోసగించడం తెలియకుండా... నలుగురికి పట్టెడన్నం పెట్టే మనిషి అన్నదాత రైతు మాత్రమే... కలిసి సమిష్టిగా చేసుకుందాం... గొడవలు ఎందుకు..? తిండి గింజలు మన ఇంట్లో నుండి తీసుకుపోదురుగానీ, గొడవలేం పడకండయ్యా...

ఎప్పటిలా వ్యవసాయం చేయాలి. ఒకరికొకరు అండగా నిలబడాలి. సరే మధ్యాహ్నం భోజనం సమయం అయింది.. లేవండయ్యా మన ఇంట్లో భోజనం తయారు చేశారు.. అందరం కలిసి తినేద్దాం.. రెడ్డి గారింట భోజనం కోసమైనా సరే గొడవపడి మద్యాహ్నం వేళకి పరిష్కారానికి పోవాలని అనుకుంటారనడంలో అతిశయోక్తి లేదు. ప్లేటు నిండా కాదు... మనసు నిండా భోజనం పెడతారు రెడ్డిగారు. తరతరాల నుండి మధ్యాహ్నం....

(తరువాత భాగం వచ్చే రెడ్డి జాగృతి సంచికలో...)

# ప్రజాకవి యోగివేమా రెడ్డికి అక్షరాల గుడి

ఆయన పద్యాలు చదువుకోని తెలుగు విద్యార్థి ఉండరు. అప్పట్లో చదువురాని వారికి కూడా అలవోకగా ఆయన పద్యాలు కంఠస్తం. ఎన్నో జీవనసత్యాలను పద్యాలుగా మనకందించిన యోగి "వేమన".

వందల ఏళ్ల నాడే అన్నిమతాల డాంబికాచారాలనూ, మూఢనమ్మకాలనూ కడిగిపారేసిన యోగులు కలకలాం పూజ్యనీయులే. అలాంటి యోగికి గుడికట్టి ఆరాధిస్తున్న ఊరి గురించి తెలుసుకుందాం.అనంతపురం జిల్లా గాండ్లపెంట మండలం కటారుపల్లి వాసులు 'వేమన గుడి' నిర్మించారు. 1789 ప్రాంతంలో ఆయన తమ ఊరిలోనే జీవ సమాధి అయ్యారన్నది అక్కడివారి విశ్వాసం. దీనిపై చాలా అభ్యంతరాలున్నప్పటికీ, ఆ ఊరిజనం మాత్రం వేమనకు గుడి కట్టి ఆరాధిస్తున్నారు ఇది యదార్థం.

వేమన తమ ఊరిలో జీవసమాధి పొందడం ఇక్కడి వారు గౌరవంగా భావిస్తుంటారు. అందుకే కటారుపల్లిలో దాదాపుగా ప్రతీ ఇంటిలో ఒక్కరికైనా వేమన పేరు పెట్టుకొని అభిమానాన్ని చాటుకుంటారు. ఆలయ ప్రాంగణంలోని భవన ప్రాకారాలపై 150కు పైగా వేమన పద్యాలు చెక్కారు. వాటిలో మనకు తెలియని చాలా పద్యాలూ ఉంటాయి.

ఇక్కడిలాగే కదిరికి 13కిలోమీటర్ల దూరంలో ఉన్న మండల కేంద్రం నల్లచెరువులో కూడా వేమనకు ఒక ఆలయం ఉంది. కటారుపల్లిలో సజీవ సమాధి అయిన తరువాత లేచి ఆయన ఇక్కడికి వెళ్లినట్లు నమ్మకం. అందుకే అక్కడ గుడి కట్టినట్టు చెబుతారు. బెంగుళూరుకు చెందిన నారాయణ రెడ్డి వేమన తత్త్వం, వేమన భావాలు ప్రజలకు దగ్గర చేయటానికి ఎంతో కృషి చేస్తున్నారు. అందులో భాగంగా బెంగళూరులో, అలాగే కటారుపల్లి గ్రామంలో కూడా 'యోగివేమన ఆశ్రమం' నిర్మించారు. దీనికి 'విశ్వవేమన కొండ' అని నామకరణం చేశారు. వేమన జీవిత చరిత్ర పుస్తకాలు, పద్యాల సీడీలను ఇక్కడి లైబ్రరీలో అందుబాటులో ఉంచారు.

వేమన గుడికి సమీపాన ఉన్న ప్రపంచ ప్రసిద్ధ తిమ్మమ్మ మర్రిమానును చూట్టానికి సందర్శకులు వస్తుంటారు. కదిరి శ్రీ లక్ష్మీనరసింహుని దర్శించుకోవడానికీ, పుట్టపర్తికీ వచ్చే భక్తులూ పర్యాటకులూ ఇక్కడికీ వస్తున్నారు. ఆ సంఖ్య క్రమంగా పెరుగుతుండటంతో రాష్ట్ర పర్యాటక శాఖ కూడా ఈ ఊరిపై దృష్టి సారించింది. 2కోట్ల రూపాయలతో కటారుపల్లిలో కాలేజీ, హోటల్, పార్క్ నిర్మాణాలు పూర్తి చేసింది.

ఈ ఆలయానికి నిత్యం అనంతపురం కర్నూలు, కడప, నెల్లూరు, గుంటూరు, ప్రకాశం, చిత్తూరు, కృష్ణా జిల్లాల నుంచే కాకుండా కర్ణాటక నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. ఆదివారం, మంగళవారం వీరి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. ప్రతీ యేడాది శ్రీరామనవమి సమయంలో మూడు రోజుల పాటు వేమన తిరునాళ్లు వైభవంగా సాగుతాయి. ❀

(31వ, పేజీలోని భాగం తరువాత )

కష్టాల కడలిలో ఉన్న తెలంగాణ తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కీలక బాధ్యతలను కూడా తన శైలిలో నిర్వర్తిస్తున్నారు.

2003లో టీఆర్ఎస్‌లో చేరి కల్వకుర్తిలో క్రియాశీలకంగా పనిచేశారు. 2004 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ నుంచి టికెట్ కోసం విశ్వప్రయత్నం చేసినా.. కాంగ్రెస్‌తో పొత్తు వల్ల పోటీ చేసే అవకాశం రాలేదు.



2006లో మిడ్జిల్ నుంచి జెడ్పీటీసీగా బరిలోకి దిగాలని భావించారు. కాంగ్రెస్ వ్యతిరేకంగా అఖిల పక్షం ఏర్పాటు చేసి.. టీడీపీ, టీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ, సీపీఎం మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా రంగంలోకి దిగి కాంగ్రెస్ అభ్యర్థి రబ్బానీపై విజయం సాధించారు. రెండేళ్ల తర్వాత జెడ్పీటీసీ పదవికి రాజీనామా చేసి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేశారు. స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించి ఆయన శాసనమండలిలోకి అడుగు పెట్టారు.

## కొడంగల్‌కు వెళ్లి..

ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత రేవంత్ 2008లో టీడీపీలో చేరారు. 2004లో కల్వకుర్తి టికెట్ ఆశించిన ఆయన మళ్లీ ఇటువైపు దృష్టి సారించకుండా కొడంగల్ వైపు వెళ్లారు. అక్కడ టీడీపీని బలోపేతం చేస్తూ 2009 ఎన్నికల్లో గురున్నాథ్‌రెడ్డిపై 6,989 ఓట్ల మెజార్టీతో సంచలన విజయం సాధించారు. ఆ తర్వాత 2014లో జరిగిన ఎన్నికల్లో 14,614 ఓట్లతో మెజార్టీతో కొడంగల్ నుంచి రెండోసారి విజయం సాధించారు.

2017లో 'హస్తం' గూటికి చేరారు. తక్కువ సమయంలోనే టీపీపీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితుల య్యారు. 2018 ఎన్నికల్లో కొడంగల్ లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి నుంచి విజయం సాధించారు.

## పార్టీ శ్రేణుల్లో ఆనందం...

రేవంత్‌రెడ్డికి పీసీసీ అధ్యక్షుడి పదవి రావడంతో ఉమ్మడి జిల్లాలోని పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. కష్టాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ పగ్గాలు రేవంత్‌కు ఇవ్వడం వల్ల కార్యకర్తల్లో ఆత్మస్థైర్యాన్ని నింపుతుందని పేర్కొన్నారు.

26 జూన్ 2021 టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డిని నియమితులయ్యారు. ఈ మేరకు ఏఐసీసీ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా ఐదుగురిని వర్కింగ్ ప్రెసిడెంట్లుగా, పది మందిని ఉపాధ్యక్షులుగా ఏఐసీసీ నియమించింది.

# ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర తొలిదశ ఉద్యమంలో రెడ్లు

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి దశాబ్దాల చరిత్ర ఉంది. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తెలంగాణ ప్రజలు దశాబ్దాలుగా ఐక్యంగా పోరాడారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల్లో భాగంగా ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్‌లో వేరు వేరు సామాజిక, ఆర్థిక, రాజకీయ నేపథ్యాలున్న మూడు ప్రాంతాలు కలిశాయి. అందులో తెలంగాణ ఒకటి. అయితే ఆంధ్రప్రదేశ్ ఏర్పడి నప్పుడు తెలంగాణ ప్రజల నుంచి వ్యక్తమైన వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకొని పాలకులు తెలంగాణకు అనేక ప్రాధాన్యతలు, ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

ఒప్పందాలు చేసుకున్నారు. కానీ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఆ హామీలేవీ అమలు కాలేదు. ఆశించిన మేరకు అభివృద్ధి జరగలేదు. తెలంగాణ పట్ల వివక్ష చూపిస్తున్నారని, దీనికి ప్రత్యేక రాష్ట్రం మాత్రమే పరిష్కారం చూపించగలదని భావించారు. అందుకే ఉద్యమాల బాట పట్టారు.

తెలంగాణ ఉద్యమాన్ని మూడు దశలుగావర్గీకరించవచ్చు

1.తెలంగాణ భావన (1948-1970)

2.సమీకరణదశ (1971-1990)

3. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం (1991-2014)

అటువంటి అరుదైన విజయాల్లో తెలంగాణ రాష్ట్ర సాధన ఒకటి. ప్రత్యేక రాష్ట్రం కోసం తెలంగాణ ప్రజలు సాగించిన పోరాటం, సాధించిన విజయం అపూర్వమైంది.

తెలంగాణ ప్రజలు ప్రజాస్వామిక పద్ధతుల్లో సాగించిన ఉద్యమ ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. ఇందులో రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, పౌరసమాజం మొత్తంగా, యావత్ తెలంగాణ సకల జనులు భాగస్వాములై కదిలారు. నిలబడి పోరాడారు. చివరకు విజయం సాధిం చారు. తెలంగాణ ఉద్యమం దాదాపు 60 అంచెలంచెలుగా ఒక సుదీర్ఘ ప్రస్థానంగా సాగింది. ముఖ్యంగా చివరి దశలో ఒక బలమైన పౌర సమాజ వేదికగా ఐక్యకార్యాచరణ సమితి (జాయింట్ యాక్షన్ కమిటీ) ఏర్పడి ప్రజా ఉద్యమాన్ని 3 సంవత్సరాల పాటు నిలబెట్టి దీన్ని ఒక జైత్రయాత్రగా మలిచింది.

**ముల్కీ నిబంధనలు.**

1919 లో నిజాం రాజు ఒక ఫర్మానా జారీ చేశారు. దీని ప్రకారం హైదరాబాద్ రాష్ట్రంలో జన్మించిన పౌరులు, రాష్ట్రంలో పదిహేను



సంవత్సరాలుగా నివసించిన వారు ప్రభుత్వ ఉద్యోగాలు పొందడానికి అర్హులు. వీరినే ముల్కీలని పేర్కొన్నారు. ప్రవాస ముల్కీలు కూడా ఉద్యోగంలో చేరే ముందు వారి స్వస్థలానికి వెళ్తామని రాతపూర్వకంగా పేర్కొనాలి. సామాజిక, ఆర్థిక రంగాల్లో ఆంధ్రుల పెత్తనం తమను అణచివేతకు గురిచేస్తుందని తెలంగాణ వారు భావించారు. దీని పర్యవసానమే హైదరాబాద్ హైదరాబాదీ యులకే అన్న నినాదం 1952లో ప్రబలంగా వ్యాపించింది. ఇది ప్రధానంగా హైదరాబాద్ పాలనా శాఖల్లో ఆంధ్రుల వలసలకు వ్యతిరేకంగా జరిగిన నిరసనోద్యమం.

## ఉద్యమ పూర్వరంగం

మొదటి దశలో అసంతృప్తులతో ప్రారంభమైన ఉద్యమం 1969 వరకు ఉధృతమై హింసాత్మకంగా మారింది. తర్వాత కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన హామీల వల్ల కొంత తగ్గుముఖం పట్టినప్పటికి అవి సక్రమంగా అమలు కాకపోవడం వల్ల ప్రజల్లో ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష ప్రజ్వరిల్లుతూనే ఉంది.

1947 ఆగస్టు 15న భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. కానీ నిజాం పాలనలో అత్యధిక శాతం ప్రజలు హిందువు లుగా ఉన్న హైదరాబాద్ రాష్ట్రానికి మాత్రం స్వాతంత్ర్యం రాలేదు. నిజాం ప్రైవేటు సైన్యమైన రజాకార్ల దారుణ కృత్యాలను ఎదుర్కొంటూ తెలంగాణ ప్రజలు సాగించిన పోరాటం ప్రపంచ ప్రసిద్ధి గాంచింది. తెలంగాణ సాయుధ పోరాటంగా తెలంగాణ ప్రజల్లో ఈ స్ఫూర్తిని రగిలించడంలో "ఆంధ్ర మహాసభ" కీలకపాత్ర పోషించింది.

కేంద్రప్రభుత్వం హైదరాబాద్ రాష్ట్రంపై "పోలీస్‌యాక్షన్" ప్రకటించింది. అప్పటి కేంద్ర హోం మంత్రి వల్లభా బాయిపటేల్ 1948 సెప్టెంబర్‌లో సైన్యాన్ని పంపి ఇండియన్ యూనియన్‌లో హైదరాబాద్ రాష్ట్ర విలీనాన్ని పూర్తి చేశారు. స్వల్ప ప్రతిఘటన అనంతరం 1948 సెప్టెంబర్ 17న నిజాం సైన్యం లొంగిపోయింది. 1951 అక్టోబర్ నాటికి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తెలంగాణ సాయుధ పోరాటం కూడా ముగిసింది.

## భాషా ప్రాతిపదికన రాష్ట్రం ఏర్పాటు

ఆంధ్ర రాష్ట్ర అవతరణ తరువాత 1953 డిసెంబర్ 22 న రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కోసం రాగద్వేషాలు లేని నిష్పాక్షిక కమిషన్‌ను ఏర్పాటు చేస్తానని నెహ్రూ ప్రకటించారు. దీనికనుగుణంగా 1953 డిసెంబర్ 29 లో భారత ప్రభుత్వం ఫజల్ అలీ అధ్యక్షులుగా, హెచ్.ఎన్. కుంజ్రు, కె.ఎన్. ఫణిక్కర్ సభ్యులుగా గల రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ కమిషన్ ఏర్పాటు చేసింది. విద్య, ఉద్యోగ అవకాశాలను తెలంగాణ ప్రాంతేతరులు కొల్లగొడుతున్నారని పేర్కొంటూ స్థానికులు ఈ ఉద్యమాన్ని మొదలు పెట్టారు. అయితే ఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవడంతో రెండు రాష్ట్రాల నాయకులు ఢిల్లీలో సమానమైన చర్చలు జరిపి 1956 ఫిబ్రవరి 20న పెద్ద మనుషుల ఒప్పందానికి వచ్చారు.

ఈ ఒప్పందంపై ఆంధ్ర రాష్ట్రం తరపున బి. గోపాల్ రెడ్డి, నీలం సంజీవరెడ్డి, గౌతు లచ్చన్న, ఎ.సత్యనారాయణ రాజు సంతకాలు చేయగా, హైదరాబాద్ రాష్ట్రం నుంచి బూర్గుల రామకృష్ణారావు, మర్రి చెన్నారెడ్డి, జె.వి. నర్సింగరావు, కె.వి. రంగారెడ్డి సంతకాలు చేశారు. 14 అంశాలపై వారు ప్రాథమికంగా ఒక అంగీకారానికి వచ్చారు. మద్రాసు రాష్ట్రంలో భాగంగా ఉన్న తెలుగు మాట్లాడే ప్రాంతాలైన కోస్తాంధ్ర,

రాయలసీమలను ఏకం చేసి తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రాన్ని 1953 అక్టోబర్ నెలలో ఏర్పాటు చేశారు. టంగుటూరి ప్రకాశం ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి అయ్యారు. మరోవైపు బూర్గుల రామకృష్ణారావు ముఖ్యమంత్రిగా 1952 లో హైదరాబాద్ రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడింది. రాష్ట్రాల పునర్విభజన కమిషన్ (ఎస్.ఆర్.సి) సిఫారసుల మేరకు ఆంధ్రరాష్ట్రం తెలంగాణతో కలిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి.

విలీనానికి అనుకూలంగా ఆంధ్ర అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేయగా హైదరాబాద్ రాష్ట్ర శాసన సభ్యులు, వారితో పాటు తెలంగాణ ప్రజలు కూడా ఆ ప్రయత్నాలను వ్యతిరేకించారు. అయినప్పటికీ 1956, నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. ఈ విషయంలో తెలంగాణ ప్రజలు వెలిబుచ్చిన ఆందోళనలు తరువాతి కాలంలో నిజమై తెలంగాణ ప్రజల్లో అసంతృప్తికి బీజం వేశాయి.

## తెలంగాణ ప్రాంతీయ కమిటీ

తెలంగాణ , ఆంధ్ర ప్రాంతంలో పెద్ద మనుషుల మధ్య జరిగిన ఒప్పందంలో ఇచ్చిన హామీలను అమలుపర్చడంలో భాగంగానే భారత రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం 1958 ఫిబ్రవరిలో తెలంగాణ కమిటీని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు, వారి సమస్యలు, తెలంగాణ, ఆంధ్ర ఉద్యోగ సర్వీసుల విలీనం వంటి విషయాల్లో ప్రాంతీయ సంఘం వాదనను, పెద్ద మనుషుల ఒప్పందం అమలును రాష్ట్ర ప్రభుత్వం, ఆంధ్ర ప్రాంత నాయకులు పట్టించుకోలేదు.

ఈ చర్యలకు మనస్థాపం చెందిన తెలంగాణ సంఘం తొలి అధ్యక్షులు అచ్యుత్‌రెడ్డి 1960లో తెలంగాణలో జరిగిన అన్యాయలను, ప్రభుత్వ ద్వంద వైఖరిని నిరసిస్తూ రాష్ట్ర ముఖ్య మంత్రికి ఒక బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖలో తెలంగాణలో భూముల అమ్మకాలు కొనుగోళ్ళ నియంత్రించడానికి ఏర్పడిన తెలంగాణ ప్రాంతీయ మండలి అనుమతి లేకుండానే ఆంధ్ర పెట్టుబడిదారులు, వలస వాదులు లక్షలాది ఎకరాలను అతి తక్కువ ధరకు కొనుగోలు చేసి స్థానికులను నిర్వాసితులను చేసారని, తెలంగాణలో

ఉన్న ఉద్యోగాల్లో ఆంధ్రప్రాంతం వారిని నియమించారని, వేతన స్కేళ్ళ సవరణ విషయంలో తెలంగాణ ఉద్యోగులకు అన్యాయం చేశారని విమర్శించారు.

అచ్యుత్‌రెడ్డి ఆరోపణలకు స్పందిస్తూ ఆనాటి ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య తెలంగాణ ప్రజలకు కొన్ని హామీలనిస్తూ ఆంధ్రప్రదేశ్, అసెంబ్లీలో 1961లో ఒక శ్వేత పత్రాన్ని విడుదల చేశారు. తెలంగాణ మిగులు నిధులలో పోచంపాడు ప్రాజెక్టును తక్షణం నిర్మిస్తామని, కొత్తగూడెంలో వెంటనే ఎరువుల కర్మాగారం స్థాపిస్తామని, ఆంధ్రప్రాం తంలో ఖర్చుపెట్టిన తెలంగాణ మిగులు నిధులను ప్రాంతీయ అభివృద్ధికే ఖర్చు పెడతామని ప్రకటించడమే కాకుండా నిజాం సెక్యూరిటీలకు సంబంధించిన 13 కోట్ల రూపాయలను తృతీయ ప్రణాళిలో తెలంగాణ అభివృద్ధికి ఖర్చు పెడతామని వాగ్దానం చేశారు. ఈ వాగ్దానాలన్ని అమలు కాకపోవడంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర డిమాండ్‌కు మరింత బలం చేకూరింది.

## 1969 తెలంగాణ ఉద్యమం

పెద్దమనుషుల ఒప్పందం అమలుకు నోచుకోకపోవడం, తెలంగాణపై వివక్ష

కొనసాగుతుండటం తో తెలంగాణ ప్రజల్లో అసంతృప్తి ప్రబలింది. తెలంగాణ ప్రాంతంలోని భూముల అమ్మకాలు తెలంగాణ ప్రాంతీయ మండలి నియంత్రణలో ఉండాలి. తెలంగాణలోని నిజామాబాద్, కరీంనగర్, మెదక్, రంగారెడ్డి , హైదరాబాద్, నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లోని విలువైన భూములు కారుచౌకగా కొనుగోలు చేయడానికి వారికి అవకాశం దొరికింది.

దీంతో పాటు ముల్కీ నిబంధనల ఉల్లంఘన తెలంగాణ ప్రాంత ఆదాయాన్ని ఇతర ప్రాంతాల అభివృద్ధికి వినియోగించడం ప్రభుత్వ ఉద్యోగాల్లో తెలంగాణవారిపై వివక్ష వంటి చర్యల వల్ల తెలంగాణ ప్రజల్లో ఆగ్రహావేశాలు పెరిగాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ఉద్యోగాల్లో ఆంధ్ర వారిని నియమిస్తూ చేసిన కేటాయింపులకు నిరసనగా ఖమ్మంలో, ఉస్మానియా విశ్వవిద్యాలయాల్లో ప్రారంభమైన ఉద్యమం అనతి కాలంలోనే తెలంగాణ ప్రాంతమంతా వ్యాపించింది.

మొదట కొత్తగూడెం థర్మల్‌పవర్ ప్లాంట్‌లో ఆంధ్ర వారికి ఎక్కువ ఉద్యోగాలు ఇచ్చారు. దీనికి నిరసనగా 1969 జనవరి 9న ఖమ్మం జిల్లా పాల్వంచలో రవీంద్రనాథ్ అనే విద్యార్థి నిరవధిక దీక్ష ప్రారంభించాడు. విద్యార్థులకు, ఉద్యోగులకు బాసటగా తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలు నిలిచారు. త్వరలోనే అది ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంగా మారింది. ధర్నాలు, సమ్మెలు, ఆందోళనలు, భౌతిక దాడులు, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించడం తదితర రూపాల్లో ఉద్యమం ఉధృతమై హింసాత్మక రూపు దాల్చింది. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు మూత పడ్డాయి. ఆందోళన కారులపై పోలీసులు లాఠీ చార్జీలు, కాల్పులతో విరుచుకుపడ్డారు.

ఉద్యమాన్ని చల్లార్చేందుకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన చర్యలు ఉద్యమకారులను సంతృప్తి పరచలేదు. ఇదే సమయంలో తెలంగాణేతరులను (నాన్ ముల్కీలను) తొలగించి ఆ స్థానంలో తెలంగాణ వారిని నియమించేందు కు కేంద్రం తీసుకు వచ్చిన చట్టం చెల్లదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పు అగ్నికి ఆజ్యం పోసింది.

బ్రహ్మానందరెడ్డి మంత్రి వర్గంలో సమాచార శాఖ మంత్రిగా ఉన్న కొండాలక్ష్మణ్ బాపుజీ తన పదవికి రాజీనామా చేసి ఉద్యమంలో పాల్గొన్నారు. అంతే కాకుండా ప్రత్యేక రాష్ట్ర సాధన లక్ష్యంవైపు సమైక్యతతో, దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని, ఈ లక్ష్యసాధన కోసం ఎట్టి త్యాగాలకైనా సిద్ధపడాలని తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నానని బహిరంగంగా కోరుతూ రాజీనామా సమర్పించారు. నిబద్ధతతో, నిజాయితీతో జీవితకాలం తమ తెలంగాణ స్వప్నాన్నీ సాకారం చేసుకోవడానికి కొండా లక్ష్మణ్ బాపుజీ కృషిచేశారు. ఈ ఉద్యమంలో సదాలక్ష్మీ, సుమిత్రాదేవి, ఈశ్వరీబాయి వంటి మహిళా నాయకులు కూడా తమ పాత్రను సమర్థవంతంగా నిర్వహించారు.

ఈ ఉద్యమానికి మద్దతుగా 1969 మార్చిలో మదన్ మోహన్ అధ్యక్షులుగా వెంకట్రామారెడ్డి కార్యదర్శిగా తెలంగాణ పీపుల్స్ కన్వెన్షన్ తెలంగాణ ప్రజా సమితిగా మారింది. ఆ తర్వాత ఉద్యమం మర్రి చెన్నారెడ్డి వంటి రాజకీయ నాయకుల చేతిలోకి వెళ్ళింది. 1969 జూన్1 కొండా లక్ష్మణ్ బాపూజీ అధ్యక్షతన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అవతరించింది. దాదాపు 370 మంది పోలీసు కాల్పుల్లో, ఇతర అణచివేత చర్యల వల్ల మరణించారు.

ఇటువంటి పరిస్థితులలో ప్రధాని ఇందిరా గాంధీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ఉద్యమ తీవ్రతను గుర్తించి 1969 ఏప్రిల్ 11న '8 పాయింట్ల ఫార్ములా (అష్టసూత్ర పథకం)ను రూపొందించింది.

ఉధృతమవుతున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని చల్లార్చడానికి జరిగిన ప్రయత్నాల్లో భాగమే ఈ అష్టసూత్ర పథకం. అయితే తెలంగాణకు ఇచ్చిన రక్షణలు అమలు చేయడానికి జి.ఓ. 36ను విడుదల చేశారు. దీని ఉద్దేశ్యం ప్రధానంగా 1969 ఫిబ్రవరి 28 వరకు నిబంధనలకు విరుద్ధంగా తెలంగాణ ఉద్యోగాలు పొందిన నాన్ ముల్కీలను వెనక్కు పంపడం. అయితే ఈ జి.ఓ. ను కొంత మంది హైకోర్టులో సవాల్ చేశారు.

ఇది రాజ్యాంగ విరుద్ధమని హైకోర్టు కొట్టివేసింది. దీంతో తెలంగాణ ప్రజల్లో అసంతృప్తి పెరిగింది. దీనిని చల్లార్చడానికి బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వం 'వాంఛూ' కమిటీని ఏర్పాటు చేసింది. జస్టిస్ కె.ఎస్. వాంఛూ అధ్యక్షతన ఏర్పడిన విచారణ సంఘం దేశంలో ఏ పౌరుడు ఎక్కడైనా ఉద్యోగం చేసుకోవడానికి రాజ్యాంగబద్ధమైన హక్కు ఉంది. కాబట్టి ముల్కీ నిబంధనలు విధించే అవకాశం లేదని అభిప్రాయపడింది.

ఈ పరిస్థితులలో వచ్చిన 1971 సాధారణ ఎన్నికలలో తెలంగాణ ప్రజాసమితి 14 లోక్‌సభ స్థానాల్లో పోటీ చేసి 10 స్థానాలను గెల్చుకొని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర వాంఛను అఖండ విజయంతో చూపించింది. 1971 లో ఐదు సూత్రాల పేరులో మరో పథకాన్ని తెలంగాణ ప్రజల నెత్తిన రుద్దింది. మర్రి చెన్నారెడ్డి నాయకత్వంలో ఆ తరువాత జరిగిన ఎన్నికలలో ఆ పార్టీ గణనీయ స్థానాలు సాధించింది. 1971 సెప్టెంబర్‌లో తెలంగాణ ప్రజా సమితి ఉద్యమం నుంచి తప్పుకుంది.

దీంతో పాటు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న కాసు బ్రహ్మానందరెడ్డిని గద్దెదింపి 1971లో తెలంగాణ ప్రాంతీయుడైన పి.వి నరసింహారావును ముఖ్యమంత్రిగా శ్రీమతి ఇందిరాగాంధీ నియమించింది. దీంతో ఉద్యమ తీవ్రత కొంత తగ్గుముఖం పట్టింది.

అదే సమయంలో ఉద్యమ నాయకుడైన మర్రి చెన్నారెడ్డి కేంద్రప్రభుత్వ ఒత్తిళ్ళకు తలొగ్గి తెలంగాణ ప్రజాసమితిని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయడంతో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం చల్లబడింది.

ఆనాటి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై హిందుస్తాన్ టైమ్స్ పత్రిక మాత్రం కేంద్ర నిర్ణయం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేసింది. ది నేషనల్ హెరాల్డ్, దిహిందూ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ది పెట్రియాట్, దక్కన్ క్రానికల్ కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించాయి.

ముల్కీ నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమంటూ హైకోర్టు 1972 ఫిబ్రవరి 14న ఇచ్చిన తీర్పును 1972 అక్టోబర్ 3న సుప్రీంకోర్టు నిలిపి వేయడంతో ఆంధ్ర ప్రాంతంలో జై ఆంధ్ర ఉద్యమం ప్రారంభమైంది. అప్పటి ముఖ్యమంత్రి పి.వి నరసింహారావు తీర్పుపై వ్యాఖ్యానిస్తూ సుప్రీంకోర్టు నిర్ణయం అంతిమమన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు, ముఖ్య మంత్రి ప్రతిస్పందన ఆంధ్రప్రాంత యువకులకు ఆగ్రహం తెప్పించింది. తెలంగాణ ప్రాంతంలో తమ ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యావకాశాలు దెబ్బతింటాయని భావించి ముల్కీ నిబంధనల అమలుపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభించారు. వారు

తెలంగాణ ప్రాంతీయ కమిటీని, వారికిచ్చిన హామీలను రద్దు చేయాలని, ఎటువంటి ఒప్పందాలు లేకుండా తెలంగాణ ఆంధ్ర కలిసి ఉంటే తప్ప తమ ఉద్యమాన్ని విరమించుకోమని లేకుంటే తమకు ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కావాలని పట్టుపట్టారు.

1972 అక్టోబర్ 5న విద్యార్థులు ఆంధ్రాబంద్‌ను పాటించారు. అక్టోబర్ 7న రాష్ట్ర ప్రభుత్వ ఆంధ్రప్రాంత ఎన్.జి.ఓలు నిరవధిక సమ్మెకు పూనుకున్నారు. దాని ఫలితంగా సమైక్యవాదులకు, ప్రత్యేక రాష్ట్ర వాదులకు మధ్య ఘర్షణలు చెలరేగాయి. పరిస్థితులు విషమించడంతో 1973 జనవరి18న పి.వి.నరసింహారావు తన ముఖ్య మంత్రి పదవికి రాజీనామా చేశారు. ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే పరిస్థితి లేనందున రాష్ట్రపతి పాలన విధించారు. మార్చిన 5, 1973న ఎన్.జి.ఓలు తమ సమ్మెను విరమించారు.

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రధాని ఇందిరాగాంధీ ఆరు సూత్రాల పథకాన్ని సెప్టెంబర్ 21, 1973న ప్రకటించారు. విద్యా, ఉద్యోగ, వైద్య, వ్యవసాయ, నీటిపారుదల, విద్యుచ్ఛక్తి రంగాలలో తెలంగాణ ప్రాంతానికి అన్యాయం జరిగిందన్న భావన ప్రజాందోళనలకు దారితీసింది. పెద్దమనుషుల ఒప్పందం , ఇందిరా గాంధీ ఐదు సూత్రాల పథకం, ఆరు సూత్రాల పథకం ప్రవేశపెట్టినప్పటికి ఆశించిన ఫలితం లభించక పోవడంతో యువకులు, మధ్యతరగతి ప్రజలు, మహిళలు, ముస్లింలు గ్రామీణులు ఉద్యమంలో పాల్గొని ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షకు బీజం వేశారు.

ఇదే సమయంలో రాష్ట్రపతి 1975 అక్టోబర్ 18న ఇచ్చిన ఉత్తర్వు ద్వారా జోనల్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. దీనికోసం జి.ఓ నెం 674 జారీ చేశారు. దీని ప్రకారం ఆంధ్రప్రదేశ్‌ను ఆరు జోన్లుగా విభజించారు. ఆంధ్ర, రాయలసీమలలో నాలుగు జోన్లు, తెలంగాణలో రెండు జోన్లుగా, నాలుగు జిల్లాలకు ఒక జోను చొప్పున ఏర్పాటు చేశారు. అయితే హైదరాబాద్‌లోని కొన్ని శాఖలను ఫ్రీ జోన్లుగా ప్రకటించడం వలన తెలంగాణ యువతలో అసంతృప్తి నెలకొంది.

## జి.ఓ నెం 610

1983లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయిన ఎన్.టి రామారావు తెలంగాణ ప్రాంత ఉద్యోగాలను ఆ ప్రాంత నిరుద్యోగులకే ఇవ్వాలనే తెలంగాణ ప్రజల డిమాండ్‌ను పరిశీలించడం కోసం త్రిసభ్య కమిటీని నియమించారు. తెలంగాణ ప్రాంతంలోని 60 వేల ఉద్యోగాలలో ఆంధ్రప్రాంత ప్రజలు ఉన్నారని వారిని వెంటనే ఖాళీ చేయించి తెలంగాణ వారిని నియమించాలని ఈ కమిటి సిఫారసు చేసింది. ఈ సిఫారసులను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు డిసెంబర్ 1985న జి.ఓ నెం 610ని వెలువరిస్తూ దీన్ని మార్చి 31, 1986 నాటికి అమలు చేస్తామని ప్రకటించారు.

అక్రమంగా తెలంగాణ ప్రాంతంలో ఉద్యోగాల్లో చేరిన వారిని 'సూపర్ న్యూమరీ' పోస్టుల ద్వారా ఆంధ్ర ప్రాంతానికి పంపిస్తామని కూడా వాగ్దానం చేశారు. కానీ 1989 వరకు అధికారంలో ఉన్న ఎన్టీఆర్ ప్రభుత్వం ఈ జి .ఓ ను అమలు పర్చలేదు.

తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, తెలుగుదేశం ప్రభుత్వాలు కూడా దీన్ని పట్టించుకోలేదు. దాంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర మలి దశ ఉద్యమంతో పాటు ఈ ప్రాంత శాసన సభ్యులు 610 జి.ఓను అమలు

చేయాలని ఒత్తిడి చేయడం వల్ల దీన్ని పరిశీలించడం కోసం చంద్రబాబు ప్రభుత్వం 'గిర్‌గ్లాని' ఏకసభ్య కమిటీని నియమించింది. తరువాత ప్రకాశ్‌రెడ్డి అధ్యక్షతన ఒక సభ సంఘాన్ని నియమించారు. ఈ సంఘం మధ్యంతర నివేదిక ఇస్తూ ఆంధ్రప్రాంత ఉద్యోగులు తెలంగాణ ప్రాంతంలో కొద్ది మంది మాత్రమే పనిచేస్తున్నారని పేర్కొంది. ఈ నేపథ్యంలో మరో సారి ప్రత్యేక తెలంగాణ నినాదం బలపడింది.

### రెండో దశ.. సమీకరణ (1971-90)

తెలంగాణ ఉద్యమం ఈ నేపథ్యంలో 1972లో జై ఆంధ్ర ఉద్యమం 1973లో రాష్ట్రపతి పాలన, ఆరు సూత్రాల పథకం తెలంగాణకు వ్యతిరేకంగా జరిగిన చర్యలుబీ రాష్ట్రపతి ఉత్తర్వులు, జోనల్ వ్యవస్థ ఏర్పాటు వంటివి చదవాలి. జై ఆంధ్ర ఉద్యమం ప్రారంభమైన మరుసటి సంవత్సరమే 1973 రాష్ట్రపతి పాలన విధించడం జరిగింది.

ఈ సమయంలో ముఖ్యమైన ఘట్టాలు తెలుసుకోవాలి. ఆర్టికల్ 371డి, రాష్ట్రపతి ఉత్తర్వులు, జీవో 610, ఉల్లంఘనలు తదితర అంశాలపై అవగాహన పొందాలి. న క్సలైట్ ఉద్యమం, భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు, రైతు కూలీ సంఘాలు, గిరిజన భూముల ఆక్రమణ, ఆదివాసీల తిరుగుబాటు, జల్, జంగల్, జమీన్ నేపథ్యం తెలుసుకోవడం పరీక్షల కోణంలో చాలా అవసరం.

1980ల్లో ప్రాంతీయ పార్టీలు, తెలంగాణలో రాజకీయ, సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక మార్పులు, తెలంగాణ అస్తిత్వ అణచివేత తెలంగాణ ఆత్మాభిమానం, భాషాసంస్కృతులపై దాడి 1990ల్లో ఆర్థిక సరళీకరణ, ప్రైవేటీకరణ విధానాలు, వాటి ప్రభావం తెలంగాణ ఉద్యమంపై చూపించింది. ❊

**నిక్కమైన మంచి నీలమొక్కటి చాలు**
**తళుకు బెళుకు రాళ్ళు తట్టడేలా?**
**చాటు పద్యమిలను చాలదా యొక్క**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం:** నిజమైన మంచి నీలమణి ఒక్కటైనా చాలును. అంతేగానీ ఊరక మెరిసే గాజు రాళ్ళు తట్టెడు ఉన్ననూ వ్యర్థమే. చాటు పద్యము ఒక్క దానిని విన్ననూ చాలును గదా!

## వేమన పద్యరత్నాలు

**నేరనన్నవాడె నేర్పరి మహిలోన**
**నేర్తునన్నవాడు నిందఉజెందు**
**ఊరకున్నవాడె యుత్తమ యోగిరా!**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం:** తెలివిగలవాడు తనకేమియు తెలియదు. అని నిదానముగా మాట్లాడును. తెలియునన్నచో వాదించెదరు. అవకీర్తి రావచ్చును గాన తెలివిగలవాడు ఋషివలె మౌనంగా నుండును. తెలివి తక్కువవాడు అన్నియు తెలిసినట్లు నటనచేయుచూ చివరకు అపనిందను పొందగలడు.

**పరనారీ సోదరుడై**
**పరధనముల కాసపడక! పరహితచారై**
**పరు లలిగిన తా నలగక**
**పరులెన్నగ బ్రతుకువాడు! ప్రాజుడు వేమా!**

**తాత్పర్యం:** తోటి స్త్రీలను తన సొదరిలుగా భావించి, పరుల ధనమును సేకరించుట మానివేసి, ఇతరుల కోపించినను తాను కోపించుకొనక, ఇతరులచే కీర్తింపబడుతూ జీవన విధానమును చేయవలెను అని భావం.

( 35 వ,పేజీ తరువాత భాగం )

ముఖ్యమంత్రిణి అయింది. ప్రజారంజకమైన, శౌర్యవంతమైన పాలన చేసింది. తరువాత కుటుంబంలో వచ్చిన వైరముతో బ్రహ్మనాయుడు అనుగురాజు వట్టవుపాషి విజ్జలదేవి మరియు కుమారుడు మలిదేవునితో మాచర్లకు తరలిపోయాడు. నలగామూజు గురజాల నేలుతున్నాడు.మాచర్ల గురజాల కోడిపందెములలో నాగమ్మ "నివంగి డేగ గెలిచి బ్రహ్మనాయుడు ఓడిపోగా నింద నాగమ్మ పై బడింది.

వందెం షరతుల ప్రకారం బ్రహ్మనాయుడు ఏడు సంవత్సరాలు మాచర్లను వదలి మండాదికి చేరాడు. షరతులు ముగిశాక మరల నలగామ రాజుకు, మలిదేవునకు యుద్ధము రాగా, నాగమ్మ నంధికి ప్రయత్నించగా బ్రహ్మనాయుని కుమారుడు బాలచంద్రుని వలన నంధి చెడి కార్యంపూడిలో వల్నాటి యుద్ధం జరిగింది.

ఆ యుద్ధంలో బ్రహ్మనాయుడు గెలిచాడని కొందరు చరిత్రకారులు, నాగమ్మ గెలిచిందని కొందరు చరిత్రకారులు తెలిపారు. ఆ వల్నాటి యుద్ధం క్రీ.శ. 1181-82లలో జరిగినదని చరిత్రకారులు నిర్ధారించారు. ఆ యుద్ధంలో నాగమ్మ గెలిచిందని తిరుపతి, మద్రాసు ప్రాచ్యలిఖిత వ్రాతప్రతుల్లోని అంశాలను బట్టి తెలుస్తుందని సాక్ష్యంగా నిరూపించారు చరిత్రకారులు.

నాగమ్మ భారత భాగవతాలు చదివింది. నాగమ్మ హయాంలో వల్నాడు బాగా అభివృద్ధి చెందింది. గురజాల ప్రాంతంలో చెరువులను త్రవ్వించింది. గురజాల, అడిగొప్పుల, జూలకల్లు గుండ్లవల్లి, మిరియాల, ఒంగమేశ్వరం చెరువు లిప్పటికీ కలవు. నాగులేటికి కారంపూడి వద్ద ఆనకట్ట కట్టించింది. జట్టగా చూలపాడులో చెన్నమల్లికార్జునస్వామి దేవాలయం, గురజాలలో పాతాళేశ్వరస్వామి గుడి, ఇష్ట కామేశ్వరాలయం కట్టించింది. గురజాలలో వీరభద్రాలయం నిర్మించింది. అన్నసత్రాలు, పేదలకు నిరతాన్నదానాలు చేసింది. ఆశ్రితులనాదుకునే సహజ రెడ్డి గుణం ఆమెది. ఆమె దానశీలి, మానవతావాది.

రాణి రుద్రమ్మ ఝాన్సీ లక్ష్మీబాయి కంటే నాగమ్మ ముందుకాలవు వీరనారి. వల్నాటి యుద్ధం తొలి తెలుగు వీరగాధ అని ప్రతీతి. ఎప్పుడు కాలం చేసిందో చారిత్రకాధారాలు లేవు. కాని చివరిలో విరాగియై తిరిగి ఆరవెల్లికి వెళుతూ తన ఆస్తులన్నింటినీ ప్రజలకు వంచి పెట్టిందని ఒక వాడుక ప్రజల్లో వుంది. చరిత్ర అంగీకరించింది. మలయశ్రీ గారూ తన ఆర్వెల్లి నాయకులు గ్రంథంలో అంగీకరించారు.



ఆరవెల్లిలో నాగమ్మ విగ్రహం, మందిరం వున్నది. 5 నంవత్సరాలకొకసారి కొలువులు జరుగుతాయి. ఆ గుడిలో ఇచ్చే తీర్థాన్ని ప్రజలు వారి పొలాల్లో చల్లుకుంటారు. కార్తీక అమావాస్య రోజున వల్నాటి యుద్ధం ప్రారంభమైంది. నేటికీ అదే నవయానికి ప్రారంభించి 5 రోజులు వీరోత్సవం చేస్తారు.

ఆ వీరోత్సవంలో కారంపూడిలో మరణించిన బ్రహ్మనాయుడి వర్గం వారి ఆయుధాలను పూజిస్తారు. దీనిని "కొణతముల ఉత్సవం అంటారు. ఆ తరువాత వచ్చే మార్గశిర ఏకాదశి నుంచి బహుళ పాడ్యమి వరకు

నాగమ్మ తరపున పోరాడి మరణించిన వారి నృత్యర్థం గురజాలలో ఉత్సవాలు జరుగుతాయి.

నాగమ్మను గూర్చి విభిన్న అభిప్రాయాలతో వలు గ్రంథాలు వెలువడ్డాయి. ఆమె సుగుణవతియని, ధర్మనిరతిగల నాయకులని కొందరు గ్రంధాలలో పేర్కొంటే, కుట్రదారుగా, వంచగా, హంతకురాలిగా కొందరు చారిత్రకులన్నారు. కాని బెంగుళూరు వాస్తవ్యులు ప్రముఖ వీరగాథా చరిత్రకారులు డా? తంగిరాల వెంకట సుబ్బారావు గారు తన గ్రంథం "తెలుగు వీరగాథా కవిత్వము"లో పల్నాటి వీరకథా చక్రము అధ్యాయం-281 పుటలో "నాగమ్మ వీరగాథలలో చెప్పబడినట్లు దుష్టురాలును, నీచురాలును కాదు. ఆమె అనల్పముగు రాజకీయ ప్రజ్ఞ కలిగిన బుద్ధిశాలిని" అని నిర్ద్వంద్వంగా వ్రాశారు. వల్నాటి రాజుల హైహయ వంశం ఈ వల్నాటి యుద్ధంతో ముగిసిందట.

పల్నాటి యుద్ధము, వల్నాటి చరిత్రపై శ్రీనాథుడు, మల్లయ్య, కొండయ్య, ఎంగళి లక్ష్మీకాంతం, మల్లంపల్లి సోమశేఖరశర్మ చిలుకూరి వీరభద్రరావు, అక్కిరాజు ఉమాకాంతం, గుర్రం చెన్నారెడ్డి, రాయప్రోలు, యల్.ఐ.యం. ఆచార్య, కోడూరు ప్రభాకరరెడ్డి, ముదిగొండ వీరభద్రకవి, వై.హెచ్.కె. మోహన్‌రావు, రెంటాల గోపాలకృష్ణ, కవిలవాయి లింగమూర్తి, తిరుపతి వెంకటలక్ష్మి నరసింహారావు, రావి లక్ష్మీనారాయణ ప్రభృతులు వలు గ్రంథాలు వ్రాశారు.

చిలుకూరి వీరభద్రరావు గారి "నాయకూలి దర్పము ప్రకారం" యుద్ధావసానం ఇలా జరిగింది.
"యుద్ధమున మలిదేవుని యోధులందరు వీరన్నల్లమును పొందిరి. బ్రహ్మన్న మాత్రము మిగిలి యుండెను. బ్రహ్మన్న నాయకురాలితో యుద్ధము చేయుచుండెను. మలిదేవుడు నాయునితో చేరి నాయకూలిని ఎదిరించెను. నాయకులు ఒక వాడి బాణముచే మలిదేవుని శిరస్సును ఖండించెను. అప్పుడు నాయుడు నిశ్చేష్టుడయ్యెను. తన ఆయుధములన్నింటిని క్రింద పాఱవైచి నాయకూలికి ఎదురుగా పోయి ఓ వీర నాకాశిఖామణీ! విజయలక్ష్మీ!

లోకరూపిణీ! త్రిలోకసుందరీ! త్రిమూర్తి యాత్మిక వీవు. సంకల్ప నిదురాలవు. మా సేన అంతయు అదరిపోయినది. నా శిరమునుకూడా ఖండించుము అని తలవంచి నిలబడెను. నాయకురాలు తెల్లబోయినది. విచార సూచకస్వరముతో బ్రహ్మనాయుడా! నీవు ఈ వీరక్షత్రమగు వల్నాటి పేరు నిలువుటకై పుట్టిన మహావీరశేఖరుల కీర్తివల్లికల నీజగంబున నున్నిరంబులుగా ప్రతిష్ఠించుటకై విష్ణుదేవుని అంశంబున అవతరించిన మహానుభావుడవు.

నీ ఎడల నాకు ద్వేషము లేదు. నిన్ను జయించుట నా తరము కాదు. ఇది అంతయు కాలవ శమున జరిగినది. నేనే ఓడిపోయితిని. నన్ను క్షమింపుము. నా శిరము ఖండించి నలగామరాజుకు మహామంత్రివై కీర్తి గాచుము అని నుడివినది. అప్పుడు బ్రహ్మనాయుడు 'నేను నిరాయుధులైన స్త్రీని నిరంచెదనా? నీదే విజయము. వల్నాటిని పాలించగల సామర్థ్యము నీకే కలదు అని బదులు చెప్పెను. ఇంతలో నలగాచురాజు అచటికి వచ్చి పట్టముటేనుగును దిగి పాదచారియై బ్రహ్మనాయనికి పాదాభివందనము గావించెను. నాయడు "శుభమను అని దీవించెను. నాయకురాలిని, బ్రహ్మన్నను ఇరువురిని కూడా తన ఏనుగుపై ఇరువంకల కూర్చుంద కోసుకొని రణరంగము నుండి రాజధాని చేరెను. నిరాడంబరముగా, నిరుత్సాహముగా, నిశ్శబ్దముగా ఆ రాత్రి రెండు జాములకు వారు గురజాల ప్రవేశించిరి.

నాగమ్మ తాంతిదూతయని వై.హెచ్.కె. మోహన్ రావు తేల్చారు. ఆయన ప్రా. తంగిరాల

( 31వ పేజీ తరువాత భాగం )

ఆ ఉపమానాలన్నియు జన జీవన స్రవంతిలో నుండి పుట్టినవే.

అవి సామాన్య మానవులకు అతి చేరువలో యుండుట వల్ల ఇంకనూ వారి నాలుకల్లో నాట్యమాడుచూనే వున్నాయి. ఇప్పటి వరకు వేమన యోగి పద్యాలకు సి.పి. బ్రౌన్ మొదలుకొని అనేక మంది వ్యాఖ్యానాలు వ్రాసారు. సి.పి.బ్రౌన్ కు వేమన యొక్క సంపూర్ణ వేదాంత స్వరూపము తెలియబడనప్పటికినీ ఎంతో శ్రమపడి తన సహచర పండితుల సమక్షంలో తర్జనభర్జనలు జరిపి, మూలం మీద గౌరవం వుంచి, విపరీతార్థాలకు పోకుండా వేమన పద్యాలకు లఘు వ్యాఖ్యలు ఆంగ్లంలో వ్రాసాడు

మిగతావారు ఎక్కువ వరకు వేమన చెప్పిన నీతి పద్యాలనే ఏరుకొని, వాటికి చిలుక పలుకులు పలికినట్లు వ్యాఖ్యానాలు వ్రాసినారు. కాని వేమన కేవలం నీతి సూత్రాలను తన పద్యాలయందు వల్లించిన నీతిబోధకుడే కాడు. ఆతడు మొదట 'తత్వవేత్త' అని మరువరాదు. వేమన చెప్పిన కర్మ, భక్తి, జ్ఞాన, వైరాగ్య, తత్వ, ముముక్శ్వ, యోగముల గూర్చి మనవారు అసలేపట్టించుకొనలేదు.

ఈ విషయంలో బ్రౌనే కొంతవరకు నయం. ఈతనికి నిజాయితీ ఎక్కువ. అందువల్లే తనకు అర్థంగాని కొన్ని పద్యపాదాలను వేమనకే వదలి పెట్టినాడు. ఇక దేశీయులు నీతి ఒక్కటే ముఖ్యం కాదని తెలిసికోవాల్సివుంది. అంటే నీతి అవసరం లేదని కాదు. నీతి అనగా నడక. ఏమీ తెలిసికోకుండా తాను సంఘంలో చాలా మంచిగా నడచుకొను చున్నాననుకోవడం భ్రమ మాత్రమే.

అందువల్ల మానవుడు ప్రాపంచిక ఫలాలను మాత్రమే పొందగలడు. కాని పారమార్థికమైన పురోగతిని సాధించలేడు. కాని వేమన లక్ష్యం ప్రాపంచిక పారమార్చికములందు అభివృద్ధిని సాధించుట. అందులకు మొదట గురువుచే తత్వవిచారణ చేసి పారమార్టికంగా అభివృద్ధిని సాధించవలెను. ఇది జ్ఞాన సంబంధమైనది. తదుపరి తాను తన గురువుచే గ్రహించిన జ్ఞానాన్ని ప్రాపంచిక విషయాలయందు ప్రవేశపెట్టి ఆచరణ (కర్మ) లో చూపవలెను. ఇది వాక్కునకు మరియు శరీరమునకు సంబంధించినది. ఈ రెండు విధములందు ఏకత్వమును చూపుటే భక్తి లేక 'యోగము'. ఇందులో మొదటిది తత్వజ్ఞానమునకు, రెండవది నీతికి సంబంధించినది.

కనుక తత్వజ్ఞానము లేని నీతి గ్రుడ్డిది. నీతిలేని తత్వజ్ఞానము కుంటిది. అందువలన ఇహపరసాధనమునకు ఈ రెండూ అత్యవసరమే. కనుక వేమన యోగి బోధించిన 'వేదాంత తత్వజ్ఞానమును లోకమునకు ప్రకటపరచుచే ఈ నా వ్యాఖ్యానము యొక్క ప్రధానాశయము.

వేమన కాలం

వేమన జీవించియుండిన కాలానికి బలమైన చారిత్రక ఆధారాలేమీ లేవు. ఆధారపడటం తప్ప వేరే మార్గం లేదు. ఈ క్రింది వేమన పద్యము వేమనయోగి జనన కాలాన్ని సూచిస్తుంది.

**నందన సంత్సరమా**
**నందిత కార్తీక శుద్ధ పున్నమ నాడే**
**వింధ్యాద్రి సేతుబంధన**
**సందున నొక వీరుడేలు చాటర వేమా**

పై పద్యంలో వేమన జన్మించిన తేదీ అస్పష్టముగా తెలియబడుచున్నది. ఎందుకనగా ఈ పద్యంలో తిథిని సూచించడానికి కావలసిన సాధనాలు అన్నీ వున్ననూ, వారం మాత్రం తెలియబడుటలేదు. చివరి రెండు పాదాల్లో ఏమైనా గుప్తంగా వుందో ఏమో? కనుగొనాల్సి వుంది. నందన సంవత్సరం 60 సంవత్సరాలకు ఒక సారి వస్తుంది. కనుక వారం లేకుండా, ఏ నందన సంవత్సరమో తెలుసుకోవడం కష్టం.

అయినను వేరొక విధంగా వేమన కాలాన్ని గుర్తించుటకు అవకాశం కలదు. వేమన ఆంధ్రదేశం అంతటా తిరిగి తన శిష్యులకు అచల బోధ చేసినట్లు కనపడుచున్నది. కనుక వారి శిష్యుల సాంప్రదాయం నందు ఏమైనా ఆధారం దొరకవచ్చును.

పరిశోధించి చూడగా వేమన ' అచల సిద్ధాంతం' ను వ్యాప్తి చేసినట్లు తెలియబడింది. వేమన తర్వాత సుమారు 150 సం? ఈ అచల సిద్ధాంతం ఎక్కువగా వ్యాప్తిలో లేదు. ఆ తర్వాత క్రీ.శ. 1690 సం న నల్లగొండ జిల్లాలోని నారాయణపురం అను గ్రామమునందు పుట్టిన శ్రీ శివరామదీక్షితులు వేమన సాంప్రదాయంనకు చెందినవాడే. కాని అప్పటికే వేమన గతించి దాదాపు 150 సం లు కావడం వల్ల వేమన శిష్యప్రశిష్యులచే గురుపరంపరగా వచ్చిన ఈ సిద్ధాంతమును వీరు శ్రీధరస్వామి ద్వారా పండరీపురం (మహారాష్ట్ర) నందు ఆమూలాగ్రముగ గ్రహించెను.

అదివరకే శ్రీ శివరామదీక్షితుల వారు శతాధిక జ్ఞానయజ్ఞములను కాశీ మొదలుకొని అనేక ప్రాంతాలయందు నిర్వహించి గొప్ప కీర్తి ప్రతిష్ఠలు పొందియుండుట వల్ల నూతనంగా గ్రహించిన ఈ అచల సిద్ధాంతంను వ్యాప్తి చేయుటలో సఫలీ కృతుడయ్యెను.

1712 నాటికి శ్రీ రామదుగు శివరామదీక్షితుల వారు ఈ అచల సిద్ధాంతంనకు నిర్దుష్టమైన స్వరూపమునునిర్ణయించును ఈ సిద్ధాంత గ్రంథాలను వ్రాసిపెట్టెను. ఈ గ్రంథాలలో వేమన ఉపయోగించిన బయలు, ఎరుక, పరిపూర్ణ బ్రహ్మము, బట్టబయలు మొదలగు పదాలు కనిపించుచున్నవి. ఆనాటికి వేమన పద్యాల సంకలనాలు వెలువడలేదు. వేమన శిష్యులు వేమన పద్యాలను తమ వద్దే వ్రాసిపెట్టుకొని యుండుటవల్లనూ మరియు అవి వారసత్వ సంపదగా వారిపోవుటవల్లనూ శ్రీ శివరామదీక్షితులవారు వాటిని తమ గ్రంథాలలో వుటంకించుటకు దొరకకపోయి వుండవచ్చును.

ఏమైననూ ఆ కాలంలో నీతి సంబంధమైన పద్యాలే ఎక్కువ గా ప్రజల నాలుకల్లో ఆడుచుండవచ్చును. కాని జటిలమైన వేదాంత విషయాలను చెప్పే పద్యాలు తాళ ప్రతుల్లోనే దాగియుండెననవచ్చును. సుమారు 1690 నుండి 1791 సంవత్సరాల మధ్య జీవించియున్నారు. వేమన గూర్చి ఒక ప్రార్థనా శ్లోకంతో మాత్రమే సరిపెట్టేవాడు కాదు. కనుక వేమన శివరామదీక్షితుల కంటె సుమారు రెండు వందల సంవత్సరాల ముందు పుట్టినవాడై యుండి వుండాలి.

**పట్టు పట్టరాదు పట్టు విడవరాదు**
**పట్టెనేని బిగియ బట్టవలయు**
**బట్టి విడుటకన్నఉబరగఉజచ్చుట మేలు**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

కార్యమునకు ముందు పట్టుదల చేయరాదు.
పట్టుదల పట్టిన తర్వాత కార్యాన్ని వదలరాదు.
పట్టుదల పట్టి విడుచుట కన్నా చచ్చుట మంచిది.

❇

# తెలంగాణ సాయుధ పోరాట యోధుడు - కల్లూరి భద్రారెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం ధర్మారెడ్డిగూడెంకు చెందిన కల్లూరి కోణారెడ్డి బుచ్చమ్మ 1928 లో దంపతులకు భద్రారెడ్డి జన్మించాడు. వీరిది సామాన్య రైతు కుటుంబం. ఐదుగురు మగపిల్లలు, ఒక్క ఆడపిల్ల ఉన్న కుటుంబంలో భద్రారెడ్డి ఐదవ సంతానం. భద్రారెడ్డి మూడు సంవత్సరాల వయసు....వారి తమ్ముడు ఒక సంవత్సరం వయసు ఉన్నప్పుడు తల్లి బుచ్చమ్మ మరణించారు. ఈ పరిస్థితిలో భద్రారెడ్డిని... వారి తమ్ముడిని... సోదరి సత్తెమ్మ చేరదీసి, కన్నతల్లిలా ఆదరించింది.



ఆనాడు జమిందారులు గ్రామాధికారులు గ్రామాలను నిజాం జాగీర్లుగా పాలిస్తున్నారు. ఆ కాలంలో సర్కారు బడులను ధర్మబడులు అని పిలిచే వాళ్ళు. నెలకు ఒక్క రూపాయి నుండి రెండు రూపాయలు తీసుకునే ఖాన్గి బడులు కూడా అప్పట్లో ఉండేవి. నిజాం పాలనలో మారుమూల గ్రామాల్లో విద్యా సౌకర్యాలు లేవు. తమ పిల్లలను చదివించాలనే ఆశ ఉన్న పేద నిరుపేద తల్లిదండ్రులకు అవకాశం లేక నానా ఇబ్బంది పడే వాళ్ళు.

భద్రారెడ్డి చదువుకునే 1933 – 38 కాలం నాటికి ప్రజల అవసరాలని పట్టించుకోని దుస్థితి భయంకరంగా కొనసాగుతూ ఉంది. కాబట్టి భద్రారెడ్డిని చదువుకోవడం కోసం నాగపూరిలో ఉండే మేనత్త ఇంటికి పంపించారు. అక్కడ ఉర్దూ మద్యమంలో భద్రారెడ్డి నాల్గవ తరగతి వరకు చదువుకున్నాడు. తర్వాత సొంత గ్రామం చేరుకొని ఖాన్గి బడిలో మరో రెండేళ్లు విద్యాభ్యాసం కొనసాగించాడు. ఆ తర్వాత చదువుకునే స్తోమత లేక వ్యవసాయానికి అంకితం అయ్యాడు

**పేదరికం :**

భద్రారెడ్డి బాల్యం... యవ్వనం....పేదరికంలో కొనసాగింది. జొన్న గట్కా తప్ప వరి అన్నం రుచి ఎరుగని పరిస్థితి కొనసాగింది. మేనత్త ఇంట్లో తొలిసారిగా వరి అన్నం రుచి చూసి పేదరికాన్ని ఓదార్చుకున్న దయనీయత దాపురించింది.

ఈ క్రమంలో కొన్నాళ్ళు వ్యవసాయంలో మోట కొట్టాడు. కొన్నాళ్ళు గొర్రెల కాపరిగా పని చేసాడు. కొన్నాళ్ళు ప్రతిరోజూ ఎనిమిది మైల్లు నడిచి కల్లు మోసే పని అయిష్టంగా బలవంతంగా చేసాడు. ఆ తర్వాత తన సొంత అన్న మరొకళ్ల భాగస్వామ్యంలో నడుపుతున్న కట్టె కార్ఖానలో రాత పనికి పూనుకున్నాడు.

ఇటువంటి పరిస్థితులే తనలో ఆత్మ విశ్వాసం నింపి, జీవితాన్ని రాటు తేలించి.... తనను తెలంగాణ సాయుధ పోరాటం వరకు నడిపించాయాని.... భద్రారెడ్డే స్వయంగా తన జీవిత చరిత్రలో చెప్పుకున్నాడు.

**ఉద్యమంలో**

1946 వ సంవత్సరం సాయుధ పోరాటానికి పునాది దశ. తెలంగాణ వ్యాప్తంగా పెద్ద ఎత్తున యువకులు ఆంధ్రమహాసభ వెంట నడిచారు..తమ

గ్రామ పట్వారీ పరెడ్డి చెన్నారెడ్డి, సోదరుడు మాధవరెడ్డి ప్రేరణతో ఈ 1946లోనే దళంలో చేరాడు. దళాల శక్తివంతం అయ్యింది.

1947 నాటికి శ్రమదోపిడీ, వెట్టిచాకిరీ, అత్యాచారాలు, వంటి సాంఘిక అమానుషాల మీద తిరుగుబాటు తీవ్ర రూపం దాల్చింది. అప్పటికి భద్రారెడ్డి సంఘంలో పూర్తి స్థాయిలో పనిచేయడం మొదలెట్టాడు.

భువనగిరిప్రాంతంలో నారాయణరెడ్డి (బొల్లే పల్లి) ఆరుట్ల రామచంద్రారెడ్డి , ఆరుట్ల కమలాదేవి , ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి ( కొలమపాక ) పెండెం వాసుదేవ్ (భువనగరి) బద్దం ఎల్లారెడ్డి (కరీంనగర్) గురువారెడ్డి (సిద్ధిపేట) నాయకత్వంలో దళాలు సమిష్టిగా ముందుకు నడుస్తున్నాయి. ఆరుట్ల దళంలో భద్రారెడ్డి చురుగ్గా ఉన్నాడు.తోటి దళ సభ్యులతో కలిసి సమరోత్సాహంతో ముందుకు నడుస్తున్నాడు.

## ఉద్యమ కార్యాచరణలో భాగంగా...

రైతులు చెల్లించాల్సిన భూమిశిస్తు, కట్టాల్సిన అబ్కారి పన్ను, కొలవాల్సిన లేవిగల్లా, ఇవి ఏవీ కూడా సర్కారుకు ప్రజలు ముట్టజెప్పకుండా భద్రారెడ్డి బృందం పల్లె పల్లె తిరిగి ప్రచార కార్యక్రమాలు నిర్వహించసాగింది..

భద్రారెడ్డి యువకుడు. పైగా చైతన్య వంతుడు. గుండెల నిండా ధైర్యంతో ఉన్నాడు. అందుకే చేస్తున్న ఉద్యమ కార్యాచరణకి మరింత పదును పెట్టాడు. తోటి ఉద్యమకారుడు అనుముల వెంకట నరసింహా రెడ్డితో కలిసి, నాయకత్వం అండదండలతో పల్లె పల్లెలో ''జైత్రయాత్ర'' కొనసాగించాడు. వాళ్ళు దాచిపెట్టుకున్న దస్తావేజుల్ని లాక్కొని కాల్చివేసాడు.

## ఆరుట్ల దళంలో

నిజాం వ్యతిరేక ఉద్యమం రోజు రోజుకు బలపడుతున్న క్రమంలో దళాల విభజన జరిగింది. భువనగిరి తాలూకా సంఘం దళనాయకునిగా ఆరుట్ల రాంచంద్రారెడ్డి ఎన్నికయ్యాడు. భద్రారెడ్డి ఆరుట్ల రామచంద్రారెడ్డి నేతృత్వంలోని దళంలో కీలక సభ్యుడిగా ప్రస్థానం మొదలెట్టాడు.


## నిషేధం

తలనొప్పిగా మారిన ఆంధ్రమహాసభ మీద, దాని ఆధ్వర్యంలో నడుస్తున్న సంఘాల మీద నిజాం ప్రభుత్వం నిషేధం విధించింది. ఆ సమయంలో దళాలు అజ్ఞాతవాసం అనుభవించాయి.

సర్కారును, దాని అదనపు సైన్యం రజాకార్లను ఎదిరించాలంటే ఉద్యమకారులతో ఆయుధ సామాగ్రీ తగినంతగా లేదు. ఈ పరిస్థితుల్లో భద్రారెడ్డి తన బృందంతో కలిసి... ఎవ్వరూ గుర్తించకుండా తలకు కొప్పేర కట్టుకుని వడిసెలు, బల్లాలు, బాకులు, రాళ్ళు నింపిన సంచులతో ప్రాణాలకు తెగించి రహస్యంగా రాత్రులు సంచరించేవాడు.

## ఆయుధ శిక్షణ - గేరెల్లా దాడులు

1947లో బెజవాడ ప్రజాశక్తి కార్యాలయం లో భద్రారెడ్డి మూడు నెలలు గెరిల్లా శిక్షణ పొందాడు.ఆయుధ శిక్షణ పొందిన తర్వాత బాధ్యత మరింత పెరిగింది. ఏ ప్రాంతంలో రజాకార్ల దాడులు ఉంటాయో ఆ ప్రాంతాలను భద్రారెడ్డి బృందం కనిపెట్టుకుని ఉండేది. దాడులకి ప్రతి దాడులు జరిపేది. గేరెల్లా దాడులతో రజాకార్లను



తరిమికొట్టేది. ఈ విషయమై భద్రారెడ్డి తన జీవిత చరిత్రలో ఈ కింది విధంగా చెప్పుకున్నాడు.

వడపర్తి జాగీరుదారు రజాకారు దుండు గలలో నెలల తరబడి పోరాటం చేసి గ్రామాలపై బడకుండా కాపాడగలిగితిమి. మాకు నిద్రాహారాలు కూడా సరిగా వుండేవి గాదు. ఏ రోజున ఎక్కడ వుంటామో కూడా తెలియదు. ఈ భయంకర పరిస్థితిలో మా ప్రాణాల కంటే ప్రజారక్షణే ప్రధానమని భావించేవాళ్ళం

## ఆయుధాల సేకరణ

నాటు తుపాకులు తమకు అందినప్పటికీ ఆధునిక ఆయుధాల అవసరం అనివార్యం అయ్యింది. ఈ పరిస్థితిలో శక్తివంతమైన ఆయుధాల సేకరణ కోసం భద్రారెడ్డి బృందం ప్రయత్నం చేసింది.

## వాసాలమర్రి దాడి

మెదక్ జిల్లా మెడిచల్ పరిధిలో ఉన్న వాసాలమర్రి గ్రామంలో లేవి గల్లా వసూలు కోసం వచ్చిన రజాకార్లు ధాన్యాన్ని లారీలకు ఎక్కిస్తున్నారు. భద్రారెడ్డి బృందానికి సమాచారం అందింది.

సైదాపురం దళనాయకుడు పిన్నెపురెడ్డి వెంకటరెడ్డి, తుర్కపల్లి దళ నాయకుడు ఆరుట్ల నరసింహారెడ్డి నాయకత్వంలో తోటి ఉద్యమకారుడు దుంబాల రాంరెడ్డితో కలిసి 200 మందిని సమీకరించుకుని భద్రారెడ్డి బృందం వాసాలమర్రి చేరుకుంది. దాడికి కేశవులు నాయకత్వం వహించాడు. దళాలను చూసి రజాకార్లు పారిపోయారు.

తహసీల్దార్, గిర్దావరు, ఇద్దరు జవాన్లు, కచేరి తలుపులు బిగించుకున్నారు. బయటి నుండి ఆంధ్రమహాసభకు జై నినాదాలు మిన్నంటున్నాయి. తహసీల్దార్ తుపాకీ పేలి మల్లయ్య అనే ఉద్యమ కారుడు కుప్పకూలాడు. భద్రారెడ్డిలో ఆవేశం పెరిగింది.దళాలు కూడా ఆగ్రహంతో ఊగిపోయాయి. మళ్ళీ దాడి నిర్వహించారు. కచేరికి నిప్పంటించారు. ఈ సందర్భాన్ని భద్రారెడ్డి చెబుతూ.. కచేరి లోపలున్న తహశీలుదారు ఇంటిలోని దూల మెక్కి వాసాలు విప్పి కప్పుమీద నిల్చి రైఫి లో కాల్చాలనుకున్నాడు .

ఈ అదును చూసి నేను ఒక రాయిని తీసికొని సూటి చూసి గట్టిగా విసిరినాను. అంతే అతని చేతిలో తుపాకి కిందపడింది . అది జపాను రైఫిల్ , మాకు ఒక మంచి ఆయుధం దొరికింది . నేను సంతోషంతో గంతులేసినాను . మాలో ధైర్యం మరింత నిండుకుంది

## వంగపల్లి రైల్వేస్టేషన్ పై దాడి

నిజాం సర్కారును వణికించాలంటే రక్షణ దళాలైన పోలీసులను రజాకార్లను భయపెట్టాలి. ఎదురు దాడులకు తమకు ఆయుధాలు కావాలి. ఈ నేపథ్యంలో ఒక పథకం ప్రకారం భువనగిరి పరిధిలోని యాదగిరిగుట్ట సమీపాన గల వంగపల్లి రైల్వే స్టేషన్ ని లక్ష్యంగా ఎంచుకున్నారు.. . ఇందులో భాగంగా ముందుగా భద్రారెడ్డి బృందం...బెజవాడకు వెళ్ళే ప్రయాణీకులుగా ఉపాయంగా వేషాలు మార్చింది. స్టేషన్ చేరుకుంది..

సాయంకాలం ఐదు గంటలు కావొస్తుంది అనగా స్టేషన్ కాపలా జవానులు కల్లు త్రాగడానికి ఊళ్ళోకి వెళ్లారు. స్టేషన్లో ఒక జవాను , స్టేషను మాష్టరు మాత్రమే వున్నారు .భద్రారెడ్డి బృందం ఇదే అదనుగా స్టేషన్ మీద దాడి జరిపింది.

స్టేషన్ మాస్టారుని జవానుని ఇద్దరినీ లౌక్యంగా తాళ్ళతో కట్టివేసి..... వాళ్ళతో ఉన్న మూడు రైఫిల్లు ఎత్తుకు వచ్చింది.. ఈ సంఘటనలో భద్రారెడ్డితో పాటుగా , పిన్నపురెడ్డి వెంకట్ రెడ్డి , దూదిపాల భూపాల్ రెడ్డి, బొప్పిడి శివారెడ్డి, నారాయణరెడ్డి, పసురమద్ల సాయిరెడ్డి, లెక్కల చంద్రారెడ్డి పాల్గొన్నారు. ❊

# సాయుధ పోరాటంలో రెడ్లు

## గంగసాని తిరుమల రెడ్డి

నిజాం మెడలు వంచిన మహోజ్వల పోరాటం...అస్తిత్వం కోసం ఆత్మవిశ్వాసమే ఆయుధమై చెలరేగిన పోరాటం... నెత్తుటి అత్తరులు ఏరులై పారినా...చీకటి తీతువులు మరణమై కూసినా... వెనుకడుగు వేయని వీరోచిత పోరాటం...

ఈ పోరాటంలో ఒరిగిన వీరులు ఎందరు? బతుకును ధైర్యంగా చావుకు రాసిచ్చిన ధీరులు ఎందరు? సవాళ్ల ముందు తలెత్తుకు నిలబడి తలలు తెగిపడ్డ యోధులు ఎందరు?అగ్గిబరాట గంగసాని తిరుమల్ రెడ్డి ! అతడే ఒక సైన్యం ! అతడే ఒక యుద్ధ నినాదం !



అవును ! అతడొక ఉక్కు కవచం! బిగించిన పిడికిలి ! మారణ హోమాలపై తిరగబడి మరణాన్ని దోసిళ్ళ కెత్తుకున్న నికార్సయిన దొరబిడ్డ !!!

### ఉన్నఊరు - కన్నవారు

వరంగల్ జిల్లా గబ్బెట గ్రామం ! ఆ గ్రామానికి అండ దండ నేనే అన్నట్టుగా ఊరి నడిబొడ్డున ఓ పెద్ద గడి. గడీల చరిత్రలో ఏమున్నది పీడన తప్ప అంటూ అన్నీ గడీలను ఒక గాట కట్టేసి నోరుపారేసుకునే వారి నోర్లు మూయించిన ఆ గడిలో ఓ పెద్దాయన... ! పేరు మంగారెడ్డి !అతడే ఆ ఊరి దొర ! ప్రజలు ఏక పక్షంగా దేవుడుగా భావించే ఓ ప్రజాబంధువు ! దొరస్వామ్య వ్యవస్థ ఒక దోపిడీ వ్యవస్థగా చెప్పబడిన కాలంలో ప్రజల కోసం బతికిన ఓ మానవతా ప్రతిరూపం మంగారెడ్డి భార్య అనసూయాదేవి.

ఈ దంపతులకు మొత్తం నలుగురు సంతానం. మొదటివాడు తిరుమల్ రెడ్డి. 11 ఏప్రిల్ 1931 లో జన్మించాడు. ఆతర్వాత మోహన్ రెడ్డి, సత్యపాల్ రెడ్డి విద్యాసాగర్ రెడ్డి లు జన్మించారు. మంగారెడ్డి సోదరుడు గోపాల్ రెడ్డి. గబ్బెట గోపాల్ రెడ్డిగా రాజకీయాల్లో చిరపరిచితుడు. జనగామ శాసనసభ్యుడుగా కమ్యూనిస్టు పార్టీ తరుపున పనిచేసారు. వీరి భార్య ఆండాళమ్మ. సాయుధ పోరాట సమయంలో ఆయుధాల సేకరణలో ఆండాళమ్మ సమర్థవంతమైన పాత్ర పోషించింది.

### ఉద్యమాల ఉగ్గుపాలు

తిరుమల్ రెడ్డి బాల్యం నుండి కూడా విలక్షణమైన వ్యక్తిత్వం కలవాడు. దొరబిడ్డగా కాచ్చరాల్లో తిరుగుతున్నప్పటికీ, ఇంట్లో పనివాళ్ల పిల్లలతో కలిసిపోయి ఆడిపాడేవాడు. ఇంట్లో పెద్దవాళ్ళు కూడా తిరుమల్ రెడ్డి తీరును వారించలేదు. ఆ ఇంట్లో ఎవ్వరికి ఎక్కువ తక్కువ భావనలు లేవు. కాబట్టే తిరుమల్ రెడ్డి తనకు ఊహ తెలియని వయసు నుండే ప్రజల మనిషిగా అందరివాడుగా అందరి మధ్య పెరిగి పెద్దవాడు

అయ్యాడు.

తిరుమల్ రెడ్డి విద్యాభ్యాసం విషయానికి ... జనగామలో ప్రిన్స్ టను విద్యాసంస్థల్లో ఆంగ్ల మాధ్యమంలో వీరి ప్రాథమిక విద్య కొనసాగింది. తర్వాత ఉత్తర్ ప్రదేశ్ అలీఘడ్ విశ్వవిద్యాలయంలో గ్రాజువేషన్ కోర్సులో ప్రవేశం పొందారు. ఇదే సమయంలో సాయుధపోరాటానికి రావి నారాయణ రెడ్డి బద్దం ఎల్లారెడ్డి, మఖ్దుమ్ మోహిద్దిన్ ఆధ్వర్యంలో ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది.

ప్రజలు పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధమయ్యారు. ఊర్లకు ఊర్లు ముందుకు కదిలాయి. ఈ పరిస్థితుల్లో ఉత్తర్ ప్రదేశ్ నుండి వెనక్కి వచ్చాడు తిరుమల్ రెడ్డి. తిరుమల్ రెడ్డి ఎందుకు అర్ధాంతరంగా వెనక్కి వచ్చాడు? అక్కడ ఏం జరిగింది? కళాశాలలో సమస్యా? ఇవేమీ ఎవ్వరికి అర్థం కాలేదు. ... తనకొడుకు ఉద్యమ జెండా ఎత్తి పోరుబాటకు సిద్దమై కదిలివచ్చాడని.... తండ్రి మంగారెడ్డి మాత్రం పసిగట్టాడు.

అప్పటికి గ్రామాల్లో పరిస్థితులు అట్టుడుకుతున్నాయి. రజాకార్లు రెచ్చిపోతున్నారు. విచక్షణ మరిచి పైశాచికంగా ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారు. హత్యలు, దోపిడీలు, మానభంగాలు, సజీవదహనాలు, ఒక్కటేమిటి... తమకు ఏ వికృతం తోస్తే ఆ క్రమంలో రెచ్చిపోతూ తెలంగాణ నేలను రక్తసిక్తం చేస్తున్నారు. రజాకార్ల దాష్టీకానికి సామాన్య ప్రజలు ఒక్కరే కాదు, గ్రామాల్లో కొందరు నిజాం వ్యతిరేక దొరలు భూస్వాములు కూడా బలి అవుతున్నారు. ఈ పరిస్థితుల్లో తన కొడుకు తిరుమల్ రెడ్డి పోరుబాటకు సన్నద్ధం కావడం మంగారెడ్డిని భయపెట్టలేదు. కొడుకు నిర్ణయానికి గర్వంతో ఉప్పొంగిపోయాడు.

తిరుమల్ రెడ్డి పుట్టిన సమయానికి కొంచం అటుఇటుగా దొరస్వామ్య వ్యవస్థ మీద మెల్లగా వ్యతిరేక పవనాలు వీచాయి. ఈ నేపథ్యంలో తిరుమల్ రెడ్డి బాల్యం నుండే తెలంగాణ పరిస్థితుల్ని ఆకళింపు చేసుకుంటూ బతికాడు . ఆనాటి సామాజిక వ్యవస్థలో వేళ్లూనుకు పోయిన వెట్టి, పేదరికం, అవిద్య, బానిసత్వం, ఇవన్నీ తిరుమల్ రెడ్డిని చిన్ననాటి నుండే కలిచి వేసాయి. ఇందుకు ఉదాహరణగా తిరుమల్ రెడ్డి బాల్యంలో జరిగిన ఒక సంఘటన గుర్తుకు చేసుకుంటే... ??

మంగారెడ్డి గడి నిత్యం వచ్చిపోయే జనాలతో ఉద్యమకారులతో నిండి ఉండేది. వచ్చిన అందరినీ పేరు పేరున పలకరించే తత్త్వం మంగారెడ్డిది. పలకరించడం ఒక్కటే కాదు, వచ్చిన అందరికీ భోజనం కూడా చూసుకుంటాడు. ఇటువంటి వాతావరణంలో తిరుమల్ రెడ్డి కూడా చిన్ననాటి నుండే తోటి పేదపిల్లలకు తన సహాయ సహకారాలు అందించేవాడు. ఒకానొక రోజు చిరిగిపోయిన చొక్కా ధరించి గడికి వచ్చిన ఓ పిల్లవాడికి, ఇంట్లో పెట్టెలో ఉన్న తన కొత్త చొక్కాను తీసుకువచ్చి ఇచ్చాడు. ఇక్కడ విషయం ఏమిటంటే ఆ చొక్కా ఇంకా ఒక్కసారి కూడా తొడుక్కోలేదు. అట్లాగే కుటుంబ సభ్యులతో కలిసి ఓ రోజు కచ్చరంలో వెళున్నప్పుడు దారి మధ్యలో కాళ్లకు చెప్పులు లేకుండా తల్లితో కలిసి నడుస్తున్న ఓ పిల్లవాడు కనిపించాడు. అప్పుడు కచ్చరం ఆపి ఆ తల్లికొడుకుల్ని ఎక్కించుకునే పరిస్థితి లేదు. ఇట్లాగని తల్లీకొడుకుల్ని చూస్తూ బాధ పడుతూ కూర్చోకుండా, తన జోళ్లను తీసి ఆ పిల్లవాడి ముందుకు తొడుక్కోమని విసిరేసాడు.

ఇట్లాంటి ఘటనలు తిరుమల్ రెడ్డి జీవితంలో చాలా ఉన్నాయి అని చెప్పవచ్చు. మొత్తానికి ఈ చిన్నచిన్న సంఘటనలు తిరుమల్ రెడ్డి ఉదార మనస్తత్వానికి పెద్ద ఉదాహరణలే అని చెప్పవచ్చు.

### ఉద్యమానికి అంకితం

తిరుమల్ రెడ్డి అలీఘడ్ విశ్వ విద్యాలయం నుండి తిరిగి రావడానికంటే ముందు, అనుకోని ఒక సంఘటన జరిగింది. ఉద్యమకారుడు నల్లా నరసింహులు మంగారెడ్డితో నీ కుమారులు కూడా ఉద్యమంలోకి వస్తే బాగుంటుంది అనే అభిప్రాయాన్ని వెలిబుచ్చడం జరిగింది. అప్పుడు మంగారెడ్డి నరసింహులు ఆహ్వానాన్ని మనసారా ఆహ్వానించాడు.

అంతేకాదు తన కుమారుడిని అలీఘడ్ విశ్వవిద్యాలయం నుండి రప్పించి ఉద్యమం తర్వాత మళ్ళీ పంపించాలని నిర్ణయం తీసుకున్నాడు.కానీ ఆ నిర్ణయాన్ని ఇంకా కుమారుడి వరకు తీసుకువెళ్ళనే లేదు కాని ఆహ్వానం అందినట్టుగా తిరుమల్ రెడ్డి సాయుధపోరాటం ప్రకటన తెలిసి తన వంతు కర్తవ్యం కోసం వెనక్కి వచ్చాడు. తిరుమల్ రెడ్డి అచంచలమైన దేశభక్తికి, నిస్వార్థమైన ప్రజాసేవకు, ఇంతకంటే వేరే నిదర్శనాలు అవసరం లేవు.

తిరుమల్ రెడ్డి ఉత్తర్ ప్రదేశ్ నుండి తిరిగివచ్చిన కొన్నాళ్ళకు కమ్యూనిస్టుల సమావేశం జరిగింది. ఆ సమావేశంలో మంగారెడ్డి తన కుమారుడిని సాయుధపోరాటానికి అంకితం చేస్తూ వేదిక మీద నుండి ప్రకటన చేసాడు. సభ హర్షధ్వానాలు చేసింది. అందరి ఆశీస్సులు అందుకుంటూ తిరుమల్ రెడ్డి చేయి పిడికిలెత్తి పైకి లేచింది. అదే క్షణంలో **పోరాటంలో చావు ఎదురైతే నిర్భయంగా స్వీకరిస్తాను తప్ప శత్రువు ముందు మోకరిల్లను** అంటూ ఆత్మవిశ్వాసంతో అతడి గుండె నినదించింది. అప్పుడు అతడి వయసు 16-17 సంవత్సరాలు మాత్రమే.

### దళ కమాండర్‌గా...

తిరుమల్ రెడ్డి చురుకుదనం, పరిపక్వత, చతురత, అంకితభావం,లోతైన ఆలోచనాశక్తి, లౌకికం, తార్కికం అవగాహన, అబ్బురపరిచే వ్యవహారశైలి , ఇవన్నీ ఆంధ్రమహాసభ అగ్ర నాయకత్వాన్ని బాగా ఆకట్టుకున్నాయి. అందుకే పోరాటంలో చేరిన కొద్దికాలానికే దేవరుప్పుల ప్రాంతానికి దళ కమాండర్ గా తిరుమల్ రెడ్డి నియమించబడ్డాడు.

తిరుమల్ రెడ్డి రచించే వ్యూహ ప్రతివ్యూహాలు, పన్నాగాలు, ఎత్తులు పై ఎత్తులు, రజాకార్లకు నిజాం పోలీసులకు మాత్రమే కాదు నిజాం సానుకూల కొందరు దొరలకు కూడా కంటి మీద కునుకు లేకుండా చేయసాగాయి. తిరుమల్ రెడ్డి వ్యూహారచన ఎంత పకడ్బందిగా ఉంటుందో గమనిస్తే... అప్పట్లో రజాకార్లలో కొందరు హిందువులు కూడా అనివార్యంగా కొనసాగారు. వీళ్ళలో కొందరు దొరల సానుకులస్థులు కాగా, మరి కొందరు బలవంతంగా కొనసాగిన వాళ్ళు. ఈ క్రమంలో తిరుమల్ రెడ్డి తన నమ్మకస్థుల్ని రజాకార్లలోకి పథకం ప్రకారం పంపించాడు. ఒక రకంగా వీళ్ళు తిరుమల్ రెడ్డికి కోవర్టులు. ఈ కారణంగా రజాకార్ల కదలికల మీద తిరుమల్ రెడ్డికి ఎప్పటికప్పుడు స్పష్టమైన సమాచారం ఉండేది. అందుకే రజాకార్లు వస్తున్న దారుల్లో గోతులు తవ్వించి నిలువరించేవాడు.

ఈ క్రమంలోనే ఒకసారి నిజాం పోలీసులు ఒక రాత్రివేళ దేవరుప్పుల ప్రాంతం మీదకు దాడులు నిర్వహించబోతున్నారనే సమాచారం తెలుసుకుని, ఆ పోలీసులను దారి మళ్లించడం కోసం సమీపంగా ఉన్న అడవుల్లో దివిటీలు పెట్టించాడు. దివిటీలు చూసి అక్కడ సంగపోళ్లు సమావేశం అయ్యారనుకుని పోలీసులు అడవుల్లోకి బయలుదేరారు.

ఇంకేముంది... దారెంబడి తవ్వి పెట్టిన గోతుల్లో పోలీసుల వాహనాలు పడిపోయాయి. అట్లాగే విస్నూరు దేశ్ ముఖ్ రాపాక రామచంద్రారెడ్డి కుమారుడు బాబుదొరను కూడా తిరుమల్ రెడ్డి బోల్తా కొట్టించాడు.

**వివరాల్లోకి...**

దేవరుప్పులలో ఆంధ్రమహాసభ ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో పాటుగా ఎర్ర జెండాలు ఎగిరాయి. ఎర్ర జెండాలు పీకి తగలబెట్టించే ఉద్దేశ్యంతో కడవెండి నుండి బాబుదొర తన అనుచరులతో దేవరుప్పుల వచ్చాడు.

ఆ గ్రామం తమ అధీనంలో ఉన్నది కాబట్టి దొరవారి ఆజ్ఞగా ఇండ్ల మీద ఎగిరిన ఎర్ర జెండాలు దింపాల్సిందిగా అధికారికంగా చాటింపు వేయించాడు. విషయం తెలిసిన తిరుమల్ రెడ్డి అప్రమత్తుడయ్యాడు. ఆ ఊరు మొత్తం సంగపోళ్ల పక్షాన ఉన్నాదనే నిజాన్ని ప్రత్యక్షంగా బాబుదొరకు అర్థం అయ్యేలా తెలియజెప్పా లనుకున్నాడు. ఇక ఆలస్యం చేయలేదు రాత్రికి రాత్రే ఊరు మొత్తం దారుల వెంబడి ఎర్ర జెండాలు కట్టించాడు. బాబుదొర అదే ఊర్లో మల్లు స్వరాజ్యం మేనమామ.... తమ సానుకులస్థుడు ఐన భేతి కృష్ణారెడ్డి ఇంట్లో ఆ రాత్రికి బస చేసాడు.

తెల్లవారే సరికి ఇండ్ల మీద ఏ ఒక్క జెండా తొలగలేదు సరి కదా.... దారుల వెంబడి ఎర్ర జెండాలు చూసి ఒక్కసారిగా ఉడికిపోయాడు. ఇట్లా తిరుమల్ రెడ్డి తనదైన చతురతను తన పోరాట జీవితం పొడవునా ప్రదర్శించాడు.

తిరుమల్ రెడ్డికి వైద్యం తెలుసు. తన దళంలో ఎవ్వరికి ఏ అనారోగ్యం సోకినా గుర్తించి మందులు రాసిచ్చేవాడు. అత్యవసరం అనుకుంటే మారువేషం ధరించి, దళ సభ్యుల్ని ఆసుపత్రికి స్వయంగా తీసుకు వెళ్ళేవాడు. అంతే కాదు, మారు వేషం ధరించి గ్రామాల్లో సంచరించడం తిరుమల్ రెడ్డికి ఒక అలవాటు.

దళ కమాండర్ గా ఉన్నప్పుడే తమకు సంబంధించిన పొలాల్ని చాలా వరకు పేదలకు పంచి అందరికీ ఆదర్శంగా నిలిచాడు. ఇన్ని పరిస్థితుల నేపథ్యంలో నిజాం ప్రభుత్వం తిరుమల్ రెడ్డిపై ఓ కన్నేసింది. అతడిపై, అతడి కుటుంబంపై కనిపిస్తే కాల్చివేత ఆజ్ఞలను జారీ చేసింది. అప్పటికి తిరుమల్ రెడ్డి పెద్ద తమ్ముళ్లు మోహన్ రెడ్డి, సత్యపాల్ రెడ్డిలు కూడా ఉద్యమబాటలోనే ఉన్నారు. . ప్రభుత్వ నిషేదాజ్ఞలు నేపథ్యంలో అందరూ అజ్ఞాతంలోకి వెళ్లారు.

ధర్మానికి, న్యాయానికి, త్యాగాలకు, మారుపేరైన తిరుమల్ రెడ్డి కుటుంబం.... అజ్ఞాతంలోకి వెళ్లే ముందు తమ ఫోటోల ఆధారంగా నిజాం సర్కారు తమను గుర్తించే అవకాశం ఉన్నది కాబట్టి... ఫోటోలను సమూలంగా తగులబెట్టేసింది. తమ ఆనవాళ్లు లేకుండా అపురూప జ్ఞాపకాలను నిర్ధాక్షిన్యంగా దూరం చేసుకుంది. కాబట్టే ప్రస్తుతం తిరుమల్ రెడ్డి కుటుంబానికి సంబందించిన చిత్రాలు ఎక్కువగా లభ్యం కావడం లేదు. గబ్బెటలో శిథిలావస్థకు చేరిన గడిని అవకాశం ఉండి కూడా ఈ కుటుంబం పునరుద్దరించలేదు. పెత్తందారీ వ్యవస్థకు ప్రతి రూపమైన గడిని సైతం ఆనవాళ్లు లేకుండా కూల్చివేయించారు. సామాన్యుల్లో ఒకరిగా జీవిస్తూనే ప్రజాసేవ చేసుకుంటూ సాధారణ జీవితం గడపాలని ప్రతిక్షణం పరితపించారు.

పోరుబాటలో ఉన్నప్పుడే తిరుమల్ రెడ్డికి సంబంధం కుదిరింది. ఒకరిని ఒకరు మనసారా నచ్చుకున్నారు. కానీ వివాహం జరుగలేదు. పోరాట ఉధృతి, అంతలోనే అజ్ఞాతం, ఈ కారణాల చేత వివాహం తర్వాత జరిపించాలని నిర్ణయించుకున్నారు.

## నెత్తురోడిన వీరుడి దేహం :

మార్చ్ 9, 1948...సముద్రాల ప్రాంతం ! గత నాలుగు రోజుల నుండి తిరుమల్ రెడ్డిని జ్వరం సతాయిస్తున్నది. అయినప్పటికీ భరించుకున్నాడు. కానీ ఆరోజు పూర్తిగా లేవలేని పరిస్థితి దాపురించడంతో విశ్రాంతి కోసం మొక్కజొన్న చేనులో ఓ చెట్టునీడన నడుం వాల్చాడు. పక్కనే 303 రైఫిల్ ఉన్నది.

మనిషి పూర్తిగా నిరసించి ఉన్నాడు. అయినప్పటికీ ఎప్పుడెప్పుడు లేచి పోరుబాటలో ఉరకాలా అని అతడి మనసు ఆతృత పడుతున్నది. మెదడు రేపటి పన్నాగాలను ఆలోచిస్తున్నది. . కానీ మృత్యువు మాత్రం అతడిని మింగేయాలని మాటేసి

ఉన్నది.

ఇంతలో చేనులో ఏదో అలికిడి అయ్యింది. అంత జ్వరంలోనూ ఆతడు ఒక్కసారిగా అప్రమత్తుడు అయ్యాడు. ఎవరా అన్నట్టుగా చేనులోకి గుచ్చి చూసాడు. అలికిడి శబ్దం దగ్గరవుతున్నది. వచ్చింది శత్రువులా... ఉద్యమకారులా... కూలీలా... పశువులా... మరేమైనా అడవి జంతువులా... ఇవేమీ అతడికి అర్థం కాలేదు. అయినప్పటికీ ఆత్మరక్షణగా తుపాకిని చేతిలోకి తీసుకుంటూ లేచి నిలబడ్డాడు. అటూ ఇటూ చూసాడు. అంతలోనే అతడికి తనను నలువైపులా నుండి చుట్టుముడుతున్న శత్రుసేన కనిపించింది. ముందు వరసలో అమ్మాయిలు ఉన్నారు. వెనుక పోలీసులు ఉన్నారు. అందరూ తుపాకులు ఎక్కుపెట్టి ఉన్నారు. ఇక తప్పించుకునే మార్గం లేదు. అయినా తిరుమల్ రెడ్డి కళ్లల్లో భయం లేదు... శరీరంలో వణుకు లేదు...

చెదరని ఆత్మవిశ్వాసం... తొణకని ఆత్మస్థయిర్యం... అతడి నిలువెత్తున కవచమై అలరిస్తుంటే ఠీవిగా అట్లాగే నిలబడిపోయాడు. పోలీసులు తిరుమల్ రెడ్డిని చుట్టుముట్టారు. మొక్కజొన్న చేనులోంచి బయటకు ఈడ్చుకు వచ్చారు. ఆ తాకిడికి దెబ్బలకు వీరుడి శరీరం నెత్తురోడింది. అయినప్పటికీ అతడిలో మార్పులేదు. అదే ఆత్మస్థయిర్యం అణువణువూ తొణికిసలాడింది.

సముద్రాల గ్రామం వెలుపలికి తిరుమల్ రెడ్డిని పట్టి ఈడ్చుకు రాగానే, అప్పటికే వార్త దావానలంలా ఊరంతా పాకింది. జనాలు తండోపదండలుగా అక్కడికి పరుగెత్తుకొస్తున్నారు. వాళ్లిప్పుడు పోలీసులకు భయపడటం లేదు. తమ వీరుడి కోసం కన్నీరు మున్నీరు అవుతూ రోదిస్తున్నారు. పోలీసులు ఎవ్వరిని దగ్గరకు రానివ్వడం లేదు. దగ్గరగా వస్తే కాల్చేస్తామని భయపెట్టడం మొదలెట్టారు. అయినాగానీ జనాలు వెనక్కి తగ్గలేదు. తమ వీరుడిని వదిలి పెట్టమని, అతడికి బదులుగా తమ ప్రాణాలు తీసుకోమని, దూరం నుండే ఏడుస్తూ వేడుకోవడం మొదలెట్టారు. జనాల అభిమానానికి తిరుమల్ రెడ్డి ఒక్కసారిగా చలించిపోయాడు. కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా నినాదాలు చేయాలని, ప్రజలచేత కూడా చేయించాలని, క్షణం క్షణానికి దెబ్బల ధాటిని పెంచసాగారు. అవల్దార్ ఆదేశం మేరకు పోలీసులు ఇక తిరుమల్ రెడ్డిని అక్కడి నుండి ముందుకు లాక్కెళుతూ... కొడుతూ... సముద్రాల గ్రామం మొత్తం ఊరేగించారు. ఆ తర్వాత గబ్బెట ఇప్పగూడెం, అక్కపల్లి గూడెం వంటి మొత్తం పది గ్రామాల్లో తిరుమల్ రెడ్డిని కొడుతూ ఊరేగించారు.

చివరకు తమ క్యాంపు కార్యాలయం ఉన్న కాంచనపల్లి వద్దకు తీసుకెళ్లారు. ఊరేగింపు వెనకాలే పరుగెడుతూ గుండెలు బాదుకోవడం మొదలెట్టారు. వాతావరణం భయానకంగా మారిపోయింది. ప్రజల దుఃఖంతో పరిసరాల్లో ప్రతిధ్వనించడం మొదలెట్టింది.

పోలీసులు కాంచనపల్లి వాగు వద్దకు తిరుమల్ రెడ్డిని తీసుకువెళ్లి, అక్కడ ఒక మోటురాయికి కట్టేశారు. గుండు గీశారు. తమ దెబ్బల తాకిడికి అప్పటికే అతడి దుస్తులు చిరిగి ఉన్నాయి. రక్త సిక్తమై ఉన్నాయి. తెల్లని పంచెకట్టు, చొక్కా, పూర్తిగా ఎరుపు రంగులోకి మారి ఉన్నాయి అంటే అతడి శరీరం పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఈ స్థితిలో అతడి శరీరం పూర్తిగా ఒరిగి ఉన్నది. చావు అంచుల్లో నిలబడి ఏ క్షణంలోనో

మరణాన్ని స్వీకరించడానికి నిర్భయంగా సిద్ధమై కనిపిస్తున్నది. కర్కశ పోలీసులు ఇక ఆగలేదు.

ప్రజల సాక్షిగా... ప్రకృతి సాక్షిగా...

తిరుమల్ రెడ్డిపై కాల్పుల వర్షం కురిపించారు.

## వీరుడికి చరిత్రలో చోటు లేదా...?

సాయుధపోరాటం వక్రీకరించబడింది. వీరులు కానీ వాళ్ళు విగ్రహాలు అయ్యారు. నిజమైన వీరులు మాత్రం మరుగున పడిపోయారు. ఒక్క తిరుమల్ రెడ్డి మాత్రమే కాదు, వందలాది వీరుల త్యాగానికి చరిత్రలో చోటు దక్కలేదు. రాపాక వంటి దొరలను కమ్యూనిస్టులు వ్యక్తిగతంగా లక్ష్యం చేసుకోవడం మూలానా, నిజమైన వీరుల చరిత్రకు ప్రాధాన్యత లేకుండా పోయింది. అబద్ధాల చరిత్రలను అందలం ఎక్కించడం జరిగింది. ఇది శోచనీయం.

తిరుమల్ రెడ్డి వంటి త్యాగధనులనులను ప్రభుత్వం గుర్తించాలి. వారి చరిత్రను పాఠ్యాంశాలుగా ముద్రించాలి. వర్గ, వర్ణ, వివక్షలోంచి కాకుండా త్యాగాల చరితలోంచి నిజాల్ని ఒడిసి పట్టి చరిత్రలను తిరగరాయాలి.



ప్రియములేని విందు పిండివంటల చేటు
భక్తిలేని పూజ పత్రి చేటు
పాత్రమెఱుగనీవిబంగారు చేటురా
విశ్వదాభిరామ! వినుర వేమ!

**తాత్పర్యం:** ప్రేమ లేని అన్న సంతర్పణము నందు పిండివంటకము వ్యర్థము. బంగారము అపాత్రతగల దానిచ్చి సొమ్ములు చేయమంటే బంగారము వన్నె తగ్గును. ఆ రీతిగానే దేవునిపై గురిలేని పూజ పత్రి పరమ వ్యర్థమని అర్థము.



ఎరుగ వాని దెలుప నెవ్వడైనను జాలు
నొరుల వశముగాదు ఓగుదెల్ప
యేటివంక దీర్ప నెవ్వరి తరమయా?
విశ్వదాభిరామ! వినుర వేమ!

**తాత్పర్యం:** తెలుసుకోవాలనే జిజ్ఞాసగలవారికి తెలియజెప్పడం అందరికీ సులభమే. తాను పట్టిన కుందేలుకి మూడే కాళ్ళు అని వాదించటం మూరు?ని సహజ లక్షణం. అలాంటి వాడికి తెలియజెప్పటం ఎవరి తరం కాదు. ఏటికుండే ప్రకృతి సిద్ధమైన వంపును సరిచేయటం ఎవరికీ సాధ్యం కాదు. అలాగే మూరు?డిని కూడా సరిచేయలేము.

అసువినాశమైన నానంద సుఖకేళి
సత్యనిష్ఠపరుని సంతరించు
సత్యనిష్ఠజూడ సజ్జన భావంబు
విశ్వదాభిరామ! వినుర వేమ!

**తాత్పర్యం:** సత్యనిష్టాగావరుడు తన ప్రాణాలు పోగొట్టుకోవడానికైనా ఆనందంగా సిద్ధపడతాడుగానీ, అసత్యమాడటానికి మాత్రం అంగీకరించాడు. అటువంటి సత్యవంతుడే సజ్జనుడు. పూజ్యుడు, చిరస్మరణీయుడు. దీనికి హరిశ్చంద్రుడే తార్కాణం.

# దీపావళి శుభాకాంక్షలుతో...

భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా వెలుగొందేవి భారతీయ పండుగలు. వాటిలో ఆనంద ఉత్సాహాలతో జాతి, కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండుగే దివ్య దీప్తుల దీపావళి. జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి. నరకాసురుడనే రాక్షసుడిని సంహరించిన మరుసటి రోజు అతడి పీడ వదిలిన ఆనందంలో ప్రజలు దీపావళి చేసుకుంటారని పురాణాలు చెబుతున్నాయి.

అలాగే లంకలోని రావణుడిని సంహరించి శ్రీరాముడు సతీసమేతంగా అయోధ్యకు తిరిగి వచ్చినపుడు కూడా ప్రజలు ఆనందోత్సవాల మధ్య దీపావళిని జరుపుకున్నారని రామాయణం చెపుతోంది. చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారు. దీపమాళికల శోభతో వెలుగొందే గృహం గణాలు, ఆనంద కోలాహలంతో వెల్లివిరిసే ఆబాల గోపాలం, నూతన వస్త్రాల రెపరెపలు, పిండివంటల ఘుమఘుమలు, బాణసంచా చప్పుళ్ళు, ఈ దివ్య దీపావళి సోయగాలు. ఈ పండుగ ప్రతియేటా ఆశ్వయుజ అమావాస్య రోజున వస్తుంది. దీపాల పండుగకు ముందు రోజు ఆశ్వయుజ బహుళ చతుర్థశి. దీన్ని నరక చతుర్థశిగా జరుపుకుంటారు.

### దీపాలంకరణ, లక్ష్మీ పూజ

**దీపం జ్యోతిః పరంబ్రహ్మ దీపం సర్వతమోపహమ్**
**దీపేన సాధ్యతే సర్వమ్ సంధ్యా దీప నమో,స్తుతే**

దీపజ్యోతిని పరబ్రహ్మ స్వరూపంగా, మనోవికాసానికి, ఆనందానికి, నవ్వులకు, సజ్జనత్వానికి, సద్గుణ సంపత్తికి నిదర్శనంగా భావిస్తారు. మహిళామణులంతా ఆశ్వీయుజ బహుళ చతుర్దశి నుండి కార్తీక మాసమంతా సంధ్యా సమయంలో మట్టి ప్రమిదలలో దీపాలను వెలిగిస్తారు. చివరకు ఈ దీపాలను ముత్తయిదువులు కార్తీక పౌర్ణమికి సముద్ర స్నానాలను ఆచరించి జీవనదులలో వదులుతారు.

ఇవి సౌభాగ్యానికి, సౌశీల్యానికి, సౌజన్యానికి ప్రతీకలుగా భావిస్తారు. పైగా ఈ దీపావళి శరదృతువులో అరుదెంచటం విశేషం. మనోనిశ్చలతకు, సుఖశాంతులకు అనువైన కాలమిది. దీపాలపండుగ అయిన దీపావళి రోజున మహాలక్ష్మీ పూజను జరుపుకోవడానికి ఓ విశిష్టత





ఉంది.

పూర్వం దుర్వాస మహర్షి ఒకమారు దేవేంద్రుని ఆతిథ్యానికి సంతసించి, ఒక మహిమాన్వితమైన హారాన్ని ప్రసాదించాడు. ఇంద్రుడు దానిని తిరస్కార భావముతో తన వద్దనున్న ఐరావతం అను ఏనుగు మెడలో వేస్తాడు అది ఆ హారాన్ని కాలితో తొక్కివేస్తుంది. అది చూచిన దుర్వాసనుడు ఆగ్రహము చెంది దేవేంద్రుని శపిస్తాడు. తత్ఫలితంగా దేవేంద్రుడు రాజ్యమును కోల్పోయి, సర్వసంపదలు పోగొట్టుకుని దిక్కుతోచక శ్రీహరిని ప్రార్థిస్తాడు.

ఈ పరిస్థితిని గమనించిన శ్రీ మహావిష్ణువు దేవేంద్రుని ఒక జ్యోతిని వెలిగించి దానిని శ్రీ మహాలక్ష్మీ స్వరూపంగా తలచి పూజించమని సూచిస్తాడు. దానికి తృప్తిచెందిన లక్ష్మీదేవి అనుగ్రహంతో తిరిగి త్రిలోకాధిపత్యాన్ని, సర్వసంపదలను పొందాడని పురాణాలు చెబుతున్నాయి.



ఆ సమయంలో శ్రీ మహావిష్ణువు చెంతనే ఉండే మహాలక్ష్మీదేవిని ఇంద్రుడు ఇలా ప్రశ్నించాడు. తల్లి నీవు కేవలం శ్రీహరి వద్దనే ఉండటం న్యాయమా? నీ భక్తులను కరుణించవా? అంటాడు. దీనికి ఆ మాత సమాధానమిస్తూ.. త్రిలోకాధిపతీ..” నన్ను త్రికరణ శుద్ధిగా ఆరాధించే భక్తులకు వారి వారి అభీష్టాలకు అనుగుణంగా మహర్షులకు మోక్షలక్ష్మీ రూపంగా, విజయాన్ని కోరేవారికి విజయలక్ష్మీగా, విద్యార్థులు నన్ను ఆరాధిస్తే విద్యాలక్ష్మీగా, ఐశ్వర్యాన్ని కోరి ఆరాధించేవారికి ధనలక్ష్మీగా, వారి సమస్త కోరికలు నెరవేర్చే వరలక్ష్మీదేవిగా ప్రసన్నురాలౌతానని’’ సమాధానమిచ్చింది. అందుచేత దీపావళి రోజున మహాలక్ష్మిని పూజించేవారికి సర్వసంపదలు చేకూరుతాయని విశ్వాసం.

## నరక చతుర్దశి

ఆశ్వయుజ బహుళ చతుర్దశి నరక చతుర్దశిగా ప్రసిద్ధి పొందింది. నరకాసురుడు నే రాక్షసుడు చెలరేగి సాధు జనాలను పీడిస్తూ దేవ, మర్త్య లోకాలలో సంక్షోభాన్ని కలిగిస్తుంటాడు.

కృతయుగంలో హిరణ్యాక్షుని వధించిన వరాహస్వామికి, భూదేవికి అసుర సంధ్యా సమయంలో జన్మిస్తాడు నరకుడు. అతడు లోక కంటకుడైనా మహావిష్ణువు వధించరాదని, తల్లియైన తన చేతిలోనే మరణించేలా వరం పొందుతుంది భూదేవి. మహావిష్ణువు ద్వాపర యుగంలో శ్రీకృష్ణ భగవానునిగా అవతరించినప్పుడు భూదేవి సత్యభామగా జన్మిస్తుంది. అప్పటికి నరకాసురుడు లోక కంటకుడై చేస్తున్న అధర్మకృత్యాలను అరికట్టడానికి సత్యభామా సమేతంగా తరలి వెళ్తాడు శ్రీకృష్ణుడు.

వారి మధ్యజరిగిన భీకర సంగ్రామంలో భూదేవి అంశ అయిన సత్యభామ శరాఘాతాలకు మరణిస్తాడు నరకుడు. తన పుత్రుని పేరైనా కలకాలం నిలిచి ఉండేలా చేయమని సత్యభామ ప్రార్థించడంతో ఆ రోజు నరక చతుర్థశిగా పిలువబడుతుందని వరం ప్రసాదిస్తాడు శ్రీకృష్ణుడు. నరకుని చెరనుండి సాధుజనులు,’ పదహారువేలమంది రాజకన్యలు

విడిపించబడ్డారు, ధర్మం సుప్రతిష్ఠమైంది.

నరకాసురుని పీడ విరగడైందన్న సంతోషంతో ఆ మరుసటి రోజు ప్రజలు సంబరాలు జరుపుకుంటారు. ఈ సంబరాలు జరుపుకునే రోజు అమవాస్య కావడంతో, చీకటిని పారద్రోలుతూ ప్రజల దీపాలతో తోరణాలు వెలిగించి, బాణాసంచా కాల్చి వేడుక చేసుకున్నారు. కాలక్రమంలో అదే దీపావళి పర్వదినంగా మారింది.

## వెలుగుల దీపావళి


సాయంత్రం ప్రదోష సమయంలో దీపాలు వెలిగించి, ముందుగా పిల్లలు దక్షిణ దిశగా నిలబడి దీపం వెలిగించడాన్ని ఉల్కాదానం అంటారు. ఈ దీపం పితృదేవతలకు దారి చూపుతుందని శాస్త్రాలు చెబుతున్నాయి. ఆ దీపం వెలిగించిన తరువాత కాళ్ళు కడుక్కుని ఇంటిలోపలకు వచ్చి తీపి పదార్థం తింటారు. అటు తరువాత పూజాగృహంలో నువ్వులనూనెతో ప్రమిదలు వెలిగించి దీపలక్ష్మికి నమస్కరించి కలశంపై

లక్ష్మీదేవిని అవాహన చేసి విధివిధానంగా పూజిస్తారు. పూజానంతరం అందరూ ఉత్సాహంగా బాణాసంచా కాల్చడానికి సంసిద్ధులౌతారు. చిచ్చుబుడ్లు, విష్ణుచక్రాలు, భూచక్రాలు, మతాబులు, కాకరపు వ్వొత్తులు, కళ్ళు మిరుమిట్లుగొలుపుతుంటే మరో ప్రక్క సీమటపాకాయ ధమధమ ధ్వనులతో మ్రోగుతుంటాయి ఈ విధంగా బాణాసంచా కాల్చడానికి ఒక ప్రయోజనం చెప్పబడింది పురాణాలలో, ఆ వెలుగులో, శబ్దతరంగాలలో దారిద్ర్య దు:ఖాలు దూరంగా తరిమి వేయుబడి లక్ష్మీకటాక్షం సిద్ధిస్తుందని, అంతేకాక వర్షఋతువులో ఏర్పడిన తేమవల్ల పుట్టుకువచ్చే క్రిమి కీటకాలు బాణాసంచా పొగలకి నశి స్తాయి.

అసుర నాశ నానికి,ధర్మ ప్రతిష్ఠా పనకు గుర్తుగా అమావాస్య నాడు జరుపుకునే దీపావళి పండుగనాడు లక్ష్మీదేవికి ప్రతీకగా వెలుగులు విరజిమ్మే దీపలక్ష్మిని పూజించడం సర్వశుభాలు ప్రసాదిస్తుంది.

దీపావళి చుట్టూ అనేకానేక కథలు ఉన్నాయి. శ్రీకృష్ణుడు సత్యభామ సహకారంతో నరకాసురుణ్ణి వధించాడు గనుక ప్రజలు ఆనందంతో మరునాడు దీపావళి సంబరం చేసుకుంటారని ఒక కథ. ఇంకో కథకూడా ఉంది. లంకలో రావణుని సంహరించి, రాముడు సీతాసమేతంగా అయోధ్యకు తిరిగి వచ్చినప్పుడు ప్రజలు ఆనందంతో ఈ పండుగ జరుపుకున్నారని చెబుతారు.

ఉత్తరాదివారు ముఖ్యంగా వ్యాపారులు దీపావళి రోజును కొత్త సంవత్సరంగా పాటిస్తారు. ఆ రోజు లక్ష్మీదేవి పూజచేసి కొత్త ఖాతా పుస్తకాలు తెరుస్తారు. దీపావళి పండుగల్లాంటివే ప్రపంచంలోని అన్ని సమాజాల్లోనూ ఉన్నాయి.



# రెడ్ల పాలనలో వనపర్తి సంస్థానం చరిత్ర

**వనపర్తి రాజ భవనం :**

వనపర్తి సంస్థానము హైదరాబాదు రాష్ట్రములోని మహబూబ్ నగర్ జిల్లాలో నైఋతి దిక్కున ఉంది. ఈ సంస్థానములోని 124 గ్రామాలు మహబూబ్ నగర్ జిల్లా యొక్క నాగర్‌కర్నూల్, జడ్చర్ల, మహబూబ్ నగర్, కల్వకుర్తి, అమ్రాబాద్ తాలూకాలలో విస్తరించి ఉన్నాయి.

**చారిత్రక కథనం :**

విజయ నగర రాజుల కాలంలో రాయలసీమ ప్రాంతం నుండి వచ్చిన వీర కృష్ణారెడ్డి అను క్షత్రీయుడు పాతపల్లె, సూగూర్ గ్రామాలను కొని అభివృద్ధి చేసి ఈ సంస్థాన స్థాపనకు బీజాలు వేశాడు. వీరి మునిమనుమడు గోపాలరావు. గొప్ప పండితుడు. పాలకుడు. ఎనిమిది భాషలలో విద్వాంసుడు. అందుకే ఇతనిని అష్టభాషి బహిరీ గోపాలరావుగా పిలుస్తారు. ఇతనికి మొదట్లో సంతానం లేకపోవడంచే బంధువుల బిడ్డ వెంకటరెడ్డిని దత్తత తీసుకున్నాడు. తరువాత సంతానం కలిగినా ఈ దత్తపుత్రుడే పాలకుడయ్యాడు.

వెంకటరెడ్డి తన దత్తుతల్లి పేర జానంపేటను, దత్తుతండ్రి పేరిట గోపాలపేటను ఏర్పాటు చేశాడు. మొగలుల రాజ్యాధికారాన్ని ధిక్కరించాడు. తత్ఫలితంగా దక్కను సుబేదారు జానంపేటపై దండెత్తగా వీరోచితంగా తన సేనలతో పోరాడి, చివరకు సైన్యాన్ని కోల్పోయి, దిక్కుతోచని దుస్థితిలో అభిమానవంతుడై తప్పించుకునిపోయి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతని వీరత్వాన్ని కీర్తిస్తూ ఈ ప్రాంతపు శారదగాండ్రు పాటలు కట్టి ఇప్పటికీ తెలంగాణ ప్రాంతంలో పాడుతూనే ఉంటారు.

వెంకటరెడ్డి అనంతరం అతని కుమారుడు బహిరి చినగోపాలరావు (తాతగారిపేరు) పాలకుడయ్యాడు. ఇతను కుతుబ్ షాహీ రాజులకు సన్నిహితముగా ఉండేవాడు. అసఫ్ జా అర్కాట్ మీదికి యుద్ధానికి వెళ్తూ, తన రాజధాని బాధ్యతలను గోపాలరావుకు అప్పగించాడంటే, వారికి ఇతనెంత విశ్వాసియో అర్థమవుతుంది. ఈ గోపాలరావు 1746 లో మరణించాడు.

ఇతని అనంతరం ఇతని కుమారుడు సవై వెంకటరెడ్డి సూగూరు పాలకుడయ్యాడు. ఇతనే రాజధానిని సూగూరు నుండి శ్రీరంగపురం (నేటి శ్రీరంగాపురం) నకు మార్చాడు. ఇతని కాలం నుండి దాదాపు 50 సంవత్సరాల పాటు శ్రీరంగపురం రాజధానిగా భాసిల్లినది. తరువాతి కాలంలో రాజధాని వనపర్తికి మార్చబడింది. తొలిదశలోని వనపర్తి రాజులు 2000 మంది పదాతి దళము, 2000 మంది అశ్విక దళాలు కల సైన్యమును నిర్వహించేవారు. 1727 వరకు సంస్థానానికి సుగూరు రాజధానిగా ఉండేది. దాని పేరు మీదుగా సంస్థానాన్ని సుగూరు సంస్థానము అని పిలిచేవారు. కానీ తర్వాత కాలంలో వనపర్తిని రాజధానిగా ఎంపిక చేసుకున్నారు. పరిపాలనా సౌలభ్యము కొరకు సంస్థానమును "సుగూరు", "కేశంపేట్" అను రెండు తాలూకాలుగా విభజించి, ఇద్దరు తహసీల్దారులను నియమించారు.

1823లో రాజా రామకృష్ణరావు తరువాత ఆయన దత్తపుత్రుడు మొదటి రామేశ్వరరావు సంస్థానాధీశుడయ్యాడు. ఆధునిక భావాలున్న రామేశ్వరరావు మంచి పరిపాలనదక్షుడు. తన రాజ్యపు చుట్టుపక్కల అమలులో

ఉన్న బ్రిటీషు పాలనా విధానాలను అనుసరించే ప్రయత్నాలు చేశాడు.

1830 కాలంలో కొల్లాపూరు సంస్థానానికి వనపర్తి సంస్థానానికీ తీవ్రమైన ఘర్షణ జరిగిందని యాత్రాచరిత్రకారుడు ఏనుగుల వీరాస్వామయ్య పేర్కొన్నారు. ఈ వివాదంలో ఒకరినొకరు సైన్యసహితంగా యుద్ధం చేయడమే కాక ఒకరి గ్రామాలను మరొకరు కొల్లగొట్టి, గ్రామస్తులను హింసించి పాడుచేస్తున్నారని

1843 మార్చి 17న నిజాము సికందర్ ఝా, రాజా రామేశ్వర రావుకు గౌరవ చిహ్నముగా "బల్వంత్" అను బిరుదును ప్రధానము చేశారు.

నిజాము తన సైన్యానికి రాజా రామేశ్వర రావును ఇన్స్పెక్టర్‌గా నియమించాడు. రాజా రామేశ్వర రావు హైదరాబాదీ బెటాలియన్ 1853 నవంబర్ 5 న సృష్టించాడు. 1866లో ఆయన మరణము తర్వాత, ఈ బెటాలియన్ నిజాం సైన్యములో కలపబడి ఆ సైన్యానికి కేంద్రబిందువు అయ్యింది. మొదటి రామేశ్వర రావు తర్వాత ఆయన కుమారుడు రాజా కృష్ణ ప్రసాదరావు సంస్థానాధీశుడయ్యాడు.

1910లో రెండవ రాజా రామేశ్వరరావు, అబిస్సీనియులు, సొమాలీలు, ఐరోపా అధికారులతో కూడుకొన్న అశ్విక దళాన్ని నిజామ్‌కి బహుకరించాడు. అదే ఆఫ్రికన్ క్యావలరీ గార్డ్స్ లేదా ఏ.సీ.గార్డ్స్ గా ప్రసిద్ధి చెందినది. ఈ ప్రత్యేక దళాన్ని అధికారిక లాంఛనాలలో నిజాం యొక్క భద్రత కొరకు ఉపయోగించేవారు.

"మహారాజ" రెండవ రాజా రామేశ్వరరావు, 1922 నవంబర్ 22 వ తేదీన మరణించాడు. ఈయనకు ఇద్దరు కుమారులు, కృష్ణదేవరావు, రామదేవరావు. భారత దేశానికి స్వాతంత్ర్యము వచ్చిన తర్వాత ఈ కుటుంబము దేశ రాజకీయాలలో కూడా చురుకుగా పాల్గొన్నది.

**విశేషాలు :**

ఈ సంస్థానము నైరుతీ భాగము గుండా కృష్ణా నది 16 మైళ్ల దూరము ప్రవహించేది. కానీ, నదీతలము చాలా అడుగున ఉండటము మూలాన దాని జలాలు వ్యవసాయపారుదల కొరకు ఉపయోగ పడటము లేదు. వనపర్తి పట్టణములో ఆ రోజుల్లో ఆముదము తయారుచేయుటకు ఒక నూనె మిల్లు ఉండేది. ఇక్కడి తయారు చేసిన ఆముదము రాయచూరు, మద్రాసు ప్రెసిడెన్సీలోని కర్నూలుకు ఎగుమతి చేసేవారు. నూలు, పట్టు వస్త్రాలు, చీరలు ఇక్కడ నేసేవారు కానీ, వాటి అల్లిక అమరచింత, గద్వాలలో నేసిన వాటంత నాణ్యముగా లేదు.

**సాహిత్యం :**

వనపర్తి సంస్థానంలో చాలామంది కవులు తమ పాండిత్యాన్ని ప్రదర్శించి, సన్మాన సత్కారాలు పొందారు. వారిలో ఒక కవి అక్షింతల సింగర శాస్త్రి. ఇతడు అక్షింతల సుబ్బాశాస్త్రి రెండవ కుమారుడు. ఇతని స్వస్థలం రేపర్ల అనీ, జటప్రోలు వద్ద అయ్యవారిపల్లె అనీ వేరువేరు చోట్ల వ్రాయబడింది. ఇతను వనపర్తి స్థానాధీశుల ఆశ్రయంలో ఉండేవాడు. ఇతని రచనలు - అన్నపూర్ణాష్టకము, భాస్కర ఖండము, ద్వాదశ మంజరి, శ్రీశైల మల్లికార్జున పంచరత్నము మొదలగునవి. ఇతడు తర్క వేదాంత పండితుడు. వెంకటగిరి, గద్వాల, అనంతగిరి, ఆత్మకూరు ఆస్థానాలలో కూడా సన్మానాలు పొందాడు. .స్వయంగా పాలకులైన బహిరీ పెద్ద గోపాలరావే గొప్ప విద్వాంసుడు. ' రామచంద్రోదయం ' అను

శ్లేషకావ్యాన్ని, 'శృంగార మంజరి' అను భాణాన్ని సంస్కృతంలో రచించాడు. ' చంద్రాంగదోపాఖ్యానం ' రచించిన చింతలపల్లి సంజీవి, ' యాదవ భారతీయం ' రచించిన చెన్న కృష్ణయ్య, ' జగన్నాటకం ' అను యక్షగానాన్ని రచించిన ఏదుట్ల శేషాచలం అను కవులు ఈ ఆస్థానానికి చెందినవారే.

దక్కను సామ్రాజ్యంలో నిజాం పరిపాలనకు ముందు నుండి అంటే గోల్కొండ నవాబుల కాలం నుండి తెలంగాణలో దోమకొండ, బండలింగాపూర్, గద్వాల లాంటి తొమ్మిది సంస్థానాలు మనుగడలో వున్నాయి. ఈ సంస్థానాలన్నీ స్వాతంత్ర్యంగానే ఆయా ప్రాంతాల్లో స్థానిక పరిపాలనను కొనసాగించాయి. ప్రజల నుండి అన్ని రకాలయిన పన్నులు వసూలు చేసే అధికారం పూర్తిగా సంస్థానాధీశులకే వుండేది. అసఫ్‌జాహీల పాలనలో కూడా సంస్థానాధీశులు వారితో మంచి సంబంధాలు కొనసాగించడంతో నిజాం రాజు వారి అధికారాలను తగ్గించలేదు, వారిని కదిలించలేదు. నిజాంకు కట్టాల్సిన కప్పాన్ని టంచనుగా ఏయేటికాయేడు వారు కట్టడం వల్ల ప్రత్యేక పోలీస్, రెవెన్యూ పాలనకు సంబంధించిన ముఖ్య అధికారాలన్నీ వారి చేతుల్లోనే వుండేవి. 'వనపర్తి' సంస్థానం నిజాం రాజ్యంలోని అన్ని సంస్థానాల్లోకెల్లా అత్యంత కీలక సంస్థానం. మహబూబ్‌నగర్ జిల్లా మొత్తానికి కీర్తి కిరీటం.

500 సంవత్సరాల గొప్ప వైభవోపేతమైన చరిత్రను తనలో ఇముడ్చుకున్న వనపర్తి సంస్థానంలో పాతపల్లె, సూగూరు, కొత్తకోట, శ్రీరంగపురం, పెద్దగూడెం, వెంకటాపురం, జంగమాయి సహా 178 గ్రామాలు వుండేవి. కొన్ని వందల సంవత్సరాల పాటు సంస్థానంగా వున్నా 1807వ సంఎలోనే 'వనపర్తి' జిల్లాకు మూలకేంద్రంగా మారింది. నాటికే వనపర్తి సంస్థానం 605 చ.మైళ్ళ విస్తీర్ణంలో వుండేదంటే ఆ సంస్థానం ఎంత పెద్దదో అర్థం చేసుకోవచ్చు. 178 గ్రామాలకు మూల కేంద్రమైన ఈ సంస్థానానికి ఉత్తరాన నిజాం పాలన కింద వున్న నాగర్‌కర్నూల్ ప్రాంతం, తూర్పున జటప్రోలు సంస్థానం, పడమట అమరచింత సంస్థానం, దక్షిణాన కృష్ణానది సరిహద్దులుగా వుండేవి.

వనపర్తి సంస్థానానికి మూలపురుషుడు వీరకృష్ణారెడ్డి, ఆయనకి ముగ్గురు భార్యలు. వారి వల్ల కలిగిన సంతానం ఆరుగురు కుమారులు. ఆయన తరువాత ఆయన పెద్ద కుమారుడు వెంకట కుమార గోపాలరావు సంస్థానధీశుడిగా బాధ్యతలు తీసుకున్నారు. ఈయన కాలంలో ఈ సంస్థానం విజయనగర రాజుల క్రింద వుండేది.

అదే కాలంలో విజయ నగర రాజుల సహాయంతో ఇబ్రహీం కులీ కుతుబ్‌షా గోలకొండ రాజయ్యాడు. దీంతో వనపర్తి సంస్థానం కుతుబ్‌షాహీల క్రిందకి వచ్చింది. వనపర్తి సంస్థానం 15వ శతాబ్ధం నుంచి 1948వ సంఎ వరకు కుతుబ్‌షాహీలు, విజయనగర రాజులు, మొగలులు, నిజాం రాజుల పరిపాలనలో కొనసాగిందని చరిత్రకారుల కథనం.

1688వ సంఎలో ఈ సంస్థానాన్ని పాలించిన మొదటి రాణి జొన్నమందళ సుగూరు నుండి కొత్తకోటకు తన సంస్థానాన్ని మార్చింది. తరువాత 1750వ సంఎ నుండి 1807 వరకు శ్రీరంగపురం కేంద్రంగా ఈ సంస్థాన పాలన కొనసాగింది. 1807 సంఎలో రామకృష్ణారావు శ్రీరంగపురం నుండి సంస్థానాన్ని వనపర్తికి మార్చాడు. అలా పాలన మారిన ప్రతి కేంద్రంలోనూ వారు గడిలను నిర్మించుకుంటూ వచ్చారు. అన్నింటిలోకి 'వనపర్తి గడి' అతి పెద్దది.

తెలంగాణలో ప్రతి గడికి ఒక చరిత్ర వుంది. సంస్థానాధీశులు, దొరలు, దేశ్‌ముఖ్‌లు ఎవరి ప్రాంతాల్లో వారు గడీలను అత్యంత పటిష్టంగా నిర్మించుకున్నారు. ఒక కట్టడానికి మరొక దానితో పోలిక వుండదు. ఎవరికి నచ్చినట్లు వారు గడీలను నిర్మించుకున్నారు. 'వనపర్తి గడి'. వనపర్తి గడి నిర్మాణాన్ని 1868లో జాన్నమందళ దొరసాని చేపట్టింది. 1807 వ సం౹౹లో రాజధానిని వనపర్తికి మార్చిన తరువాత ఇక్కడ ఒక గడి వుండాలని ఆమె నిర్ణయించుకుంది. ఇలాంటి నిర్మాణాలు ఏవి చేపట్టాలన్నా ముందుగా డంగుతో సున్నం తయారు చేయాలి. డంగు సున్నాన్ని తయారు చేసే ప్రక్రియలో వారు ఎడ్లతో మట్టిని రోజుల తరబడి త్రొక్కించేవారు. ఈ ఆనవాళ్ళు మనకు ఇప్పటికీ వనపర్తి గడిలో కనిపిస్తాయి. ఆనాటి కాలపు డంగు బట్టీలు ఇప్పటికీ వనపర్తిలో మనం చూడవచ్చు.

**కోటను చూసొద్దాం రండి..**

వనపర్తి సంస్థానంలోకి వెళ్ళే ముందుగానే మనకు ఒక పెద్ద కమాను కనిపిస్తుంది. దానిపై వనపర్తి రాజులకు సంబంధించిన రాజ ముద్రలుంటాయి. ఈ గడి నిర్మాణ క్రమంలో అణువణువునా వారు తీసుకున్న శ్రద్ధ, ఆసక్తి కనిపిస్తాయి. అత్యంత పటిష్టంగా, శత్రుదుర్భేద్యంగా కోటలా నిర్మించిన ఈ గడిలోకి వెళ్ళడానికి నిర్మించిన కమానును దాటిన తరవాత మనకు అతి పెద్ద భవంతి కనిపిస్తుంది. దీనినే రంగు మహల్ అంటారు.

ఆ రోజుల్లో సంస్థానంలోని ఆస్థాన కవులు దీని గురించి తమ రచనలలో గొప్పగా వర్ణించిన దాఖలాలు వున్నాయి. విశాలమైన ప్రాంగణంలో వున్న ఈ భవంతిని 10 అడుగుల ఎత్తులో కట్టారు. గడి లోపలికి వెళ్ళటానికి రెండు వైపులా రాజమార్గాలున్నాయి. వాటికి ఇరువైపులా రాజ సింహాలు ఠీవిగా వుంటాయి. ఆ సింహాలను చూస్తే నాటి సంస్థానాధీశులు ఎంతటి దర్పంతో ఇక్కడి నుండి పాలన సాగించారో బోధపడుతుంది.

గడి మొదటి అంతస్తులో ఒక విశాలమైన టెర్రస్ వంటి నిర్మాణముంటుంది. ఇక్కడి నుంచే రాజులు ప్రజలనుద్దేశించి ప్రసంగించేవారు. భారత దేశపు మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ కూడా ఇక్కడి నుండే తన ప్రసంగాన్ని వినిపించారు. ఈ రెండు అంతస్తుల గడి నిర్మాణం ఒక అద్భుత నిర్మాణంలా వుంటుంది. ప్రతి అంతస్తులోపల చెక్క మెట్ల నిర్మాణం వుంటుంది. అవి ఇప్పటికీ చెక్కు చెదరలేదు. మొదటి అంతస్తు నుండి చూస్తే మొత్తం గడి ప్రాంతం మనకి స్పష్టంగా కనిపిస్తుంది.

వీటిని పరిష్కరించే దిశగా నిజాం రాజు ఆనాడే ఒక కమీషన్ ఏర్పాటు చేశారంటే వారి మధ్య గొడవలు ఏ స్థాయిలో వుండేవో మనం అర్థం చేసుకోవచ్చు. సంస్థానం పాలనా వ్యవహారాల్లో మహిళలు కీలక పాత్ర పోషించేవారు. అసలు గడీల పునాదికి సంబంధించి మహిళలే తమ ఆలోచనల్ని అమలుపరిచేవారు. మరొక ఆసక్తికరమైన విషయమేమిటంటే ఈ సంస్థానాధీశుల్లో సగం మంది దత్తతగా వచ్చిన వారే. సవై వెంకటరెడ్డి, నాలుగో వెంకటరెడ్డి, గోపాలరావు, మొదటి రామకృష్ణారావు, మొదటి రామేశ్వర్ రావు, రెండవ రామేశ్వరరావు లాంటి వారంతా దత్తతగా వచ్చినవారే. రెండువందల సంవత్సరాలపాటు సాగిన సంస్థాన పాలనలో సగం మంది సంస్థానాధీశులు దత్తతగా వచ్చిన వారే. ఈ సంస్థానాధీశులు, కవులను, తెలుగు సాహిత్యాన్ని, బ్రాహ్మణులను బాగా ప్రోత్సహించి గౌరవించేవారు. బ్రాహ్మణులను గౌరవించటం అంటే సాక్షాత్తూ

## రెడ్డి జాగృతి – చందా వివరాలు

రెడ్డి సామాజిక వర్గానికి చారిత్రక, వర్తమాన విషయాలకు... రాబోవు భవిష్యత్తుకు ఉపయోగపడే సమాచార వారధి...లాభాపేక్షను పక్కన పెట్టి రెడ్ల ఆత్మగౌరవాన్ని ఎలుగెత్తి చాటుతూనే, మన రెడ్ల అభివృద్ధికి దోహదమయ్యే ప్రతి అంశాన్ని సృజిస్తూ...మీ ఇంట అడుగుపెట్టిన రెడ్డి జాగృతి మానస పుత్రిక మన రెడ్డి జాగృతి. మీకు చేరువ అవుతున్న రెడ్డి తేజం పత్రిక చందాదారులుగా చేరండి. చేర్పించండి. రెడ్ల ఐఖ్యతను చాటుకుందాం.

1 సంవత్సరం – రూ. 400/– 3 సంవత్సరాలు – రూ. 1000/–(పోస్టల్ ఛార్జీలు )

మరింత సమాచారం కోసం సంప్రదించండి. ఫోన్ : 9533099999 వాట్సాప్ : 9290906777

బ్యాంక్ ఎకౌంట్ వివరాలు : REDDY JAGRUTHI SEVA SANGAM

A/C No : 0439104000126090, IFSC Code : IBKL0000439

ఆన్‌లైన్ బ్యాంకింగ్ ద్వారా, మనీ ట్రాన్స్‌ఫర్ యాప్ ద్వారా కూడా చందాదారులుగా చేరవచ్చు. మా గూగుల్‌పే ద్వారా 93909 06777 కి చందా పంపించిన తరువాత, ఆ స్క్రీన్‌షాట్‌తో సహా, మీ పూర్తి పోస్టల్ చిరునామాను టైప్ చేసి 9290906777 కి పంపగలరు. ❇

## రచనలకు ఆహ్వానం :

రెడ్ల సామాజిక, సాహిత్య, చారిత్రక, వారసత్వ సంపదల గురించిన ప్రతీ అంశాన్ని ప్రాంతీయ, రాజకీయ, భౌగోళిక అంశాలకు అతీతంగా ఉన్న రెడ్డి బంధువులకు చేరవేసేందుకు వస్తున్న “ రెడ్డి జాగృతి ” మాసపత్రిక రచనలకు ఇదే మా ఆహ్వానం.

### రచయితలకు సూచనలు :

1. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన రచనలు, ప్రస్తుత, చారిత్రక అంశాలను ప్రతిబింబించే విధంగా ఇతివృత్తం ఉండాలి. మరి ఏ ఇతర వర్గాన్ని కించపరచకుండా...అగౌరవ పదాలను ఉపయోగించకుండా ఉండాలి.

2. మీ స్వంత రచన అని హామీ పత్రాన్ని మీ రచనతో పాటు జతపరచాలి. ఇతివృత్తం...తక్కువ నిడివిలో, ఎక్కువ అంశాన్ని చెప్పే విధంగా ఉండాలి.

3. రెడ్డి సామాజిక వర్గానికి నవఉత్తేజాన్ని కలిగించే విధంగా రచనలు ఉండాలి. యువతకు దారిచూపే విధంగా ఉండాలి. ఎటువంటి నెగటివ్ కోణాలను, నిరుత్సాహపరచే విధంగా ఉండే రచనలు స్వీకరించబడవు.

4. ఇంతకు ముందు మీరు పంపిన రచనలు ఎక్కడా ప్రచురితం కానివై ఉండాలి. బ్లాగులు, వెబ్‌పేజీలు మినహాయింపు. రెడ్డి రచయితలు వ్రాసిన పాత సాహిత్యం, రెడ్డి చారిత్రక అంశాలతో సంబంధించిన స్థలాల గురించి మాకు తెలియజేయండి.

5. మీ రచనలు చేతిరాతతో, యూనికోడ్ ఫార్మేట్‌లో (ఫోన్ తెలుగు టైపింగ్), అనూస్క్రిప్ట్ మేనేజర్ (డీటీపీ ప్రతులు), పీడీఎఫ్, వర్డ్ ఫార్మేట్, పేపర్స్ అయితే స్కాన్ కాపీ ద్వారా...మా మెయిల్ ఐడీకి పంపవచ్చు. పరిశీలించిన తరువాత, ఎడిటర్ నిర్ణయం మేరకు ప్రచురింపబడుతాయి. ❇

మీ రచనలు పంపవలసిన మెయిల్ ఐడి : editorreddyjagruthi@gmail.com

GIRIDHARI
CONSTRUCTIONS PVT. LTD.
Experience Excellence
VILLAS | VILLA PLOTS | APARTMENTS

Giridhari is Celebrating

16th YEAR ANNIVERSARY

By Celebrating, we want to say thanks to all our Customers and Supporters for being a part of this tremendous Journey

GIRIDHARI® PROSPERA COUNTY

98 LUXURY TRIPLEX VILLAS | 4750+ SFT

240+ SQUARE YARDS | 65% OPEN SPACES

6000 ACRES OF GREEN LUSH

**Prospera County Project @Kismatpur - Rajendranagar Near Kidwai Garden & Agriculture University, Minutes drive from Appa Junction and Bandlaguda Jagir.**

As We Celebrate Our **16th** Anniversary We are Availing Exclusive Discounts on All Our Projects



14,000*/sft
BOOK NOW

For More Details Please Scan This QR Code

Marketing office works on sunday also
80006 66668
www.giridhariconstructions.com

HEAD OFFICE
Address- Journalist's Colony 'A', 121-A/1, Beside 121-A, Jubilee Hills, Road No. 70, Hyderabad – 500033.

TS RERA Reg. No:
P02400002730
HMDA Approved Project

TS RERA
hmda Growing Global

Follow us On ;-

Our Ongoing Project Locations: Hyderabad | Mahabubnagar | Vikarabad | Zaheerabad | Mominpet

*Conditions Apply. All norms, requirement, pertaining to environment,fire service, GHMC Rules and regulations have been adhered to while designing Giridhari's Prospera County.

RNI No.TELTEL/2017/73529 REDDY JAGRUTHI Monthly, Postal Date : 14th & 15th Every Month, Publishing on Every Month 7th, Nov 2021

FRONTLINE
BUILDERS




outlinemedia.in

7 Acres | 6 Blocks
670 Apartments | G+12 Floors
42,000 sft Clubhouse

Corporate Address:
7-90/8/A, Gayatri Enclave,
Gandipet Road, Kokapet,
Hyd - 500075.

Scan For Website

For More Info Call: +91 9386 22 9999 | +91 9386 11 9999
www.frontlinebuilders.in

*Conditions Apply. All norms, requirements pertaining to environment, fire services, GHMC rules and regulations have been adhered to while designing Frontline Seven. This ad is conceptual and not a legal document for Sale/Agreement.